Issued 18—2—1957.



ANDHRA LEGISLATIVE ASSEMBLY
DEBATES
OFFICIAL REPORT

WEDNESDAY, THE 29TH FEBRUARY, 1956

VOLUME II - No. 3.

CONTENTS

PRINTED BY SREE KRISHNA PRINTING PRESS, KAKINADA
FOR THE SUPERINTENDENT,
ANDHRA GOVERNMENT PRESS,
KURNOOL.
PRICE, 6 *Annas*.

ANDHRA LEGISLATIVE ASSEMBLY.

†

Wednesday, the 29th February 1956.

The House met in the Assembly Hall, Kurnool, at half past eight of the clock, Mr. Speaker (The Hon. Sri R. Lakshminarasimham Dora) in the Chair.

I. QUESTIONS AND ANSWERS.

STARRED QUESTIONS.

Conduction of All-India Mango Show in Andhra.

374—

* 373 Q :—Sri P. PARTHASARATHY : Will the Hon. the Chief Minister be pleased to state—

(a) whether the Government have forwarded to Indian Council of Agricultural Research the request of this State Horticultural Association that the next All-India Mango Show be conducted in Andhra in May 1956 along with the State Exhibition at Waltair : and

(b) if so, the reply received from them?

The Hon. Dr. B. GOPALA REDDI :

(a) No such request has been made to the Government by the State Horticultural Association. The Director of Agriculture is however pursuing this proposal with the Indian Council of Agricultural Research.

(b) No reply has yet been received by the Director of Agriculture.

Localization Scheme in the Godavari Canal Delta.

375—

* 346 Q :—Sri A. VENKATRAMA RAJU : Will the Hon. the Deputy Chief Minister be pleased to state—

(a) whether the Government propose to revise the existing localization scheme in the Godavari Central Delta ; and

(b) if so, when?

The Hon. Sri N. SANJEEVA REDDI :—

(a) Yes.

(b) As soon as the technical personnel position eases a little.

Sri B. RATHNASABHAPATHI:— అధ్యక్షా, ఈ localization scheme అనేది Revenue Department ద్వారా జరుగుచున్నదా? లేక P. W. Department ద్వారా జరుగుతున్నదా? లేక ఈ ఇద్దరుకలసి

జరుపుతున్నారా? లేక ఇంకా ఇతర department లను కూడా కలుపుకొని జరుపుతున్నారా?

The Hon. Sri N. SANJEEVA REDDI:-చాలామటుకు Revenue Department, P. W. Department కలిసి పనిచేస్తారు.

Sri B. RATHNASABHAPATHI :— ఇదివరకు కలెక్టర్ల దగ్గర నుంచి Agricultural Department వారిని కూడా కలుపుకొని ఈ localization schemes work చేయాలని ఒక సలహా వచ్చింది. ఆవిధంగా ఏమైనాచేస్తున్నారా?

The Hon. Sri N. SANJEEVA REDDI:— ఇక్కడ తుంగభద్ర localization scheme క్రొత్తది కాబట్టి Agricultural Department వారు కూడా కలసి పనిచేస్తున్నారు. గోదావరి డెల్టాకు సంబంధించి ఇలాంటి ప్రశ్న ఉత్పన్నము కాదు. Second crop localization scheme గురించి అసలు ఇప్పుడు ఉన్న ప్రశ్న. మీదృష్టిలో తుంగభద్ర మొదలైన ఏరియాల గురించి ఉన్నాయి. ఈ ఏరియాలు క్రొత్తవికాబట్టి ఇక్కడ Agricultural Department వారు Co-operative department వారు కలసి పనిచేస్తున్నారు. అక్కడ Second crop water localization మాత్రమే జరుగుతున్నది.

Publishing of 'Hand Book of Andhra Statistics'.

376—

* 135 Q :—Sri VAVILALA GOPALAKRISHNAYYA :—Will the Hon. the Minister for Revenue be pleased to state—

(a) whether the Government have published a book called 'Hand Book of Andhra Statistics';

(b) if so, whether it will be placed on the Table of the House and a copy given to each member; and

(c) The cost of printing it and where it was printed?

The Hon. Sri K. CHANDRAMOULI :—

(a) Yes.

(b) Copies of the book have already been distributed to all M. L. As.

(c) One thousand copies of 'The Hand Book' have been printed at Solar Works, Madras at a cost of Rs. 660.

Sri VAVILALA GOPALAKRISHNAYYA :— అధ్యక్షా, ఆంధ్ర రాష్ట్రములో press లు లేవని బయటరాష్ట్రములోని press లకు publish చేయడానికి ఇచ్చారా ? ఇటువంటి copy ప్రతిసంవత్సరము మార్పులుచేస్తూ publish చేస్తారా?

The Hon. Sri K. CHANDRAMOULI:— ఆంధ్రరాష్ట్రములో Government press ఉన్నా, పని త్వరగా కావడముకోసము మద్రాసులో ఉన్న

అన్ని press ల దగ్గరనుంచి tenders పిలచి, తక్కువ రేటుకు ఎవరు చేస్తాము అంటే వారికి ఇచ్చాము.

Sri VAVILALA GOPALAKRISHNAYYA :— ఈ మాదిరిగా దానిని ఏ సంవత్సరానికి ఆ సంవత్సరము revise చేసి publish చేస్తారా?

The Hon. Sri K. CHANDRAMOULI :—అది అసలుప్రశ్నకు సంబంధించినది కాదు.

Sri S. VEMAYYA :—అధ్యక్షా, ఎన్ని private presses కు ఈవిధముగా Government publications ఇవ్వబడుతున్నాయి?

Mr. SPEAKER :—That is a different question.

Sri P. SUNDARAYYA :—అసెంబ్లీ సభ్యులకు అందరికీ పంచి పెట్టారు అంటున్నారు. ఏ తేదీన ఎవరిద్వారా పంచిపెట్టారు? మాకు ఎవ్వరికీ అందలేదు, డబ్బుపెట్టి కొనుక్కున్నాము.

The Hon. Sri K. CHANDRAMOULI:—Post ద్వారా పంపించారు.

Sri VAVILALA GOPALAKRISHNAYYA :— కొందరు అడిగితేనే పంపించారు.

The Hon. Sri K. CHANDRAMOULI :— లేదండి. అందరికీ పంపించారు.

Separate department for the Ayurvedic medicine.

377—

* 321 Q.—Sri P. KODANDARAMAIAH : Will the Hon. the Minister for Planning and Industries be pleased to state—

(a) whether the Government propose to set up a separate department for the Ayurvedic medicine ;

(b) if not, why; and

(c) whether the Government propose to constitute a special Central Board of Indigenous Medicine for Andhra and if so, when?

The Hon. Sri A. B. NAGESWARA RAO :—

ANSWER

(a) and (b) The report of the Expert Committee for Ayurvedic System of medicine is under examination.

The Government will lay down their policy regarding this system of medicine only after the examination of the report of the Expert Committee is completed.

(c) It is one of the recommendations made by the Expert Committee of the Ayurvedic system of medicine to constitute a separate Board of Indigenous Medicine for the State. The matter

will be considered along with the examination of the other recommendations.

Sri P. KODANDA RAMAYYA:-అధ్యక్షా, ఈ కమిటీవారియొక్క రిపోర్టును సభ్యులకు ఎప్పుడు, అందచేయగలరో చెప్పగలరా ? పరాయి ప్రభుత్వములో ఉండి నశించిపోయినటువంటి ఆయుర్వేదాన్ని తిరిగిపునరుద్ధరణ చేసేందుకు ఏమిచర్యలు తీసుకుంటున్నారు ?

The Hon. Sri A. B. NAGESWARA RAO :— ఆయుర్వేద విధానమును revise చేయాలనే అభిప్రాయముతోనే ప్రభుత్వమువారు special గా ఒక కమిటీని వేశారు. ఆ కమిటీవారు recommendations పంపించారు. వాటిని examine చేయుటకు ఒక special officer ను, ఒక section కు ఏర్పాటు చేసినాము. ఆ officer ను వీలయినంత త్వరలోవచ్చి charge పుచ్చుకోమని order పంపించాము. వారు examine చేసిన తరువాత వీలైనంత త్వరలోదానిని సభ్యులకు అందజేస్తాము.

Sri T. JIYYAR DAS :— అధ్యక్షా, ఇప్పుడు ఆయుర్వేదము యొక్క పరిపాలన పరాయి ప్రభుత్వముచేతులలో ఉన్నది. దానిని ప్రత్యేకించి మన ఆంధ్ర ప్రభుత్వము కైవశము చేసుకొంటుందా?

The Hon. Sri A. B. NAGESWARA RAO :— పరాయి ప్రభుత్వపు చేతులలోలేదు, జాతీయ ప్రభుత్వము చేతులలోనే ఉన్నది.

An. Hon. MEMBER :— మద్రాసు ప్రభుత్వం క్రింద ఉన్నది.

The Hon. Sri A. B. NAGESWARA RAO:—Central Board of Indigenous Medicine ను bifurcate చేయలేదు. మనము విడిపోయినప్పుడు 60వ సెక్షనులో అది include చేయబడలేదు. దానిని Special Officer examine చేసిన తరువాత special board పెట్టాలా, అవసరములేదా, అనేది నిర్ధారణ అవుతుంది.

Sri P. VENKATASUBBAYYA :—ఆచంట లక్ష్మీపతిగారి రిపోర్టులోని సూచలను అమలు జరుపుతారా ? ఆ రిపోర్టును సభ్యులకు ఎప్పుడు అందజేస్తారు ?

The Hon. Sri A. B. NAGESWARA RAO :— ఆచంట లక్ష్మీపతి గారి రిపోర్టు ఏదో నాకు తెలియదు, గాని Government వారు వేసిన special committee ఒకటి ఉన్నది. వారి రిపోర్టును examine చేస్తున్నారు.

Sri P. KODANDARAMAYYA :—ఆ కమిటీ రిపోర్టును సభ్యులకు ఎప్పుడు అందజేస్తారు? దానిని అమలు జరుపుటకు ఏ విధానములు అవలంభిస్తున్నారో చెప్పగలరా ? లైసెన్సుకోసము కట్టిన 50 రూపాయిలు మద్రాసు ప్రభుత్వమునకు పోతున్నది. అందుచేత ఈ లైసెన్సులు ఇవ్వడము విషయంలో ఆంధ్రదేశములో ఉన్నవారికి చాలా ఇబ్బందులు కలుగుతున్నాయి. దీనివిషయమై ప్రభుత్వం ఏమి ఏర్పాటులు చేసింది ?

The Hon. Sri A. B. NAGESWARA RAO:—ఇవన్నీ ఈ ప్రశ్నకు సంబంధించినవికావు. వేరే ప్రశ్న వేస్తే జవాబు చెబుతాను.

Sri VAVILALA GOPALAKRISHNAYYA :— అధ్యక్షా, రిజిస్ట్రేషను కొఱకు మద్రాసు ప్రభుత్వమునకు డబ్బుపంపితే దానిని ట్రెజరీలో జమకట్టుకోవడముమాత్రమే జరుగుతున్నది. రిజిస్ట్రేషను విషయము వచ్చేప్పటికి "మాకేమీ తెలియదు, మీప్రభుత్వాన్ని అడుగుము" అంటున్నారు. అసలు వారికి రిజిస్ట్రేషను చేసేందుకు అధికారము ఉన్నదా? అయితే వాళ్లకు ఎందువల్ల చేయడము లేదు? ఆసంగతి ప్రభుత్వంవారు ఆలోచిస్తారా?

The Hon. Sri A. B. NAGESWARA RAO :— రిజిస్ట్రేషను చేసేది వారే కాని, మనప్రభుత్వముయొక్క సిఫార్సుకూడా అవసరము ఉన్నది.

Sri P. VENKATASUBBAYYA :—ఆచంట లక్ష్మీపతిగారి రిపోర్టు ప్రభుత్వానికి అందజేసినట్లు తెలుస్తున్నది, అది ప్రభుత్వానికి అందిందా?

The Hon. Sri A. B. NAGESWARA RAO :-అది ఆచంట లక్ష్మీపతిగారి రిపోర్టుకాదు. వారి ఆధ్వర్యముక్రింద వేసిన కమిటీరిపోర్టు.

Sri T. JIYYAR DAS ;—అధ్యక్షా, ఈనిపుణుల కమిటీరిపోర్టును ప్రభుత్వంవారు పరిశీలన చేస్తారని చెప్పారు. దానితోపాటు ఆంధ్రదేశంలో ఒక ఆయుర్వేద కళాశాల నెలకొల్పుతారా? అని అడిగితే గోపాలరెడ్డిగారు డబ్బులేదని చెబుతారు కాబట్టి, ఇప్పుడు గుంటూరులోను, బెజవాడలోనూ ఉన్న ఆయుర్వేద కాలేజీలను upgrade colleges గా చేసి ప్రయివేటు ఏజన్సీలను ప్రోత్సహిస్తారా?

The Hon. Sri A. B. NAGESWARA RAO :—వేరే ప్రశ్న వేయండి.

State Fodder and Grazing Committee.

378—

* 487—Sri N. C. SESHADRI :—Will the Hon. the Chief Minister be pleased to state—

(a) whether the State Fodder and Grazing Committee is functioning in the State now; and

(b) if so, the names of members serving on the Board?

The Hon. Dr. B. GOPALA REDDI :—

(a) A standing Fodder and Grazing Committee has been constituted in January, 1956.

(b) The following are the official and non-official members of the Committee :—

(1)	Minister for Agriculture.	Chairman.
(2)	Member of the Board of Revenue in charge of Estate and Private Forests.	Vice-Chairman.
(3)	The Chief Conservator of Forests, Andhra.	
(4)	The Chief Engineer (Irrigation), Andhra.	
(5)	The Director of Agriculture & Fisheries, Andhra.	

(6) The State Silvicultur and one sit Senior Forest Officer (to be nominated by the Chief Conservator).

(7) Sri V. Kodanda Rama Reddi, M. L. A., Nellore District.

(8) Sri C. J. Dasa Rao, Reader in the Technological Department, University College, Waltair.

(9) The Director of Animal Husbandry, Andhra.

(10) The Joint Secretary, Board of Revenue, Andhra. } Secretary to the Committee.

Sri N. C. SESHADRI :— మామూలుగా యీ కమిటీ ఎన్నిరోజుల కొకసారి సమావేశమౌతూ ఉంటుంది? Actual గా కలసినప్పుడు ఏయే విషయములనుగూర్చి చర్చిస్తూ ఉంటుంది?

The Hon. Dr. B. GOPALA REDDI :— ఆరు నెలల కొకసారి సమావేశపరచాలని ఉంది. అదిగాక ఉద్యోగస్థులందరూకూడా tour చేస్తున్నప్పుడు ఈ fodder విషయాలను కూడా investigate చేసుకుంటూ forest lands లేనిచోట్ల యింకా గడ్డికి ఎక్కువ సదుపాయం చేయడానికి ప్రయత్నిస్తూఉంటుంది.

Sri G. YELLAMANDA REDDI :— ఇంతవరకు ఈ కమిటీ fodder విషయంలో తీసుకున్న చర్య లేమైనా వివరిస్తారా ?

The Hon. Dr. B. GOPALA REDDI :— వేరే ప్రశ్న వేస్తే చెప్తాము.

Sri L. LAKSHMANA DAS:— ఇప్పుడు ప్రధానమంత్రిగారు చదివే list లో అంతా officials లాగానే కనిపిస్తున్నారు. దీంట్లో non-officials ఎవరైనా ఉన్నారా ?

The Hon. Dr. B. GOPALA REDDI :— ఇద్దరు non-official మెంబర్లు ఉన్నారండి.

Sri V. Kodanda Rama Reddi, M. L. A., Nellore District.

Sri C. J. Dasa Rao, Reader in the Technological Department, University college, Waltair.

Sri G. RAMI REDDI :— ఈ కమిటీవారు పచ్చికను పశుగ్రాసాన్ని ఎక్కువచేయడానికి అవకాశములున్నవని సూచించినారు. ఎలాంటి పచ్చికను అభివృద్ధిచేయాలి? ఏయే ప్రాంతాలలో అభివృద్ధిచేయాలనేది ప్రభుత్వాని కేమైనా తెలిసారా ? అలాంటి దేమైనావుంటే తెలుపుతారా ?

Tee Hon. Dr. B. GOPALA REDDI :— చాలా పనులున్నాయి దీనికి. The committee is also to advise the Government as to the best agency for the management of lands-selected for fodder and grazing purposes and to indicate the lines along which investigations are needed and improvements since management are required.

Sri L. LAKSHMANA DAS:— అధ్యక్షా ! యిటువంటి కమిటీలు ముఖ్యముగా రైతులకు సంబంధించినవి. అందుచేత non-officials ను

అధికంగా వేస్తేకాని ఈ ఉద్యోగస్తుల కమిటీలో రిపోర్టులు రాకుండా ఉంటూ ఉంటాయి. అందుచేత non-officials ను మరికొంతమందిని అధికం చేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందా ?

The Hon. Dr. B. GOPALA REDDI :— తప్పకుండా అన్వేషిస్తుంది. ఇదిచాలా దినాలనుంచి ఉన్నటువంటి కమిటీ అనుకొంటాను. మళ్ళీ అప్పుడప్పుడు renew చేస్తూవుంటారు. అది వాళ్ళను అడిగి అవసరమైతే చేస్తాను.

Sri G. YELLAMANDA REDDY :— ముఖ్యమంత్రిగారు చెప్పే సమాధానాలను బట్టిచూస్తే ఈ కమిటీ ఏమీ function చేయడంలేదని, సక్రమంగా తన విధులను నిర్వర్తించడం లేదని తెలుస్తున్నది. ఇకముందునుంచైనా దీని ప్రాముఖ్యతను గుర్తించి లక్ష్మణదాసుగారు చెప్పినట్లుగా non-officials ను కూడా కలుపుకొని ఈ కమిటీ సక్రమంగా పనిచేసేటట్లు ఈ రాష్ట్రంలో consolidated work తేలేటట్లు ముఖ్యమంత్రిగారు చూస్తారా ?

The Hon. Dr. B. GOPALA REDDI :— గౌరవనీయ సభ్యులు చాలా దురభిప్రాయపడుతున్నారు. ఈ కమిటీ చాలా అవసరమైనటువంటి, చాలా ముఖ్యమైనటువంటి పనులు చేస్తున్నది, చేసినారు, చేయబోతున్నారు.

Sri PILLALAMARRI VENKATESWARLU :—ఏమిచేశారు ? ఏమిచేయబోతున్నారు ?

The Hon. Dr. B. GOPALA REDDI :— చేస్తున్నారు. గడ్డిని ఎక్కువ ఉత్పత్తి చేస్తున్నారు.

Estimates, etc., of Kusavati Project in Rayachoti taluk.

379—

* 364-c. Q.—Sri Y. ADINARAYANA REDDY: Will the Hon. the Deputy Chief Minister be pleased to state—

(a) whether the investigation and plans and estimates of Kusavati Project in Rayachoti taluk have been made ready; and

(b) if so, when the Government wish to take up the project for execution ?

The Hon. Sri N. SANJEEVA REDDI :—

(a) The investigation of the Scheme is reported to have been completed by the local officers and the plans and estimates are awaited by the Government.

(b) This will be examined after the detailed plans and estimates are received.

Sri Y. ADINARAYANA REDDI :— రాయలసీమలో కల్లా కరువుతోబాధపడిన ప్రదేశాల్లోకల్లా ఈప్రాంతము చాలా హెచ్చుగా బాధపడింది. ఈవిషయమును దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వమువారు ఈ స్కీముకు ప్రాధాన్యం యిస్తారా ?

The Hon. Sri N. SANJEEVA REDDI:—రాయలసీమలో గల క్షామ ప్రాంతాలలో ఇది ఒకటి. అన్నింటినీ ఆలోచించినపుడు దీనివిషయంకూడ తప్పకుండా ఆలోచిస్తాము.

Sri SHEIK MOULA SAHEB :— అధ్యక్షా! రాయలసీమలో చేరిన కరువు ప్రాంతాలలో యిప్పటికి వర్షాలులేవు. వాటికికూడా వెనుకబడిన ప్రాంతాలతోపాటు ఏదైనా ప్రాధాన్యం యిచ్చి అటువంటి స్కీములు వెంటనే అమలు జరుపుతారా ? లేకపోతే slow down policy మోస్తరుగా యిప్పుడు కూడా లేనిపోనటువంటి Betterment tax మున్నగునవి సాకుగా పెట్టి చిన్నదానికి, పెద్దదానికి క్రిందికి, పైకి కాగితాలునడిపి ఇంకా ఆలస్యం చేస్తారా? ప్రభుత్వం వారు దీనిని గురించి ఏమైనా ఆలోచిస్తారా ?

The Hon. Sri N. SANJEEVA REDDI :—సాహేబుగార్కి యీ policy సంగతి తెలియకపోవచ్చును. కాని యీ slow down policy చాలా మంచిది. డబ్బు ఖర్చుపెట్టాలనే మా అభిప్రాయం. డబ్బు కావలసినంతవుంటే ఖర్చుపెడతాము. లేకుంటే ఎట్లా ఖర్చుపెడతాము, కాబట్టి slow down policy అప్పుడప్పుడు అవసరమౌతుంది.

Damage of sugarcane crop in Parvathipuram and Bobbili taluks.

380—

* 672 Q.—Sri P. GUNNAYYA :—Will the Hon. the Minister for Revenue be pleased to state—

(a) whether the Government have received any petitions from the ryots of Parvathipuram and Bobbili taluks of Srikakulam district regarding the damage of their sugarcane crop on account of heavy rains on the 10th and 11th September 1955; and

(b) if so, the action taken thereon ?

The Hon. Sri K. CHANDRAMOULI :—

(a) The answer is in the affirmative.

(b) Necessary instructions have been given to the Taluk Officers to do intensive azmoish and to grant seasonal remissions wherever necessary. To help the deserving ryots, loans are also being granted on a liberal scale both by the Agricultural and Revenue Departments.

Mr. SPEAKER :— శ్రీ గున్నయ్యగారు తెలుగున జవాబు చెప్పమంటారు.

The Hon. Sri K. CHANDRAMOULI :— తాలూకా ఆఫీసునుండి అందరికీ grants విషయంలోనూ, remission విషయంలోను కొంచెం ఉదారంగా ఉండి, అన్నివిధాలా రైతులకు తోడ్పడవలసిందని ప్రభుత్వంవారు instructions యిచ్చారు.

Sri P. GUNNAYYA :—సెప్టెంబరు నెలలో గాలి, వర్షానికి బొబ్బిలి, పార్వతీపురం తాలూకాలలో చెరుకుపంటకు విపరీతమైన నష్టం వచ్చింది. తరు

పాత ఆ చెరువులు వగైరాలన్నీ బాగుండలేదు. ప్రజలు ప్రతి గ్రామంనుంచి ప్రభుత్వానికి దరఖాస్తులు పెట్టుకున్నారు. దానిని గురించి ప్రభుత్వంవారు ఏమి చర్య తీసుకొంటారు ? ఇప్పుడేమైనా తీసుకున్నారా ?

Mr. SPEAKER :— దానికే యిప్పుడు జవాబు చెప్పారండీ.

The Hon. Sri K. CHANDRAMOULI :— ఇది Sugarcane వ్యవహారం. బొబ్బిలి, సాలూరు, పార్వతీపురం మున్నగు గ్రామములలో కొన్ని చోట్ల కొంత పంటనష్టం అయిందని, దానిని గురించి collector గారు చర్యలు తీసుకున్నారు. కావలసిన చోట్ల loans కూడా liberal గా యిచ్చారు.

Sri PRAGADA KOTAIAH :— Remissions, loans యిస్తున్నామన్నారు. ఏమాత్రం loans యిచ్చారు ఇప్పటికి ?

The. Hon. Sri K. CHANDRAMOULI :— వివరాలు కావలస్తే వేరే ప్రశ్న వెయ్యండి.

Sri A. YERUKU NAIDU :—అధ్యక్షా ! ఈ loans విషయమై తహశీల్దారువారికి instructions యిచ్చినట్లు మంత్రిగారు చెప్పారు. కాని పాత loans చెల్లనిదే క్రొత్త loans యివ్వడానికి వీలులేదు కనుక పాత loans చెల్లించడానికి కొంత వ్యవధియిస్తేనే ప్రజలకు ఉపకారం జరుగుతుంది. దానినిగురించి ప్రభుత్వంవారు ఆలోచిస్తారా?

The Hon. Sri K. CHANDRAMOULI :—ఈ loans యీలాగే post-pone చేస్తూంటే అవి పెరిగిపోవడంతప్ప రైతులకు ఉపయోగం ఏమీలేదు. అందువల్ల ఏదో ఒకస్థితిలో loans వసూలుచేయవలసివుంది. కాని యిప్పుడు ప్రత్యేకమైనటువంటి దీని విషయంలో పాత loans వసూలు చేయవద్దని చెప్పలేదు. కనుక వాళ్లకు ఏమైనా కావలసివచ్చినప్పుడు సౌకర్యాలు కలుగజేయాలని చెప్పాము.

Sri K. APPA RAO :— రైతులకు ఉన్న చెరుకుపంట ఉత్పత్తిదార్ల నష్టమును గురించి loans వున్నప్పటికీ అవి వాయిదా యిప్పించాలని చాలా మంది రైతులు ప్రభుత్వానికి అర్జీలు, వైరులు కూడా యిచ్చారు. వాటికి వాయిదా యిప్పించడానికి, అంగీకరించని ప్రభుత్వం క్రొత్తగా loans యిస్తున్నదనడంలో ఆశ్చర్యముగా ఉన్నది. ప్రభుత్వంవారు loans ఇవ్వరని నేను అభిప్రాయపడుతున్నాను. ప్రభుత్వంవారు దీనినిగురించి పునః పరిశీలన చేస్తారా ?

The Hon. Sri K. CHANDRAMOULI :— ఈ అభిప్రాయం పొరపాటు. ఒక్క బొబ్బిలితాలూకాలోనే రు 1,19,000/- loan గా యిచ్చారు.

Sri V. VISWESWARA RAO :— ఒక ప్రక్కన పంటలుపోయి, నష్టపోయిన రైతులకు remission యివ్వమని ఉద్యోగస్తులకు తాఖీదులు పంపించామని మంత్రిగారు చెప్పారు. రెండవ ప్రక్కన పాత loans వసూలు చేయమని కూడా చెప్పుతున్నారు. ఈ రెండింటికీ ఎలా పొసగుతుంది ? నష్టపడినటువంటి రైతులు loans తీసుకుని ఎట్లాకట్టకల్గుతారని మంత్రిగారు ఆలోచించారు ?

The Hon. Sri K. CHANDRAMOULI :— అప్పులు చాలా పెరిగి పోయినా రైతులకు ఎక్కువ కష్టం, యిబ్బందులు వున్నాయి. ఎప్పుడో ఒక సారి కట్టాలికదా! కొంతవరకు శక్తివున్నంతవరకు కొందరి దగ్గరనైనా వసూలు చేయాలని మా ఉద్దేశ్యం.

Sri PILLALAMARRI VENKATESWARLU :— ఇప్పుడు loans యిస్తున్నది పాత loans వసూలు చేయడానికేనా ?

The Hon. Sri K. CHANDRAMOULI:- వాళ్లు ఎట్లాం వినియోగిస్తే అట్లా వినియోగిస్తారు.

Sri M. NAGI REDDI :— పాత loans వసూలుచేయమని చెప్పి instructions యిస్తున్నారు. దీనివల్ల society లో వతె క్రొత్త loans యిచ్చి, ఇదివరకు ఇచ్చిన loan గా దీనిని జమకట్టుకోవడం జరుగుతుంది. అందువల్ల క్రొత్త loans యిచ్చి వాటిని పాత loans గా జమకట్టుకొనకుండా ఉండేపద్ధతిని ప్రభుత్వం ఆలోచిస్తుందా ?

The Hon. Sri K. CHANDRAMOULI :— అదైనా కొంతవరకు సౌకర్యమే కదండీ. పాత loans, పాతబాకీలు కట్టవలసినదానికి యిప్పుడు సౌకర్యం కల్గచేయటానికైనా, ఆవత్తిడైనా తీసెయ్యటం కొంత జరుగుతుంది.

Sri S. VEMAYYA :— ఇప్పుడు రైతులవద్ద నుంచి వచ్చినటువంటి ధరఖాస్తులను బట్టి ఎంతవరకు నష్టము సంభవించింది, ఎన్ని ఎకరములకు ఎంత estimate అయింది, 11, 12 తేదీలలో వర్షమువల్ల కలిగినటువంటి నష్టము అధికారరీత్యా ప్రభుత్వానికి ఏమైనా report వచ్చిందా, దానిలో ఎంత నమోదు చేయబడింది ?

The Hon. Sri K. CHANDRAMOULI :— Collectors ను కొంచెం liberal గా ఉండవలసిందిగా instructions ఇచ్చాము. అక్కడ చర్యలు తీసుకొంటున్నారు. వివరాలు కావాలంటే వేరే ప్రశ్న వేయవలసిందిగా ఇదివరకే మనవిచేశాను.

Recruitment of G. C. I. Ms. and L. I. Ms. to Government Services.

381—

* 660 Q :— Sri N. C. SESHADRI : Will the Hon. the Minister for planning and Industries be pleased to state—

(a) whether the Government have recently taken a decision to recruit G. C. I. Ms. and L. I. Ms. to Government services;

(b) if so, whether both L. I. Ms. and G. C. I. Ms. will be treated in the same cadre in all such appointments; and

(c) whether they have fixed any scales of pay for these services?

The Hon. Sri A. B. NAGESWARA RAO :—

(a) The answer is in the negative.

(b) Does not arise.

(c) Does not arise.

Sri P. KODANDA RAMAYYA :— L. I. Ms ఆంధ్ర రాష్ట్రంలో ఎంతమంది ఉన్నారు? ఇదివరకు ప్రభుత్వం సేవచేసినవారు ఎంతమంది? ఇప్పుడు village వైద్యంకూడా కల్పిస్తారా ?

The Hon. Sri A. B. NAGESWARA RAO :— దీనికి సమాధానము మొదటే చెప్పాను. Government Service లోకి తీసుకోవడం లేదని చెప్పాను. స్థానికసంస్థల ఆస్పత్రిలోను, Community Project స్కీములున్న ఆస్పత్రులలోను ఈ L. I. Ms. ను తీసుకొంటున్నారు. మద్రాసు ప్రభుత్వము ఏ పద్ధతిని అవలంబిస్తున్నదో ఇక్కడకూడా ఆ పద్ధతినే అనుసరిస్తున్నారు. First-Medical Graduates, Second-Medical Licenciates, Third-G. C. I. Ms,. Fourth-L. I. Ms,. ఈ order of preference ను Madras అనుసరిస్తున్నది. ఆవిధానమే ఇక్కడకూడా అనుసరిస్తున్నామని ప్రభుత్వానికి తెలుపబడింది. వివరాలు కావలిస్తే దయచేసి వేరే ప్రశ్న వేయండి.

Sri T. JIYYAR DAS :— అధ్యక్షా, గౌరవనీయులైన మంత్రిగారు పరాయి ప్రభుత్వం అంటే జాతీయ ప్రభుత్వం అన్నారు. వైద్యానికి కూడా జాతీయవైద్యం మరియు దేశీయవైద్యమని పేరు. ఈ వైద్యంలో ఉన్నవాళ్ళను M. B. B. S లకు, L. M. P లకు సమాన ప్రతిపత్తితో పరిగణిస్తారా ?

The Hon. Sri A. B. NAGESWARA RAO :— అది ఇంకా పరీక్షలో ఉన్నది.

Sri VAVILALA GOPALAKRISHNAYYA :— L. I. Ms ను G. C. I. Ms ను Government ఆస్పత్రులలో వైద్యం చెయ్యడానికి పనికి రారని నిషేధం పెట్టారా? లేకపోతే వాళ్ళను ఎందుకు తీసుకోవడంలేదు?

The Hon. Sri A. B. NAGESWARA RAO :— ప్రస్తుతం పనికి రారనే తీసుకోవడంలేదు. అది ఇంక పరీక్ష కాబోతుంది.

Sri L. LAKSHMANA DAS :—అధ్యక్షా, ఇప్పుడు గ్రామప్రాంతాలలో డాక్టర్లు లేక hospitals ను close చేస్తున్నారు. అలాంటి సందర్భంలో, G. C. I. M, L. I. M. వాళ్ళను appoint చెయ్యడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందా ?

The Hon. Sri A. B. NAGESWARA RAO :— అందుచేతనే ప్రభుత్వం ఒప్పుకుందని చెప్పాను. L. I. Ms ను, G. C. I. Ms ను District Board institutions లోను, Municipal institutions లోను, స్థానిక సంస్థలలోను కమ్యూనిటీ ప్రాజెక్టు institutions మొదలైన వాటన్నిటిలో వేయడానికి ప్రభుత్వం permission ఇచ్చింది.

Sri N. K. LINGAM :— English పట్టభద్రులైన డాక్టర్లంతా ఆస్పత్రులలో మందులు లేక ఊరికే కూర్చుంటున్నారు. అందుచేత ఈ ఆయుర్వేద డాక్టర్లయితే చెట్టో, చెలమో మందులన్నా ఇస్తారు. అటువంటి ఏర్పాటు ఏమైనా చేస్తారా ?

The Hon. Sri A. B. NAGESWARA RAO :— ఇది అంతా ఆర్థిక సంబంధమైనది. మీరు వేసిన ప్రశ్నకు దీనికి సంబంధంలేదు.

Sri M. NAGI REDDI :— ఈ L. I. M డాక్టర్లను స్థానిక సంస్థల ఆస్పత్రులలో మాత్రమే వేశాము అన్నారు. Government Service లో పనికి రాకపోవడానికి కారణమేమిటి? ఇక్కడ పనికివచ్చినవారు Government Service లో ఎందుకు పనికిరారు. ఇక్కడ మందిచ్చినవాళ్ళు అక్కడ ఎందుకు ఇవ్వలేరు ?

The Hon. Sri A. B. NAGESWARA RAO :— Government ఆస్పత్రులన్నీకూడా modern medicine పద్ధతిలో నడపబడు తున్నాయి. ఈ ఆస్పత్రులు కలగా పులగంగా వున్నాయి కాబట్టి దానికి దీనికి సంబంధంలేదు.

Sri PRAGADA KOTAIAH:— అధ్యక్షా, జిల్లాబోర్డులు, మునిసిపాలిటీలు, పంచాయతీబోర్డులు నిర్వహించేటటువంటి ఆస్పత్రులలో మందులుండవు కాబట్టి ఈ డాక్టర్లంతా క్షేమంగా ఉండవచ్చునని అక్కడ నియమిస్తున్నారా?

The Hon. Sri A. B. NAGESWARA RAO :— అక్కడి ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని.

Indiscriminate cutting of trees on the hill stations in the State.

382—

* 515 Q—Sri P. VENKATASUBBAIAH :— Will the Hon. the Chief Minister be pleased to state—

(a) whether the Government are aware of the indiscriminate cutting of trees on the hill stations in the State; and

(b) if so, the action taken by the Government to prevent the same ?

The Hon. Dr. B. GOPALA REDDI :—

There are no hill stations in Andhra like Ootacmund, Kodaikanal etc., and so the question does not arise.

Sri P. SUNDARAYYA :— Hill Station అనేట్లయితే కేవలం మద్రాసులాంటి Hill station కాకపోవచ్చు. ఆంధ్ర దేశములో పర్వతశ్రేణులు చాలా ఎక్కువగా ఉన్నాయి. "అరకులోయ" అన్నది ఒకటి ఉన్నదన్న సంగతి మంత్రిగారికి తెలిసేఉంటుంది. అటువంటిచోట్ల చెట్లు విపరీతంగా కొట్టేస్తున్నారు. ఎందుచేత ?

The Hon. Dr. B. GOPALA REDDI :— "Aruku" valley is not a hill station.

Sri P. SUNDARAYYA :— లోయ అనేది కొండలపైన ఉంటుంది. గాని అడుగుభాగంలో గాని, సముద్రభాగంలో గాని ఉండదు. అంతేగాక కొండలమీద ప్రాంతాలన్నిటినికూడా చెట్లు లేకుండా కొట్టేస్తున్నారా అని అడిగితే దానికి సమాధానం చెప్పకుండా, ఆంధ్రదేశంలో hill stations లేవని technical గా చెప్పడం మంచిదిగాదని మంత్రిగారికి మనవిచేస్తున్నాను.

The Hon. Dr. B. GOPALA REDDI :—Hill Stations లో చెట్లు కొట్టేవిషయంలో దానికి తగినటువంటి బందోబస్తు Forest Department వారు

చేస్తున్నారు. Private forests వగైరాలంతా ఉండడం, indiscriminate cutting అక్కడక్కడ జరుగుతున్నది. ఇది అంతా జరగకుండా ఉండేదానికి గాను దర్యాప్తుచేసి special staff ను వేస్తున్నాము.

Sri S. RANGANATHA MUDALIAR :— Will the Government make up the want of a hill station in this State by making Horseley Konda in Madanapalle taluk, a hill station which is about 4,000 feet above the sea level ?

The Hon. Dr. B. GOPALA REDDI :— We shall consider it when our financial position is quite sound and when there is water supply.

Sri V. VISWESWARA RAO :— అధ్యక్షా, మంత్రిగారు చెట్లు కొట్టేస్తున్నారని సెలవిస్తున్నారు. ఇందులో Private forests, Government forests అని చెపుతున్నారు. ఈ forests లో coups గా విభజించినటువంటి ప్రాంతాలను దగ్గరలో ఉన్నటువంటి రైతులకుగాని కూలీలకుగాని అప్పచెప్పేందుకు ప్రభుత్వం ఏమైనాచర్య తీసుకుంటుందా?

The Hon. Dr. B. GOPALA REDDI:—Co-operative Societies లో ఉన్నవాళ్ళకు కొంత priority ఇస్తున్నారని కూడా ఉన్నది. ఏమైనప్పటికి అందులో Government కు కూడా కొంతద్రవ్యము రావలసి ఉంటుంది.

Sri R. B. RAMAKRISHNA RAJU :— తిరుమల కొండమీద Hill Station ఏర్పాటుచేయవలెనని కొందరు ప్రభుత్వానికి మనవిచేశారు. Government వారు కూడా కొంతప్రయత్నం చేసినట్లు విన్నాము. అది ఎంత వరకు నిజము? అది ఏస్థితిలో ఉన్నది?

The Hon. Dr. GOPALA REDDI:— శ్రీవెంకటేశ్వర స్వామివారి అనుమతికూడ కావలసియున్నది.

Sri B. APPA RAO:— ఏజెన్సీప్రాంతాలలో ప్రజలు పోడు వ్యవసాయంమీద ఆధారపడి జీవిస్తూ ఉంటారు. ముందుగా పోడు చేసుకొనే ప్రాంతాలలో కూడా నిర్బంధంచేశారు. ఈచెట్లు నరకకుండా ఉండేందుకు ప్రభుత్వంవారు పునరాలోచిస్తారా? లేకపోతే వారికి జీవనాధారంలేదు.

The Hon. Dr. B. GOPALA REDDI:— ఈపోడువిధానం ఉన్నంత కాలం ఈఅటవీసంపద పెరగడానికి వీలులేదు. అట్లాకానట్లయితే ఆపోడును మనం నిరోధించి చెట్లు పెంచవలసి ఉంటుంది.

Sri M. NAGI REDDI:—తిరుపతిలో Hill Station ఏర్పర్చడానికి వెంకటేశ్వర స్వామివారి అనుమతి కావాలి అన్నారు. వారి తరఫున చంద్రమౌళిగారు వకాల్తానామా పుచ్చుకొని అనుమతి ఇస్తారా?

Sri P. BASI REDDI :— అధ్యక్షా, పోటు విధానాన్ని రద్దుచేసేటప్పుడు ఇక్కడ ఉన్నటువంటి ప్రజానీకానికి భూవసతి కల్పిస్తారా?

The Hon. Dr. B. GOPALA REDDI:-కొన్నిఎకరాలు వారికిచ్చి వ్యవసాయం చేసుకొమ్మని చెప్పి, ఈచెట్లను కాల్చవద్దని చెప్పడానికి మాత్రం పూనుకొన్నాము.

Sri M. MATCHARAJU :— అధ్యక్షా, గూడూరువద్ద జమిందారీ పరియాలో reserve, unreserve areas లో, అక్కడి forest officers పోడ్లు book చేస్తామని అన్నారు. అది reserve unreserve అయ్యేవరకు రైతులకు ఏదైనా సౌకర్యం కల్పిస్తారా?

The Hon. Dr. B. GOPALA REDDI :—కల్పిస్తాము.

Sri S. VEMAYYA :—ఈ indiscriminate cutting ని నివారించడానికి Special staff ను వేస్తామని మంత్రిగారు హామీ ఇచ్చారు. ఎంతకాలంలో ఈ special staff ను ప్రభుత్వం వేస్తుంది? కొన్ని జిల్లాలలోనే వేస్తుందా?

The Hon. Dr. B. GOPALA REDDI :—ఇది ఇప్పుడు తీవ్రంగా ఉన్నచోట్ల మాత్రమే వాళ్లను వేస్తున్నాము.

Sri E. AYYAPU REDDI:- కేంద్రప్రభుత్వం ఇటీవలనే 20 లక్షలు ఖర్చుపెట్టి శ్రీశైలానికికూడా ఒక మంచి చక్కని రోడ్డును వేస్తున్నారని విన్నాము. అదినిజమేనా?

The Hon. Sri N. SANJEEVA REDDI :— It is a wrong information. The Central Government is not spending any money on it. It is met from the Central Road Cess Fund, to which we contribute money. We are laying a road to Srisailam, and Srisailam can be converted into a beautiful hill station.

Sri E.AYYAPU REDDI :— శ్రీశైలాన్నికూడ Hill Station గారుచేయడానికి ఈ ప్రభుత్వం ఆలోచన చేస్తున్నదా?

The Hon. Sri N. SANJEEVA REDDI :—ఆలోచిస్తాము.

Sri P. GUNNAYYA :— అధ్యక్షా, మంత్రిగారు reserve forests లో ఉన్నటువంటి కొండజాతులు చెట్లుకొట్టకూడదని సెలవిస్తున్నారు. Reserves లో కొన్ని కొండజాతుల గ్రామాలు ఉన్నాయి. ఆకొండజాతుల వారిని మనప్రాంతాలకు తీసుకొనివచ్చి, వారికి భూములు ఇచ్చి, వారికి వృత్తికల్పించడానికి ప్రయత్నంచేస్తారా?

The Hon. Dr. B. GOPALA REDDI :—అడవులను కొట్టకుండా వ్యవసాయము చేస్తే, దానికి కావలసినంత సదుపాయాలు చేయడానికి ప్రభుత్వము పూనుకొంటుంది. చెట్లని కాల్చకుండా వారు వ్యవసాయంచేస్తే మంచిదనే నా ఉద్దేశము.

Sri M. POTHU RAJU :—అధ్యక్షా, నేను సుమారు 14 సంవత్సరములు గూడెము agency ప్రాంతములో తిరిగినాను. ఇప్పుడు అయిదు సంవత్సరముల నుంచి మాత్రము అక్కడ తిరుగడంలేదు. ఈ agency area లో, పర్వతప్రాంతములోవున్న చెట్లుయావత్తుకూడ కోడులు అనేటటువంటి సామంతులు పర్వత

శిఖరమునుంచే వాటిని గొడ్డలితో నరికివేసి, చేతులతోనే అడవిఅంతా నాశనం చేస్తున్నారు. కాబట్టి అటువంటి కొండకోదులు చెట్లను నరకకుండా చేయవలసిం దని ప్రభుత్వమునకు మనవిచేస్తున్నాను.

Water sources in Rajampet taluk, Cuddapah district.

383—

* 371 Q— Sri P. PARTHASARATHY :— Will the Hon. the Deputy Chief Minister be pleased to state-

(a) the water sources in Rajampet taluk, Cuddapah district investigated so far and whether they include (1) Bhadanagadda, (2) Wagetikona and Yerraguntlakota tank water source from Gundaleru; and

(b) if so, with what result ?

The Hon. Sri N. SANJEEVA REDDI :—

(a) The following irrigation scehmes have been investigated in Rajampet taluk, Cuddapah District.

1. Pullampet project.
2. Restoration of Kampasamudram tank
3. Construction of anicut across Mekalakunta Eru near Mysorevaripalli.
4. Construction of an anicut across Gundla Eru near Yerra-guntlakota village.
5. Badenagadda project.
6. Repairs and improvements to the existing anicut across the Pullanageru channel.
7. Construction of an anicut across the Gundla Eru near Gangarajapuram.
8. Forming a reservoir across a Vanka near Tangatur and extending the ayacut under Kotha Kalva.
9. Vagetikona project.

(b) Detailed reports in respect of each scheme together with plans and estimates are awaited from the Special Chief Engineer (Irrigation).

Sri P. VENKATASUBBAYYA :—వాగేటికోన ప్రాజెక్టువిషయము విచారణ జరిగిందని అంటున్నారు. ఎంతకాలములో దానిని అమలుపరుస్తారో తెలియజేస్తారా?

The Hon. Sri N. SANJEEVAREDDI :— ఎంతకాలములో దాన్ని అమలుపరుస్తామో చెప్పలేను. Schemes investigate చేసిపెడతాము. మనకు ఎప్పుడు డబ్బు సమకూరితే, అప్పుడుచేయడానికి పూనుకొంటాము.

Sri B. RATNA SABHAPATHY SETTY :— ఈ బా డె న గ డ్డ ప్రాజెక్టుకు estimate తయారైందని అన్నారు. ఇంకొక scheme కూడ తయారైందని last time అసెంబ్లీలో ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. తొవ్వూరుపేటదగ్గర ఈ బాదెనగడ్డప్రాజెక్టు abandon చేస్తూ, అక్కడ ఇంకొక project కట్టాలని చెప్పారు. దానికి estimate తయారైందన్నారు. కాని దాన్నిగురించి ఇక్కడఏమి చెప్పలేదు. కారణమేమోచెప్పుతారా ?

The Hon. Sri N. SANJEEVA REDDI :— అది, ఇది కలిసి ఒక comprehensive scheme అని చెప్పినట్లు నాకుజ్ఞాపకము. ఇది వేరే investigation చేస్తున్నారు. దీనినికూడ దాదాపు 1,40 లక్షలు రూపాయలు అవుతుందని rough estimate వేయబడింది, detailed estimates ఇంకా కాలేదు. Rough గా 2·4% yield వస్తుందని అన్నారు. About 10,000 acres కు ఉపయోగ పడుతుందని అన్నారు. ఇవన్నీ rough estimates ఈ పని ప్రారంభించాలన్నప్పుడు, ఇంకా detailed estimates చేసి ఎంత percentage వస్తుందో చూడాలి. మీరు చెప్పిన ఇంకొక project కూడ, అది comprehensive scheme అని పోయినతూరి అసెంబ్లీలో చెప్పాను. కాబట్టి అది వదలిపెట్టి ఇదేదో చేస్తున్నామనికాదు.

Extension of Machkund Power from Ongole to Giddalur.

384—

* 290 Q:— Sri P. RANGA REDDY : Will the Hon. the Minister for Electricity and Social Welfare be pleased to state—

(a) whether any investigation has been made for extending the Machkund Power from Ongole to Giddalur; and

(b) whether this extension is included in the original Plan?

The Hon. Sri G. LATCHANNA :—

(a) The answer is in the affirmative.

(b) The answer is in the negative.

(a) అవును.

(b) లేదు.

Sri G. YELLAMANDA REDDY:— మాచ్ ఖండనుండి గిద్దలూరుకు ఇచ్చే విషయంలో, ఇది ఏపట్టణముద్వారా వస్తుంది? చీమకుర్తి, పొదిలి ఆ వైపు వస్తుందా లేక ఇంకో మార్గమునుంచి వస్తుందా?

The Hon. Sri G. LATCHANNA:— ఈ స్కీము చాలాపెద్దది. ఒంగోలునుంచి, పొదిలి, పొదిలినుంచి కంభము, గిద్దలూరు, మార్కాపురము ఈవిధముగా వస్తుంది. ఇది original plan లో లేదు. ఇటీవలనుంచే దీని investigation జరుగుతూ ఉన్నది. ఇది పొదిలిలో సుమారు 19 గ్రామాలకు, దర్శిలో 14 గ్రామాలకు, కనిగిరిలో 16 గ్రామాలకు, కంభములో 34 గ్రామాలకు ఉపయోగపడుతుంది. ఈస్కీముకు 75 లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని అంచనావేయబడింది. ఇప్పుడిది Superintending Engineer's office లో finalisation అవుతూన్నది.

Sri T. JIYYAR DAS:— అధ్యక్షా, ఒంగోలునుంచి గిద్దలూరువరకు ఉన్న ప్రదేశము ఈ స్కీములో include చేసినామన్నారు. అనతిదూరములో ఉన్న కొత్తపట్నం, ఈతముక్కల మొదలగు సముద్రప్రాంతాలు కూడ దీంట్లో చేరినాయేమో సెలవిస్తారా?

The Hon. Sri G. LATCHANNA:— ఇది ఒంగోలునుంచి బొద్దిలికి వేసే line.

Sri N. SRINIVASA RAO:— అధ్యక్షా, మాచ్‌ఖండ్‌నుండి ప్రసారమయ్యేటటువంటి విద్యుచ్ఛక్తి సరాసరి గిద్దలూరుకు రాకుండా, జంగారెడ్డిగూడెం, చింతలపూడి, పోలవరం, ధర్మాజిగూడెం మీదుగా ప్రసారమయ్యేటట్లుగా ప్రయత్నము చేస్తారా?

The Hon. Sri G. LATCHANNA:— ఇది ఒంగోలుకు వేయబోయేటటువంటి line అని చెప్పాను. అందువల్ల వీటిమధ్య ఉండేటటువంటి గ్రామాలకు సరఫరా చేయడం జరుగుతుంది.

Sri V. VISWESWARA RAO:— అధ్యక్షా, వైలవరమును దీంట్లో చేర్చుమని కోరడంలేదుగాని, ప్రస్తుతము ప్రభుత్వానికి డబ్బులేదనే కారణముచేత, staff ను తగ్గించమని Electricity Department కు instructions పంపించినట్లు చెప్పుకుంటున్నారు. అది నిజమేనా?

The Hon. Sri G. LATCHANNA:—అది ఈప్రశ్నకు సంబంధించింది కాదండి. ఇప్పుడున్న ప్రశ్న ఒకటైతే, మరొకటి అడుగుతున్నారు.

Sri G. YELLAMANDA REDDI:—ఈస్కీమును రెండవ పంచవర్ష ప్రణాళికలో తీసుకుంటారా?

The Hon. Sri G. LATCHANNA:–మనకు ఉన్నటువంటి పరిస్థితిని బట్టి, దీన్ని మొత్తంగా ఒకేమారు తీసుకోవచ్చు, లేక part by part తీసుకోవచ్చు.

Sri PILLALAMARRI VENKATESWARLU :—Staff కొరతగా వుందని ఈ scheme ను అమలుచేయకుండా ఉంచుతారా?

The Hon. Sri G. LATCHANNA:—ఈ scheme, finalisation లో ఉన్నదని, ఇది staff కొరతకుగాని అదనానికిగాని సంబంధంలేదని చెప్పుతున్నాను.

Sri PILLALAMARRI VENKATESWARLU:–Investigation అవుతున్నదని చెప్పారు. Investigation కు staff అవసరముకాదా ?

The Hon. Sri G. LATCHANNA :— Investigation అయింది. Finalisation లో ఉన్నదని చెప్పాను.

Service Commission Examinations to be answered in Vernacular Languages.

385—

* 554 Q :—Sri G. BUSSANNA : Will the Hon. the Chief Minister be pleased to state—

(a) whether the candidates appearing for the Public Service Commission Examinations are allowed to answer their question papers in vernacular languages; and]

(b) if so, what those languages are?

The Hon. Dr. B. GOPALA REDDI :—

(a) Yes Sir.

(b) The information * is placed on the Table of the House.

Sri VAVILALA GOPALAKRISHNAYYA :— ఆంధ్రరాష్ట్రము వచ్చిన తరువాత, ఇతర భాషలుకూడ చదువుకోవలెననే నిర్బంధన అవసరంలేదు, దాన్నిగురించి ఆలోచిస్తున్నామని క్రిందటిదఫ చెప్పారు. కాని ఇప్పుడు రెండు భాషలలో examination కు వెళ్లవలసియుంటుందని చెప్తున్నారు. అదిమాని పిస్తారా?

The Hon. Dr. B. GOPALA REDDI:— ఆంధ్రరాష్ట్రము వచ్చిన తరువాత ఎక్కువ భాషలు చదువకూడదని ఎక్కడాలేదు. చదువుకోవడం మంచిదేనని నాఉద్దేశము!

Sri H. RAMALINGA REDDI:— How many candidates have been selected from the Andhra State till now and how many have been admitted in the College if they have been selected by the Service Commission?

The Hon. Dr. B. GOPALA REDDI:—I would like to have notice, Sir.

Sri PILLALAMARRI VENKATESWARLU:— ఇప్పుడు Regional languages క్రింద Telugu, Urdu, Tamil మాత్రమే వ్రాయబడి ఉన్నది. కన్నడము, ఒరియాకూడ regional languages గా ఎందుకు పరిగణించకూడదో సెలవిస్తారా!

The Hon. Dr. B. GOPALA REDDI:— Constitution లో 14 regional languages ఉన్నాయి. మన ఆంధ్రదేశానికి సంబంధించినంతవరకు కన్నడ ప్రాంతాలు, ఒరియా ప్రాంతాలు అట్టేలేవేమో అని చేర్చలేదు.

Sri PILLALAMARRI VENKATESWARLU:– "The following are the regional languages for the State purpose:— Telugu, Urdu, Tamil" అని ఉన్నది. వాటితోపాటు Kannada and Oriya కూడ regional languages for the State purpose అని పరిగణిస్తారా అని అడుగుతున్నాను.

The Hon. Dr. B. GOPALA REDDI:— ఇక్కడ మన తెనుగు దేశములో ఒరియాప్రాంతాలు లేవనుకొంటాను. కన్నడ ప్రాంతాలు ఏవోకొన్ని villages ఉన్నాయేమో. వారు కోరితే ఆలోచిస్తాము.

Vide appendix at i to ii pages infra.

Sri S. VEMAYYA:-- పబ్లికు సర్వీసుకమీషనువారి ప్రశ్నలు general knowledge papers గూడ ఇంగ్లీషుభాషలోనే యివ్వడము జరుగుతున్నది. కాని జవాబులుయిచ్చేటప్పుడు తెలుగుభాషలోగాని, ఉర్దుభాషలోగాని answer చేయువచ్చునని ఉన్నది. ఆవిధంగా కాకుండా ప్రశ్నలు అన్నీగూడ regional language లోనే యివ్వటానికి ప్రభుత్వము ప్రయత్నిస్తుందా ?

The Hon. Dr. B. GOPALA REDDI:-ఈ విషయము పబ్లికుసర్వీసు కమీషనువారితో మాట్లాడి, యిందులో ఏదిఉచితముగా వుంటుందోచూచి, ఆప్రకారము చేయటానికి చూస్తాము.

Sri P. SUNDARAYYA :--అడిగిన ప్రశ్నకు యిక్కడ table మీద పెట్టబడిన జాబితా సరిగాలేదని అనుకోవలసి వస్తున్నది. ప్రశ్న "Whether the candidates appearing for Public Service Commission Examination are allowed to answer their question papers in vernacular languages" అనిఉన్నది. Public Service Commission Examinations కు సంబంధించిన అన్నిప్రశ్నలనుకూడ వారి మాతృభాషలోనే జవాబులు యివ్వటానికి అవకాశము యిస్తుందని యీప్రశ్నయొక్క అర్థము.

(Interruption by the Hon. Dr. B. Gopala Reddi)

అయితే అది యిక్కడ లేదండి. ప్రభుత్వం యిక్కడ యిచ్చిన వివరాలను బట్టిచూస్తే, ఒక general question మాత్రము "The papers in general will be set in English, the candidates being given the option of answering them either in English or in one of the regional languages" అనివున్నది. అంటే ఒక్క general knowledge కు సంబంధించిన paper మాత్రమే ఆ ప్రాంతీయభాషలో వ్రాయటానికి అవకాశమువున్నది కాని, మిగిలినవి అన్నీకూడ ఇంగ్లీషు భాషలోనే వ్రాసేటట్లుగా ఉన్నది. అందుచేత Public Service Examinations కు సంబంధించిన ఒక English translation paper మాత్రము ఆ విధంగాచేసుకోవచ్చును కాని, మిగతా పేపర్లుఅన్నీ తెలుగు భాషలోనో లేకపోతే ప్రాంతీయభాషలోనో జవాబులు యివ్వటానికి అవకాశము ఎందుకుయివ్వకూడదు ?

The Hon. Dr. B. GOPALA REDDI:—అసలు మన India Constitution లో "English shall be the language of administration for 15 years" అని ఉన్నది. దానికి భంగము లేకుండామాత్రము చూచుకోవలసిన అవసరముఉన్నది.

Sri P. SUNDARAYYA :—India Constitution లో ఉన్న 370 వ సెక్షనో, మరేసెక్షను ప్రకారమోగాని దేశములోని ఏరాష్ట్రశాసనసభ అయినా యీ 15 ఏండ్లతోవల ప్రభుత్వపరిపాలన అంతాగాని, లేకపోతే హైకోర్టువ్యవహారముగాని ప్రాంతీయ భాషలో పరిపాలన జరుపుకోటానికి హక్కు ఉంటుందన్నారు. అలాంటప్పుడు Public Service Commission examinations, మన ఆంధ్రరాష్ట్రమునకు సంబంధించినంతమటుకు తెలుగుభాషలోనే జరపటానికి అభ్యంతరము ఏమిటి ?

The Hon. Dr. B. GOPALA REDDI — ఇంతకుముందు ఒకసారి యీ విషయమును గురించి చెప్పినట్లు జరిగిందనుకుంటాను. ఇదివరకు గోదావరి జిల్లాలో తెలుగుభాషలో పరిపాలన సాగించారుగదా! యింకా ఎక్కువ జిల్లాలలో ఎందుకు పెట్టించలేదు అనేమాదిరిగా కొన్ని విషయాలు జరిగినవి. అందులో గూడా చాలా సాధకబాధకాలు ఉన్నవి. అవి అన్నీగూడ ప్రభుత్వము పర్యాలోచన చేస్తున్నది.

Junior Engineer for Darsi taluk.

386—

* 399 Q.— Sri G. YELLAMANDA REDDI:—Will the Hon. the Deputy Chief Minister be pleased to state whether the Government propose to sanction the post of Junior Engineer for Darsi taluk, Nellore district ?

The Hon. Sri N. SANJEEVA REDDI :—

The answer is in the negative.

"For the information of the House I may say, to avoid supplementary questions, that there is a Supervisor already working in Darsi. Therefore there is no proposal now at least regarding P. W. D.

Sri B. SANKARAIAH:—నెల్లూరుజిల్లాలో Sub-Division లేదని, Assistant Engineer ను వేయలేదని ఆకారణముచేత అక్కడ పనిజరగటానికి చాలాకష్టముగా ఉంటున్నదని ప్రభుత్వమునకు విజ్ఞప్తులు పంపుకోవడము జరిగింది. అందువల్ల అవసరమైన చోట్లలోనైనా అసిస్టెంటు ఇంజనీర్లను వేయటానికి ప్రభుత్వము ఆలోచిస్తుందా?

The Hon. Sri N. SANJEEVA REDDI:— అక్కడ ఒక Sub-Division అదివరకునుంచే పనిచేస్తూఉన్నది. కాని ప్రతితాలూకాకు ఒక అసిస్టెంటు ఇంజనీరును వేయడము సాధ్యముకాకపోవచ్చు. ఆజిల్లాలో minor irrigation పనులు చేయటానికి ఒక Sub-Division ఏర్పాటుచేయబడ్డది. పనులుగూడ జరుగుతూనే ఉన్నవి. ఒక Sub-Division ఏర్పాటు చేశారంటే, అక్కడ ఒక Executive Engineer ఉంటారు. ఆయనక్రింద ఒక Assistant Engineer గూడ ఉండి పనిచేస్తూఉంటారు. అంతేగాని ప్రతితాలూకాలోనూ ప్రత్యేకంగా ఒకరు ఉండాలంటే, ఆవిధముగా ఏర్పాటు చేయటానికి వీలుండదు.

Report of the Backward Classes Commission.

387—

* 565 Q :—Sri A. BHAGAVANTHA RAO :—Will the Hon. the Minister for Electricity and Social Welfare be pleased to state whether the Government have received the report of the Backward Classes Commission and if so, whether it will be supplied to M. L. As.?

The Hon. Sri G. LATCHANNA :—Yes Sir, As the report has not yet been officially published, no copies can be supplied to the M. L. As.

రిపోర్టు అందినది. కాని అది అధికారరీత్యా ప్రకటించబడనందువల్ల. శాసనసభ్యులకు దానియొక్క ప్రతులు అందజేయటానికి అవకాశము లేదు.

Sri A. BHAGAVANTHA RAO :— భారతరాజ్యాంగ విధానాన్నే మార్పుచేయటానికి ఏర్పాటుచేసిన States Reorganisation Commission వారి రిపోర్టునే పబ్లిషుచేసినప్పుడు Backward Classes Commission వారి రిపోర్టును పబ్లిషుచేయకుండా ఉండటానికి reason, rhyme ఏమిటో అర్థముకాకుండా ఉన్నది. ఆ రిపోర్టును త్వరలో పబ్లిషుచేయవలసిందిగా రాష్ట్రప్రభుత్వము కేంద్రప్రభుత్వమువారికి శిఫార్సుచేసిందా ?

The Hon. Sri G. LATCHANNA:- కేంద్రప్రభుత్వమునుంచి రాష్ట్రప్రభుత్వానికి ఆరిపోర్టుయొక్క కాపీవచ్చింది. దానిమీద రాష్ట్రప్రభుత్వము యొక్క అభిప్రాయాలు మాత్రమే కోరబడినవి. అవి పంపబడుతున్నాయి కాని త్వరలోనే ఆరిపోర్టును కేంద్రప్రభుత్వమువారు పబ్లిషుచేస్తారని రాష్ట్రప్రభుత్వము ఆశిస్తున్నది.

Sri S. NARAYANAPPA :— Backward Classes Commission వారి రిపోర్టు అందినదని మంత్రిగారు చెప్పారు. పోనీ, రిపోర్టు అయినా పరిశీలించారా ? పరిశీలించినట్లైతే, కేంద్రప్రభుత్వానికి రాష్ట్రప్రభుత్వముచేసిన సిఫార్సులు ఏమిటో తెలియజేస్తారా ?

The Hon. Sri G. LATCHANNA :— రిపోర్టును పరిశీలించి, అభిప్రాయాలను పంపుతున్నదని యిప్పుడే మనవి చేశాను. కాని రిపోర్టు మాత్రము అధికారరీత్యా పబ్లిషుకానందున, అందులోని విషయాలు చెప్పటానికి వీలులేదని ప్రశ్నకు జవాబు యిచ్చేటప్పుడు నేను చెప్పాను.

Sri P. SUNDARAYYA :— నేను అడిగింది అవకాశము విషయము కాదండీ. రాష్ట్రములోని Backward classes కు సంబంధించిన అనేక విషయములను గురించి కేంద్రప్రభుత్వము ఒక కమీషనును ఏర్పాటుచేసింది. దానిమీద కమీషనువారు రిపోర్టు పంపారు. ఇప్పుడు ఆరిపోర్టులోని సందర్భాలు యేమిటో తెలియకపోవడమువల్ల, యిక్కడ శాసనసభలో వాళ్ళనుగురించి మాట్లాడటానికి వీలులేకుండా ఉన్నది. రిపోర్టుయొక్క కాపీఅయినా సప్లయిచేయము అంటే, యిక్కడ వ్యవహారము జరగటానికి చాలాకష్టముగా ఉంటున్నది. ఇది రాష్ట్రమునకు సంబంధించిన వ్యవహారము కాబట్టి, ఆరిపోర్టుయొక్క కాపీలు యిక్కడ M. L. A. లకు సప్లయిచేయటానికి ఏర్పాటుచేస్తారా, లేదా, అనేదే నా ప్రశ్న.

The Hon. Sri G. LATCHANNA :— నేను చెప్పిన జవాబు గౌరవ సభ్యులు గమనించలేదను కుంటున్నాను. ఆ రిపోర్టు ఒక్క మన రాష్ట్రమునకు సంబంధించినది కాదు. భారతదేశమున కంతటికినీ సంబంధించినది. ఈ కమిషను గూడ అన్ని రాష్ట్రములలో వుండే backward classes యొక్క పరిస్థితులు విచారించి రిపోర్టుచేయుమని వేసిన Commission. కాబట్టి ఆ కమీషనువారు యిచ్చిన రిపోర్టు కేంద్రప్రభుత్వమునకు సంబంధించిన వ్యవహారము. కేంద్రప్రభుత్వము వారికే ఆ రిపోర్టు పంపబడ్డది. అప్పుడు ఆ రిపోర్టు వారిదికాని, మన

రాష్ట్రముది కాదు. ఆ రిపోర్టుమీద రాష్ట్రప్రభుత్వముయొక్క అభిప్రాయాలు కేంద్రప్రభుత్వము కోరింది. అభిప్రాయాలుగూడ పంపబడుతున్నాయి. ఇక రిపోర్టు పబ్లిషు చేసే విషయములో, అది ఏ విధముగా పబ్లిషు చేయడము అనేది నిర్ణయించే అధికారము కేంద్ర ప్రభుత్వానిదికాని, మనది కాదు. ఆ రిపోర్టుమీద అభిప్రాయాలు పంపటమువరకే మనకు సంబంధము వుంటుంది. ఆ రిపోర్టు చూడటానికి అందరికి అవకాశము ఉంటుందనే రాష్ట్రప్రభుత్వముగూడ భావిస్తున్నదని నాఅభిప్రాయము.

Sri. P. SUNDARAYYA :—మంత్రిగారు నా ప్రశ్నను సరిగా అర్థము చేసుకున్నట్లు లేదు. అవకాశము ఉంటుందా, లేదా అనేది కాదండి, నేను అడిగింది. నేను అడిగినది యేమిటంటే,—కేంద్రప్రభుత్వము రిపోర్టును ప్రకటించిన తరువాత, రిపోర్టుయొక్క కాపీలు యిక్కడ శాసనసభ్యులకు సప్లయిచేయిస్తారా? లేదా అనేదిగాని, అవకాశము ఉందా లేదా అనేదికాదు.

The Hon. Sri G. LATCHANNA :—ఆరిపోర్టు ఏరూపములో పబ్లిషు చేయాలి అనేది నిర్ణయించడము కేంద్ర ప్రభుత్వానిదికాని, మన ప్రభుత్వానికి లేదని నేను యిదివరకే మనవిచేశాను. ఇంకా ఆ రిపోర్టు ప్రకటించబడలేదని గూడ చెప్పాను. ఈ రిపోర్టు యింకా పరిశీలన stage లోనే ఉన్నది. కాని అది యేరూపములో పబ్లిషు చేయబోతారు అనేదాన్ని ఊహించుకొని, యిక్కడ ఆ విషయమును గురించి ప్రశ్నలు వేయడముగాని, జవాబులు చెప్పడముగాని జరపడము అంతగా మంచిదికాదేమోనని నేను అనుకుంటున్నాను.

Sri PRAGADA KOTAIAH :—అధ్యక్షా, Backward Class Commission యొక్క రిపోర్టుపైన రాష్ట్రప్రభుత్వము యొక్క అభిప్రాయాలు పంపించమన్నప్పుడు, అవి పంపబోయేముందు, మన రాష్ట్రములో వున్న Backward Classes Advisory Committee ఉన్నప్పుడు, యీ ప్రభుత్వము ఆ రిపోర్టును ఆ కమిటీ గౌరవసూచకముగా దానిముందు పెట్టి, దాని అభిప్రాయాలు గూడా సేకరించటానికి ప్రభుత్వము ప్రయత్నిస్తుందా? లేకపోతే కేంద్రప్రభుత్వమువారు ఏర్పాటుచేసిన యీ Backward Classes Commission యొక్క రిపోర్టు ప్రభుత్వము ముందు ఉండగా, దాన్ని అమలు పరచకుండా, మరల యీ రాష్ట్రస్థాయిలో Backward Classes Committee ఏర్పాటు చేయడము, యీ విషయములో యీ duplication అంతా ప్రభుత్వానికి ఎందుకండి ?

The Hon. Sti G. LATCHANNA :–ఈ Backward Classes Commission ను రాష్ట్రప్రభుత్వము ఏర్పాటు చేయలేదు. అది ఏర్పాటుచేసింది కేంద్ర ప్రభుత్వమువారే, కాని రాష్ట్రప్రభుత్వము తనకు యిదివరకటినుంచి వస్తూన్న సాంప్రదాయము ననుసరించి ఒక Backward Classes Advisory Committee అనేదాన్ని ఏర్పాటు చేస్తూ వెనుకబడిన జాతులకు జరిగే అక్రమాలను గురించి విచారించి తెలియజేయమని నియమించబడిన కమిటీ. ఈ కమిటీకినీ, యిప్పుడు కేంద్ర ప్రభుత్వమువారు ఏర్పాటుచేసిన కమీషనుకును ఎలాంటి సంబంధము లేదు. ఈనాడు భారతదేశములో ఉన్న వెనుకబడిన జాతుల పరిస్థితులను పరిశీలించి, వారికి చేయతగ్గ సదుపాయాలు యేమైనావుంటే సిఫార్సుచేయవలసిందిగా కేంద్రప్రభుత్వమువారు వేసిన కమీషను అది. ఆ కమీషనువారు

రిపోర్టుఅందజేశారు. అందులో ఒక స్పష్టమైన విధానాన్ని సూచిస్తూ, ఆ విషయములో రాష్ట్రప్రభుత్వముయొక్క అభిప్రాయములు యేమిటో చెప్పుతూ, వారికి తోచిన సలహాలు పంపవలసిందిగా కేంద్రప్రభుత్వము కోరింది. అవి అన్నీ కేంద్ర ప్రభుత్వానికి పంపినతరువాత, రిపోర్టుయొక్క ప్రకటనను గురించి కేంద్రప్రభుత్వము ఆలోచిస్తుంది. ప్రస్తుతానికి యీ సలహాలు, అభిప్రాయాలు రహస్యముగా పంపమని కోరింది. అందుచేత రాష్ట్రప్రభుత్వమునకు, యీ రిపోర్టు పబ్లిషు చేసి, పదిమందికి చూపించి, సలహాలు, అభిప్రాయాలు సేకరించి పంపమనే అధికారము యివ్వలేదంటున్నాను.

Sri PRAGADA KOTAIAH :— మంత్రిగారు నా ప్రశ్నను సరిగా అర్థము చేసుకున్నట్లు లేదు. దేశంమొత్తము మీద ఉన్న Backward Classes యొక్క పరిస్థితులను వృద్ధిచేయటానికి కేంద్రప్రభుత్వము ఏర్పాటుచేసిన కమిషను రిపోర్టు యిచ్చినప్పుడు, అందులో వారు చేసిన సిఫార్సులు అమలు పరచడమా వద్దా అనే ఆలోచనఉన్నప్పుడు, తిరిగి రాష్ట్రప్రభుత్వము మరొక కమిటీని ఏర్పాటు చేయవలసిన అవసరము ఏమివచ్చిందో ? నాకు అర్థముకావడములేదు.

The Hon. Sri G. LATCHANNA :—ఈ కమిషను రాష్ట్రప్రభుత్వము యేర్పాటు చేసిందని అనుకోవడము ఎట్లా సంభవిస్తున్నదో అర్థముకావడములేదు.

Mr. SPEAKER :—This is hypothetical.

The Hon. Sri G. LATCHANNA :—Backward Classes Commission అనేది రాష్ట్రప్రభుత్వము యేర్పాటుచేయలేదని చెబుతున్నాను. ఏర్పాటు చేసిందని గౌరవసభ్యులు ఏ విధముగా అనుకుంటున్నారో నాకు అర్థముకాలేదు.

Sri PRAGADA KOTAIAH:— పత్రికలలో అనేకసార్లు పడ్డది. Deputy Director of Public Instruction యాజమాన్యాన ప్రత్యేకంగా హరిజనులయొక్క, backward classes యొక్క పరిశీలనకోసం ఆంధ్ర ప్రభుత్వం ఒక కమిటీని ఏర్పాటు చేసినట్లుగా పత్రికలలో పడింది. Backward classes యొక్క విషయం ప్రత్యేకంగా విచారణలో యుండగా మళ్ళీ మరొక కమిటీ ఏర్పాటు చేయవలసిన అవసరం ఏమివచ్చింది ?

The Hon. Sri G. LATCHANNA :— ఇటీవల రాష్ట్రప్రభుత్వం ఒక కమిటీని ఏర్పాటుచేసింది. అది backward classes commission కాదు. దాన్ని commission అంటున్నారు. నేను కమిటీ అంటున్నాను. ఈ కమిటీ వెనుకబడిన జాతుల పరిస్థితులను పరిశీలించుటకు కాదు. ఈ రాష్ట్రప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలను గురించి ఆలోచనచేసి ఏమైనా సవరణలుంటే తెలుపవలసిందని ఏర్పాటుచేసింది. ఇప్పుడు రాష్ట్రప్రభుత్వం వెనుకబడిన జాతులకు గాని, షెడ్యూల్డు జాతులకుగాని, hill tribes కు గాని లేక విముక్తజాతులకు గాని, వీరందరిపట్లా అమలుపెడుతూయున్న విధానాలను గురించి relief విధానాలను గురించి కూడా ఆలోచనచేసి ఏమైనా సలహాలుంటే చెప్పమని ఏర్పాటుచేయబడిన కమిటీ గాని, ఇది కమిషన్ గాదు.

Sri PRAGADA KOTAIAH:—అధ్యక్షా ! ఇదేవని ఇండియా ప్రభుత్వం ఏర్పాటుచేసిన Backward Classes Commission ....

Mr, SPEAKER :-Order, Order please.

The Hon, Dr. B. GOPALA REDDI :- గవర్నమెంటు తరఫున Harijan Welfare Advisory Committee ఒకటి ఉన్నది. అట్లనే backward classes కి ఒక కమిటీ వేసినారు. అది commission కాదు. ఈ నాడు backward classes మీద ఎంతో డబ్బు ప్రభుత్వం ఖర్చుపెడుతున్నారు. ఆ ఖర్చు సక్రమంగా జరుగుతున్నదా లేదా, ఇంకా ఏమైనా చేయుటకు వీలున్నదా, అనే విషయాలను గురించి advise చేయుటకు ఏర్పాటుచేసిన కమిటీ గాని, దానిలో general గా ఎవరెవరిని చేర్చాలి, వారి పరిస్థితి ఏమిటి అని విచారించే కమిషన్ కాదు. ఇప్పుడున్నటువంటి విధానాన్ని పరిశీలన చేయడంకోసం, advise చేయడానికి, Harijan Welfare Committee, Tribal Welfare Committee మాదిరిగానే ఈ backward classes welfare committee కూడా ఒకటి వేసుకున్నాం.

Government Arts Colleges for Women in the State.

388—

* 662 Q.—Sri N. C. SESHADRI :—Will the Hon. the Chief Minister be pleased to state—

(a) The number of Government Arts Colleges for Women in the State ; and

(b) whether there is any proposal to start one at Kurnool ?

The Hon. Dr. B. GOPALA REDDI :—

(a) One.

(b) The Government are awaiting substantial donations from the citizens of Kurnool to start a Women's College at Kurnool.

Sri N. C. SESHADRI:—ఇదివరకు ప్రభుత్వం Public of Kurnool ను donations ఏమైనా అడిగిందా? వారు ఏమాత్రం ఇస్తామని చెప్పారు?

The Hon. Dr. B. GOPALA REDDI :—ఇక్కడున్నటువంటి Rotary Club వారు కొంత ప్రయత్నం చేశారు. ఏదో కొంతఇస్తామన్నారు. కొంత కాలవ్యవధి కావాలనికోరారు. కాబట్టి దానివిషయం ఇంకా ఆలోచనలో యున్నది.

Sri L. LAKSHMANA DAS :—అధ్యక్షా ! ఆడవాళ్ళ కాలేజీకి donations కావాలంటున్నారు. ఆ donations కేవలం ఆడవాళ్ళే వసూలు చేసి ఇవ్వాలా? లేక మగవాళ్ళుకూడా వసూలుచేసి ఇవ్వవచ్చా?

Arrests of Mr. P. V. G. Raju and Mrs. Kusum Gajapathi Raju.

389—

*696 Q.—Sri B. RATNASABHAPATHY :—Will the Hon. the Deputy Chief Minister be pleased to state the circumstances under which Mr. P. V. G. Raju and Mrs. Kusum Gajapathi Raju were arrested under the Preventive Detention Act ?

The Hon. Sri N. SANJEEVA REDDI :—

Sri P. V. G. Raju and his party insisted upon presenting a memorandum to Prime Minister accompanied by a demonstration regarding certain problems at the dam site and at the time of the inauguration of the project by the Prime Minister not withstanding the offer of the Government to permit and provide facilities for him to present a memorandum to Prime Minister at Macherla. The Government had reason to believe that this would interfere with the solemnity of the occasion and provoke resentment amongst a large section of the gathering at the dam site resulting in a breach of peace and therefore Government had no alternative but to take Sri and Srimathi Raju and others, who were organising mass marches to the dam site, into preventive custody under section 151 Cr. P. C. and not under the Preventive Detention Act on 9-12-1955. They were released on 11-12-1955.

Sri B. RATNASABHAPATHY :—గవర్నమెంటు తీసుకున్నటువంటి action preventive detention క్రింద కాదన్నారు. ఐనా ఇటువంటి ప్రదర్శనలు U. P. లో Pundit Nehru గారి స్వంత పట్టణమైన అలహాబాదులోనే చాలామార్లు జరిగాయి. అంతేకాకుండా Pundit Nehru గారు ఇక్కడకు వచ్చుటకు కొద్దిరోజులక్రితమే హైదరాబాదులో ఇటువంటి ప్రదర్శనలే జరిగాయి. అందులో ఏమి విచిత్రంలేదు. అభ్యంతరం ఏమీలేదు. ప్రభుత్వ చర్యలను నిరసించుటకు ప్రజలు ఇటువంటి ప్రదర్శనలు జరపవచ్చునికూడా చెప్పారు. కాని చెప్పినాకూడా ఈప్రభుత్వం విరుద్ధమైనటువంటి వైఖరిని అవలంబించవలసిన అవసరం ఎందుకు వచ్చిందో తెలియజేస్తారా ?

The Hon. Sri N. SANJEEVA REDDI :— ఇల్లాంటి ప్రదర్శనలు రాజకీయపార్టీలు చేసుకోవడంలో తప్పేమీ లేదని మేముకూడా అంగీకరిస్తున్నాం. కాని నాగార్జునసాగర్ ప్రాజక్టు ప్రారంభోత్సవం ఒక పార్టీకి సంబంధించిన విషయంకాదు. అన్నిపార్టీలవారూ కలసి దేశక్షేమానికిగాను ఒక ఘనమైన కార్యక్రమానికి పూనుకుంటున్నప్పుడు ప్రదర్శనాలు జరపడం ఎల్లా ఉంటుందంటే "పెళ్ళికి ఆహ్వానించినప్పుడు అక్కడకు వెళ్ళి దెబ్బలాటలు ప్రారంభించడం" ఎట్లా ఉంటుందో అంత అసభ్యంగా ఉంటుందని భావించాము. ఈప్రదర్శనాలు వారి ఎదుటనే ఇతరప్రదేశాలలో జరుపుకోడానికి కావలసిన అవకాశాలు ఇస్తామన్నా సరే వినకపోవడంవల్ల విధిలేని పరిస్థితులలో ఆఖరు క్షణంలో ఈచర్య పుచ్చుకోవడం ప్రభుత్వానికి తప్పనిసరి ఐంది.

Sri B. RATNASABHAPATHY :— నెహ్రూగారి రాకే చాలా sanctified situation అంటున్నారు. ఈసందర్భంలో Socialist Party వారు చేసినటువంటి ప్రదర్శనంలో ఏ cause రైజ్ చేశారో, దానివిలువనుబట్టి difference ఉంటుంది. వాళ్లు ఆకాజే (cause) గొప్పదనుకుంటారు. మీరు ఆ situation గొప్పదనుకుంటారు, కాని ప్రదర్శనలకు సంబంధించినంతవఱకూ

నెహ్రూగారు కూడా ఒప్పుకున్నారు. ఈప్రదర్శనలు కొన్ని పరిస్థితులలో అవసరం అనికూడా అన్నారు. అటువంటప్పుడు ఈ restraint order అమలు జరపవలసిన అవసరం ఎందుకు వచ్చింది ? వాళ్ళను arrest చేయవలసిన అవసరం ఎందుకు వచ్చిందని అడుగుతున్నాను.

The Hon. Sri N. SANJEEVA REDDI:-ఏ పదకొండుగురో, పన్నెండుగురో అన్ని వేల జనం కూడినచోట ప్రదర్శన జరిపితే ఆ జనం దానివల్ల ఉద్రిక్తులైతే, ఆ పదకొండుమందిని రక్షించవలసిన బాధ్యత ప్రభుత్వంమీద నున్నదనే విషయం మిత్రులు మరచిపోకూడదు. కాబట్టి అరెస్టుచేయవలసివచ్చింది.

Sri B. RATNASABHAPATHY :— ఆ ప్రదర్శనంవల్ల అక్కడ శాంతిభద్రతలకు భంగం కలుగుతుందని ఏవిధంగా మీరు ఋజువుచేయగలరని అడుగుతున్నాను. ఆప్రదర్శనం జరపకముందే మేము శాంతియుతంగా ప్రదర్శనం చేస్తామని వారు చెప్పారు. దానికి Paper ల వారు publicity కూడా ఇచ్చారు. అందువల్ల శాంతి భద్రతలకు ఏవిధంగా భంగంకలుగుతుందని మీరు తీర్మానించారో తెలియజేస్తారా ?

The Hon. Sri N. SANJEEVA REDDI :- ఏమి తీర్మానించుకున్నారనేవిషయం వేరు. ఆ విషయం ప్రభుత్వం నిర్ణయించుకుంటుంది. ప్రదర్శన జరపడమే ముఖ్యమైతే మాచర్లలో జరపమని చెప్పాం. గుంటూరులో జరపమని చెప్పాం. మెమోరాండం ఇవ్వదలచుకుంటే ఇష్టంవచ్చినచోట ఇవ్వమని చెప్పాం. ఆ ప్రదర్శనలోనే ఇవ్వమని చెప్పాం. లేదు అక్కడే జరపాలని పట్టుబట్టినప్పుడు, ప్రభుత్వం బాధ్యత వహించవలసి యుంటుంది కాబట్టి ఆపుచేయవలసి వచ్చింది.

Sri P. SUNDARAYYA :— మంత్రిగారు సమాధానంలో మొదట చెప్పిన దానికి ఆఖరున చెప్పినది పరస్పర విరుద్ధంగానూ, కాస్త provocative గానూ ఉన్నదని చెప్పవలసివస్తోంది. ఎందుకంటే మొట్టమొదట, రాజుగారు అక్కడ ప్రదర్శనంచేస్తే ప్రజలలో గందరగోళం వస్తుంది, అశాంతివస్తుంది, అందుచేత వారిని అరెస్టు చేయవలసి వచ్చిందని చెప్పారు. సమాధానం ఆఖరుభాగంలో వారు అక్కడ ప్రదర్శనంచేస్తే ప్రజలకు వారిమీద కోపంవస్తుంది, వారిని రక్షించవలసిన బాధ్యత ప్రభుత్వంమీద ఉన్నదని, చేసినపనిసమర్థించుకోడానికి చెబుతున్నారు. మొట్టమొదట చెప్పింది, వారుప్రదర్శన చేసినట్లయితే, అది solemn occasion కాబట్టి దానికి భంగకరంగా ఉంటుందని, ప్రజలలో ప్రభుత్వవ్యతిరేక ఆందోళన వస్తుందని భయంతో వారిని arrest చేశామని చెప్పారు.

The Hon. Sri N. SANJEEVA REDDI :—I am so sorry Sir, He can repeat the facts but not misinterpret. Let him put any question, I do not mind.

Sri P. SUNDARAYYA :—తరువాత సమాధానంలో ప్రజలు వారిని ఏదోకొట్టబోయేటట్లు, తిట్టబోయేటట్లు ఉంటే వారి రక్షణకోసం చేశామని ప్రభుత్వం వారిని arrest చేసినప్పుడు చేసిన ప్రకటన, తరువాత చేసిన ప్రకటన

పరస్పర విరుద్ధంగా ఉన్నది. ఈ రకంగా చెప్పడంలో ప్రజలను రెచ్చగొట్టాలని ప్రభుత్వోద్దేశ్యమా?

The Hon. Sri N. SANJEEVA REDDI :— ఆ ఉద్దేశ్యం కానే కాదండి. ఆ solemnity of the occasion, keep up చెయ్యాలని, అందరూ కలసిపోవాలని అక్కడ చెప్పడమే కాదు. నాలుగురోజులు ముందుగా అసెంబ్లీలో ముఖ్యమంత్రిగారు direct గా వారితో contact పెట్టుకుని personal appeal చేస్తూ అక్కడ చేయవద్దు. నీఇష్టం వచ్చిన ఇతరచోట చేసుకోమని సర్వవిధాలా చెప్పిచూచి ప్రయత్నం చేసిన తరువాత విధిలేని పరిస్థితులలో action తీసుకోవలసి వచ్చింది కాని సంతోషకరంగా వీరిని arrest చేస్తే కాంగ్రెసు పార్టీకి బలంవస్తుం దని చేసిందికాదు.

Sri P. SUNDARAYYA:— ఈ పదకొండుమందిని ఆరోజు రాత్రి అరెస్టు చేసినారు. ఆరోజు ఉదయం 8-30 గంటలకు వేలకొలది ప్రజలుదగ్గర ఉన్నప్పుడు ఆ సమీపములోనే సోషలిస్టుపార్టీకి సంబంధించినవారు 20, 30 మంది జెండాలుతీసుకొని వెళుతూఉన్నారు. ప్రజలువారినిచూసి ఆందోళనపడడము కొట్టుకోవడం ఏమీ జరగలేదు. అయినప్పటికి వారిని ఎందుకుఅరెస్టు చేయవలసి వచ్చింది?

The Hon. Sri N. SANJEEVA REDDI:–అటువంటి అల్లర్లు జరిగే పరిస్థితి అప్పుడు లేదేమో. అలాంటి పరిస్థితులకు పోనివ్వడం ఎందుకు? తరువాత తగాయిదా పెట్టుకోవడం ఎందుకు?

Sri A. YERUKU NAIDU:—అసలు memorandum ను present చేస్తాము అన్నారు, ప్రదర్శనలుచేస్తామన్నారా రాజుగారు?

The Hon. Sri N. SANJEEVA REDDI:–Memorandum ను present చెయ్యడానికి మా ఆక్షేపణలేదు. మేము time ఏర్పాటుచేస్తాం అన్నాము. రైలులో కూర్చొని నెహ్రూగారితో కలసిపొమ్మన్నాం. గుంటూరువరకు పోయి మామీద ఏమైనా ఉంటే చెప్పు, ఇష్టంవచ్చినవి చెప్పు అన్నాం. మన మిత్రులు సుందరయ్యగారు మొదలైనవారు నూచర్లలో ప్రెజెంటుచేశారు. రాజుగారినికూడా రమ్మన్నాం. వారిని present చెయ్యమన్నాం. Memorandum ను present చెయ్యడంలో తగాయిదాలేదు. Demonstrations జెండాలు పట్టుకొని కేకలు వేస్తే అక్కడ బాగుండదని చెప్పేం.

Registration of Tobacco Growers Co-operative Society.

390—

* 599 Q.—Sri M. NAGI REDDI :—Will the Hon. the Minister for Co-operation and Commercial Taxes be pleased to state—

(a) whether any representation has been made in 1954 for the registration of tobacco growers co-operative society ;

(b) whether the Indian Central Tobacco Committee has recommended the registration ; and

(c) if so, the action taken in relation to clauses (a) and (b)?

The Hon. Sri D. SANJIVAYYA :—

(a) No representation was received from tobacco growers for the registration of a Co-operative Society for them but Government themselves were then considering the question of organising a Co-operative Society for flue-curing, in consultation with the Registrar of Co-operative Societies and the Indian Central Tobacco Committee.

(b) The Committee stated that it was interested in the organisation of Co-operative Societies among the flue-cured virginia tobacco growers.

(c) The Registrar of Co-operative Societies (Composite State) proposed a scheme for construction of barns by co-operative societies for flue curing of tobacco. The Registrar of Co-operative Societies (Andhra) considered, however, that as there were already sufficient number of barns constructed by ryots, the scheme was not worthwhile pursuing. The Government accordingly dropped this part of the scheme. However, in order to afford more credit to the tobacco growers for cultivation expenses, which is now undertaken by the existing rural credit societies, the Government on the recommendation of the Registrar of Co-operative Societies addressed the Indian Central Tobacco Committee for a loan of Rs. 50 lakhs. As the Committee expressed its inability to advance such a big amount, this Government requested the Committee to advance atleast Rs. 5 lakhs per year. Its reply is awaited.

Disease among the coconut trees in Amalapuram Division.

391—

*665 Q.—Sri A. VENKATRAMA RAJU :—Will the Hon. the Chief Minister be pleased to state—

(a) whether the Government are aware that a new kind of disease has spread among the coconut tress in Amalapuram Division of the East Godavari District and that it is a contagious disease ;

(b) if so the action taken thereon ; and

(c) the number of trees affected on account of the disease ?

The Hon. Dr. B. GOPALA REDDI :—

(a) :—Yes ; but the disease is not a contagious one.

(b) :—Mycological and soil tests were conducted to find out the cause of the disease. Also at the request of the State Agricultural Department, the Director of the Central Coconut Research Station, Kayangulam inspected the affected areas and reported

that the disease being new one special investigation should be undertaken. Necessary action is accordingly being taken in this regard.

(c):—The extent to which the trees are affected varies from 2 to 10 per cent in certain villages.

Licences for Palm Jaggery Society.

393—

* 558 Q.—Sri A. BHAGAVANTHA RAO:—Will the Hon. the Minister for Local Administration and Prohibition be pleased to state whether the Government have received representations that licences for Palm Jaggery Societies are not issued in time, and if so, the action taken thereon?

The Hon. Sri A. B. NAGESWARA RAO:—

Yes, Sir; from the Member himself stating that applications for extension of licences submitted by Peteru Palm Jaggery Co-operative Society and others are being delayed.

Action is being taken by the Deputy Registrar of Co-operative Societies, Bapatla, to issue licences to the members of these societies, who were not convicted previously for prohibition offences.

[Note.- An asterisk * at the commencement of a speech denotes revision by the Member.]

II ADJOURNMENT MOTION RE:
OPEN VOTING IN THE ELECTION OF MEMBERS TO II CLASS PANCHAYATS.

Mr. SPEAKER:—Sri V. Visweswara Rao and Sri M. Nagi Reddi have given notice of an adjournment motion. It runs thus:

"ఆంధ్రరాష్ట్రంలో ప్రభుత్వంవారు రెండవతరగతి పంచాయితీలలో రానున్న ఎన్నికలకుగాను ప్రతిపాదించిన ఎన్నికలవిధానము అనగా ప్రతిఓటరు ఎన్నికల అధికారివద్దకు వెళ్ళి తనఓటు ఎవరికి ఇస్తాడో బహిరంగముగా చెప్పేవిధానము ప్రజాస్వామికమునకు వ్యతిరేకవిధానము అనియు అభివృద్ధినిరోధకము అనియు ఓటర్లయొక్క ప్రాథమికహక్కును అరికట్టడానికి, గ్రామాలలో ఎడతెగని అశాంతి పరిస్థితులకు దారితీయును గాన, ఈవిషయమై అవసరంగా చర్చించడానికిగాను ఈసభను వాయిదా వెయ్యవలసినదని విజ్ఞప్తి చేస్తున్నాను."

What is the urgency about it. We are getting the Budget discussion very shortly. You are anticipating discussion. So I rule the motion as out of order.

III MESSAGE FROM THE GOVERNOR.
AMENDMENT TO SCHEDULE IV TO THE MADRAS DISTRICT MUNICIPALITIES ACT, 1920.

Mr. SPEAKER: The following message has been received from the Governor, dated the 28th February 1956:

"In pursuance of Article 207 Clause (3) of the Constitution of India, I, C.M. Trivedi, Governor of Andhra hereby recommend to the Andhra Legislative Assembly the consideration of the draft rules under sub-section (1) of Section 305 of the Madras District Municipalities Act, 1920 (Madras Act V of 1920) altering schedule IV to the said Act, to provide for the appointment of Municipal Valuation Officers and for the recovery of the cost of their establishment."

IV GOVERNMENT MOTION.

AMENDMENT TO SCHEDULE IV TO THE MADRAS DISTRICT MUNICIPALITIES ACT, 1920.

Mr. SPEAKER :–Since the objection to the motion is now got over I shall put the motion to the vote of the House.

Sri P. SUNDARAYYA : Is it not derogatory to the respect of the House to get the recommendation at any stage ?

Mr. SPEAKER :—Before the motion is put to the vote of the House the recommendation has come.

Sri P. SUNDARAYYA:— అధ్యక్షా! House లో పెర్మిషను లేకుండా discussion చెయ్యడము out of order కాదా ? అని రూలింగు కోసము మేము పెట్టినపుడు గవర్నరు ఆర్డరు తీసుకొని రావడము అనేది ఏరకముగా సభామర్యాదగా ఉంటుందో అధ్యక్షులవారు సెలవిస్తారా ?

The Hon. Sri A. B. NAGESWARA RAO:–అధ్యక్షా! చాలామంది గౌరవసభ్యులు ఈ డ్రాఫ్టురూల్సును గురించి చాలాసంగతులు చెప్పేరు. గాని ఈ విషయంలో Law Department ను consult చేసినా దానికి గవర్నరుగారి అనుమతి అవసరములేదని, బిల్లుఅయితేనే అవసరము ఉంటుందని అన్నారు. అయినప్పటికి గౌరవసభ్యుల సూచననుబట్టి స్పీకరుగారియొక్క సలహానుబట్టి గవర్నరుగారి రికమెండేషను తీసుకొనిరావడం తటస్థించింది. ఏదైనా బిల్లుఅయితేనే తప్ప గవర్నరుగారి అనుమతి అవసరంలేదు. ఈసవరణలో "Whole or such portions thereof" అనిఉంది. దాని తరువాత "Municipal council concerned" అని కూడాఉంది. "Whole or portions thereof" అన్నది "Municipal council concerned "అనేదానిని qualify చేస్తుంది. ఒక council కు గాను ఒక officer ఎంతకాలంపనిచేస్తాడో దానినిబట్టి డబ్బుఇవ్వడానికి అవకాశంఉన్నది. అయినప్పటికి గవర్నరుగారి రికమెండేషను ఉన్నది. కాబట్టి డబ్బు Consolidated Fund నుంచి ఖర్చుపెట్టవచ్చును అనుకొంటున్నాము.

ఇప్పుడు గవర్నమెంటు డబ్బు ఏమీ ఖర్చుపెట్టలేదు. మ్యునిసిపలు కౌన్సిలువారు proportionate గా ఇస్తారు. ఏమి ట్రైనింగు ఇస్తారని రమణయ్యనాయుడుగా రన్నారు. I. L. B. గారు ట్రైనింగు ఇస్తారు. వారు బాగా అనుభవంగలవారు. కమీషనరునుంచి క్రమేపి I. L. B అయినారు. Local administration లోని కష్టసుఖాలు ఆయనకు తెలుసును. Valuation విషయంలో

ఒకరుచేసినది మరొక మనిషి చెయ్యకపోవచ్చును. పట్టణాలలో ఒక పద్ధతిని valuation చెయ్యడానికి ఈ ఏర్పాట్లు చెయ్యబడ్డాయి. ఒక Valuation Officer లెఖ్ఖలుచేసిన తరువాత మరొకఆఫీసరును వేసి సక్రమముగా మ్యునిసిపాలిటీకి డబ్బు రావడానికిగాను ఈసవరణ చెయ్యబడింది. ఏదో కొత్తగా పురపాలక సంఘాలకు ఉన్నహక్కులను తీసివెయ్యడానికి కాదు. ఈ ప్రజాస్వామిక ములో కౌన్సిలుకు ఉండే appellate powers ను తీసి వెయ్యడానికి కాదు. రివిజను పిటీషను dispose అయిన తరువాత మామూలుగా Schedule IV క్రింద హక్కును పోగొట్టలేదు. సకాలంలో appeal చేస్తే తగ్గించుకునే హక్కు కూడా ఉన్నది. కాని ఆ తగ్గింపు సక్రమముగా చెయ్యకపోతే దానిని సరిచేయడానికి గవర్నమెంటుకు కూడా హక్కుఉంది. బెజవాడ, చిత్తూరు, అనకా పల్లి మునిసిపాలిటీలల్లో ఈ appellate powers ను తీసి వెయ్యడము జరిగింది. ఇప్పుడు appellate powers ఉన్నా regional inspector గారి చేత విచారణ జరుపబడుతున్నవి. కాబట్టి గౌరవసభ్యులకు మనవి చేసేది ఏమిటంటే—పురపాలక సంఘాలు కనుక సక్రమముగా appellate powers ను నిర్వహించుకోకపోతే తీసివేస్తాము. అంతేగాని వారి హక్కులకు ఏవిధముగాను నిరోధం కల్గించడంలేదు. రావలసిన డబ్బును రాబట్టడంకోసం ఈ వాల్యుయేషను ఆఫీసర్లను వేస్తున్నాము. ఇందుకు కావలసిన డబ్బుకూడా మునిసిపాలిటీల దగ్గరనుంచే వసూలు చేస్తున్నాం కాబట్టి దయచేసి ఇది ఏకగ్రీవముగా అంగీకరించ వలసినదని కోరుచున్నాను.

Sri VAVILALA GOPALAKRISHNAYYA:— అధ్యక్షా! On a point of order, Sir ఇప్పుడు మంత్రిగారు ఉపన్యాసం యిస్తూ, దీనికి గవర్నరు పర్మిషన్ అవసరంలేదు అనుకుంటున్నాము అని, బిల్లుద్వారా సవరణ వచ్చినప్పుడే గవర్నరుకు అధికారంవుంది కానీ తక్కినవాటి ద్వారా సవరణచేస్తే గవర్నరు జోక్యం కల్గించుకోవలసిన అవసరంలేదు అన్నారు. అయినప్పటికిన్ని Speaker గారు ఆవిధంగా చేయమన్నారు గనుక మేము చేశాముగాని యిప్పటికి కూడా నాకు doubt ఉంది అని చెప్పారు.

Mr. SPEAKER:— What is the point of order? what is the ruling you want?

Sri VAVILALA GOPALA KRISHNAYYA:—అదే చెప్పుతున్నానండీ, వారి కంటెన్షను ఒకవిధంగా correct ఏమో అనుకుంటాను.

Mr. SPEAKER: Order, Order, you are not to make a speech now. Please state your point of order.

Sri VAVILALA GOPALA KRISHNAYYA:— Bill ద్వారా రావలసిన సవరణలను rules ద్వారా తీసుకొనివచ్చి circumvent చేయడం సభహక్కులకు భంగపరచడం అవుతుందని నేను Point of order ను raise చేస్తున్నాను. అందువల్ల దీనిమీద రూలింగుయిచ్చి తరువాత ఈ ప్రతిపాదనము వోటుకు పెట్టమని చెప్పుతున్నాను.

Mr. SPEAKER:— I rule your objection out of order.

The question is :

"That the following draft of the rule proposed to be made by the Governor of Andhra, in exercise of the powers conferred by Sub-section (1) of section 305 of the Madras District Municipalities Act, 1920 (Madras Act V of 1920), altering schedule IV to the said Act, be approved.

DRAFT RULE.

In the said schedule:

(1) after rule 8, the following rule shall be inserted, namely:—

"8-A. (1) Notwithstanding anything contained in rule 8, valuation officers shall be appointed by the State Government in the case of any municipality notified by the State Government. The valuation officers shall exercise the powers, discharge the duties and perform the functions of the executive authority under the rules in so far as they relate to the revision of the assessment books under rule 8. On the issue of such a notification, for the term "executive authority" wherever it occurs in these rules in so far as they relate to such revision and the hearing of revision petitions filed in connection therewith, the term "valuation officer" shall be deemed to have been substituted.

(2) (a) The State Government shall appoint the valuation officers and sanction to them such establishment as the State Government may deem necessary, for the purpose of enabling the said officers to carry out their duties.

(b) The State Government shall pay out of the Consolidated Fund of the State, the salaries, allowances, leave allowances, cost of training, pension and contributions, if any, towards the provident fund of the valuation officers and of their establishment.

(c) The State Government shall recover from the municipal council concerned the whole or such proportion of—

(i) the salary and allowances paid to the valuation officers and to their establishment and such contribution towards the leave allowances, pension and provident fund of the valuation officers and of their establishment ; and

(ii) the cost of training the valuation officers and their establishment;

as the State Government may, by general or special order, determine.

(3) The executive authority shall, subject to the provisions of rule 27, maintain the assessment books relating to the property tax in accordance with the valuations fixed by the valuation officer.

(4) The executive authority shall, when so requested by the valuation officers, make available to the valuation officers, such staff as may be necessary for the exercise of the powers, discharge of the duties and performance of the functions of the valuation officers.

(5) The State Government shall regulate the classification, methods of recruitment, conditions of service, pay and allowances and discipline and conduct of the valuation officers and the members of their establishment, and to lay down a special course of training for the valuation officers".

(2) in rule 43, in sub-rule (1), after clause (o), the following shall be inserted namely :—

"(oo) payment of such contribution as may be fixed by the State Government towards the salary, allowances, leave allowances, cost of training, pension and contributions, if any, towards the provident fund of the valuation officers and of their establishment".

The motion was carried.

IV ANDHRA ASSEMBLY RULES (AS APPROVED BY THE RULES COMMITTEE).

The Hon. Dr. B. GOPALA REDDI:—Mr. Speaker, Sir, I beg to move that—

"That the rules for regulating the procedure and conduct of business of the Andhra Legislative Assembly under Article 208 (1) of the Constitution as approved by the Rules Committee be taken into consideration."

కొంతకాలం క్రిందట అధ్యక్షులైనటువంటి తమరు Rules Committee ని appoint చేసినారు. ఆ కమిటీవారు వాల్తేరులోను, కర్నూలులోను కూర్చొని మన కేంద్రపార్లమెంటులో ఏరూల్సుఉన్నవో, మద్రాసు, యితర అసెంబ్లీలలో ఏరూల్సు ఉన్నాయో సమగ్రంగా పరిశీలించి ఏకగ్రీవంగా ఈ రూల్సును తయారుచేసినారు. ఈరూల్సు అమలులోనికి వచ్చినతరువాత పాత రూల్సు-మద్రాసులో ఉన్నటువంటిరూల్సు—రద్దయిపోతాయి. దీంట్లోచేసినటువంటి ముఖ్యమైన మార్పులు ఇవి. Business Advisory Committee అనేటటువంటి దానిని యికముందు Speaker గారు అన్నిపార్టీలవారితో సంప్రదించి నామినేటు చేస్తారు. Business Advisory Committee వారే యిక్కడ జరగవలసినటువంటి

కార్యక్రమం అంతా జరిపించడానికి, Budget వగైరాలు ఎన్నిదినాలు చర్చ జరగవలె, డిమాండ్సు యేమిజరుగవలె అనేటటువంటి విషయాలన్నీ తయారు చేసి ఆ మాదిరిగానే కార్యక్రమం జరిపిస్తూ ఉంటారు. అది యింతకుముందు informal గా జరుగుతూ వచ్చింది. కాని యికముందు ఈ రూల్సు ప్రకారంగా Business Advisory Committee ఒకటి ఉంటుంది. దాని ప్రకారంగా పని అంతా జరుగుతుంది. ప్రశ్నలను సభ్యులు పంపించినప్పుడు వాటికి యిన్నిదినముల లోపల ప్రభుత్వంవారు జవాబు చెప్పవలయుననుమాట యింతవరకూ లేదు. ఇప్పుడు క్రొత్తగా యీ రూల్సు ప్రకారం 30 దినములలోపల questions కుజవాబులు చెప్పితీరవలె, డిపార్టుమెంటువారు యిక్కడకు పంపించవలె అనునటువంటివి యీరూల్సులో, పెట్టుతున్నారు. దానివల్ల గౌరవనీయ సభ్యుల యొక్క ప్రశ్నలకు త్వరలోనే జవాబు రావడానికి ఆస్కారం ఉంటుంది. ప్రత్యేకమైనటువంటి ప్రాముఖ్యముగల ఒక విషయం యేదైనా జరుగుతుంది అనుకోండి. Opposition Members దానిని చర్చకు తీసుకొని రావాలంటే, ఇప్పుడు ఒక adjournment motion పెట్టి చర్చకు తీసుకొని రావడానికి ప్రయత్నం చేస్తున్నారు. Adjournment motion అనేది ప్రభుత్వంమీద censure క్రింద వస్తున్నది. నిందలేకుండా ఒక పెద్ద విషయాన్ని చర్చించడానికి ఇప్పుడు ఒక క్రొత్త rule ను provide చేస్తున్నారు. అందువల్ల యికముందు పెద్దవిషయం యేమన్నా ఉన్నప్పుడు Speaker గారి అనుమతితో, ముందుగా వారికిచెప్పి ఆసమస్యను చర్చకు తీసుకురావడానికిగానీ, Minister దానిమీద statement చేయడానికి గానీ ఆస్కారం ఉంటుంది. Select Committee వగైరాలన్నిటికిన్ని Chairman ను యింతకుముందు ప్రభుత్వంవారు ఎన్నుకుంటూవచ్చేవారు. ఇకముందు అట్లాకాకుండా స్పీకరుగారే ఈ nominate చేస్తారు. రూల్సులో, మొత్తంమీద చూస్తే, ఈ సభకు, సభాధ్యక్షులైన Speaker గారికి అధికారాలు ఎక్కువచేసినారు. ఇంతకుముందు ఉన్నటువంటి అధికారం కన్నా Speaker గారి అధికారం ఈ రూల్సువల్ల ఎక్కువ అవుచున్నది. దానితోబాటు సభయొక్క అధికారాలుగూడా ఎక్కువ అగుచున్నవి. "Delegation of Legislative power", "rule making powers" కూడా పరిశీలన చేయుడానికి ఇకముందు ఒక కమిటీ రాబోవుచున్నది. తరువాత ఈ Rules ప్రకారం Estimates Committee గూడా విధాయకంగా ఉండవలెను అనిచెప్పుతున్నారు. ఇంతకుముందు మనకు Estimates Committee లేదు. Public Accounts Committee మాత్రమే ఉండేది. అది ఖర్చుఅంతా అయిపోయిన తర్వాత మూడు, నాలుగు పండ్లకు దానిని పరిశీలనచేస్తూ ఉంటుంది. అట్లాకాకుండా ఒక Budget pass అవుతూఉండగానే Budget ప్రకారం Government వారు ఖర్చుపెట్టుతున్నారా లేదా ? ఏ ఉద్దేశంతో ద్రవ్యాన్ని Budget లో provide చేసినారో ఆ ఉద్దేశం ప్రకారం సక్రమంగా ఖర్చు అవుతూ ఉన్నదా ? అనేదానిని పరిశీలన చెయ్యడానికి, ఏమైనా దుబారా ఖర్చులు జరుగుతుంటే తగ్గించడానికి, సలహాలు చెప్పడానికి పనికివచ్చేటట్టుగా ఒక Estimates Committee ఈ రూల్సు ప్రకారంగా రావాల్సినటువంటి అవుసరం ఉంది. ఈ Estimates Committee కి, ఈ Public Accounts Committee కి, సంబంధించిన పనులను Legislature Secretariat ద్వారా చేస్తారు. ఈ రకంగా

ఈ సభ యొక్క, సభాధ్యక్షుల యొక్క, అధికారాలు ఎక్కువచేస్తూ సక్రమంగా business అంతా జరగడానికి పనికి వచ్చేటటువంటి ఈ రూల్సును రూల్సు కమిటీ సభ్యులు అందరుఏకగ్రీవంగా ఒప్పుకున్నారు. ఈ Rules Committee లో ఉన్నటువంటి మెంబర్ల పేర్లు అన్నీ ఇందులో ఉన్నాయి. మొదట్లో దీంట్లో మన Speaker గారే ఒక మెంబరుగా ఉండినారు. తర్వాత నేను, సంజీవరెడ్డిగారు, కళా వెంకట్రావుగారు, కల్లూరి సుబ్బారావుగారు, అమ్మన్నరాజాగారు, నల్లపాటి వెంకట్రామయ్యగారు, పార్థసారధిగారు, కాసుబ్రహ్మానందరెడ్డిగారు, M. R. అప్పారావుగారు, పిడతల రంగారెడ్డిగారు, లక్ష్మణదాసుగారు, పుచ్చలపల్లి సుందరయ్యగారు, పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు, గజపతిరాజుగారు, రామకృష్ణరాజుగారు, వావిలాల గోపాలకృష్ణయ్యగారు, అన్నివర్గముల యొక్క ప్రతినిధులు గూడా ఉండి ఏకగ్రీవముగ తయారు చేసినటువంటి ఈరూల్సును మీరందరూకూడా ఆమోదించవలయునని నేను కోరుచున్నాను.

Mr. SPEAKER :—Motion moved :—

"That the rules for regulating the procedure and conduct of business of the Andhra Legislative Assembly under Article 208(1) of the Constitution as approved by the Rules Committee be taken into consideration."

Sri VAVILALA GOPALAKRISHNAYYA:— అధ్యక్షా, 201 వ రూల్ తరువాత 201-A నుంచి 201-H వరకు కొన్ని నిబంధనలు చేర్చవలెననే నా సవరణను ప్రతిపాదిస్తున్నాను.

"COMMITTEE ON GOVERNMENT ASSURANCES.

201 A. FUNCTIONS OF THE COMMITTEE :—Subject to the provisions of these rules, a Committee on Government Assurances may be constituted to scrutinise the assurances, promises and undertakings given by the Ministers from time to time, on the floor of the House and to report on–

(a) the extent to which such assurances have been implemented; and

(b) where implemented, whether such implementation has taken place within the minimum time necessary for the purpose.

201 B. CONSTITUTION OF THE COMMITTEE : (1) The Committee shall consist of not more than seven members who shall be nominated by the Speaker.

(2) The term of office of the members of the Committee shall be one year.

(3) The Speaker may, if he thinks fit, discharge a member from the Committee, if such member is absent from three conse-

qutive meetings thereof, without the permission of the Chairman of the Committee.

201 C. CHAIRMAN OF THE COMMITTEE : (1)The Chairman of the Committee shall be nominated by the Speaker.

(2) If the Chairman of the Committee is absent from any meeting, the Committee shall choose another member to act as Chairman of the Committee for that meeting.

201 D. QUORUM : In order to constitute a meeting of the Committee the quorum shall be three.

201 E. CHAIRMAN'S CASTING VOTE : In the case of an equality of votes on any matter, the Chairman shall have a second or casting vote.

201 F. REPORT BY THE COMMITTEE : The Committee shall make a report to the House at least once in six months.

201 G. PRESENTATION OF THE REPORT : The Report of the Committee shall be presented to the House either by the Chairman or, on his behalf by any other member of the Committee.

201. H. PROCEDURE TO BE FOLLOWED : Except as aforesaid, the Committee shall follow the same procedure as a Select Committee of the Assembly."

The amendment was duly seconded.

The Hon. Dr. B. GOPALA REDDI:— తెలుగులో ఏమంటారు దీనిని-వాగ్దానాల కమిటీ అంటారా?

Sri VAVILALA GOPALA KRISHNAYYA:— హామీల కమిటీ అంటారు.

The Hon. Dr. B. GOPALA REDDI:— ఈవిషయంపై సెలక్టు కమిటీలో చాలా దీర్ఘంగా చర్చ జరిగింది. అందరుకలసి ఇదిలేకుండా ఉంచేసే బాగుంటుందని ఉద్దేశపడినట్లు మేము అనుకున్నాను.

Mr. SPEAKER:— The main motion as well as the amendment are now before the House for discussion. The matter was discussed at great length an the Committee stage. If the Hon. Minister agrees to the amendment there need not be much discussion.

Sri VAVILALA GOPALAKRISHNAYYA:— అధ్యక్షా, దీనిని ఉపపాదిస్తూ ముఖ్యమంత్రిగారు చెప్పినదానితో నేను ఏకీభవిస్తున్నాను. Assurances Committee విషయంలోనే అభిప్రాయ భేదంవచ్చింది. అక్కడే మళ్ళీ శాసనసభలో ప్రతిపాదిస్తాను అని విన్నవించి యున్నాను.

శాసనసభలో అనేక విషయాలు వస్తుంటాయి. ప్రతిదానిమీద ఏదో ఆలోచిస్తున్నాము; తప్పకుండా చేస్తాము; సెక్షనుకు పంపించాము, జవాబు నెలలోగా వస్తుంది అని చెబుతుంటారు. Administration లో ఉండే ఇబ్బందులవలన కొంత time పట్టవచ్చును. దానిని మళ్ళీ ఆలోచించే machinery లేకుండా ఉండడంవల్ల ఇవన్నీ కాగితంలో మాత్రమే ఉంటాయి. పనులు కావచ్చును; కాకపోవచ్చును; అయినా ఆలోచిస్తున్నాం; చేయబోతున్నాము—ఇటువంటి పదజాలం చాలా అసందర్భంగా కనిపించడమే కాకుండా ప్రయోజనం శూన్యంగా కనిపిస్తుంది. వాగ్దానాలు చేస్తే దానికి విలువ ఉండాలి. లోక్ సభలోను, ఇండియాలోని అన్ని శాసనసభలలోను Assurances Committees ఉన్నాయి. మనం ఒక్కరమే వదిలిపెట్టాం అన్నమాట. మద్రాసు ఎసంబ్లీవారు కూడా తమరూల్సు మార్చుకొని Assurances Committee వేసుకుందుకు accept చేశారు. ప్రధానమైన ఉద్దేశం ఒకటే. ఆలోచిస్తాము అంటే assurance అవుతుందా—ఎల్లా అయితే assurance అవుతుంది అనేదానిమీద లోక్ సభ Assurances Committee వారు కొన్ని నిర్ణయాలు చేశారు.

The Hon. Dr. B. GOPALA REDDI :—ఏమాట చెబితే దానిలోనికి రాదో చెప్పండి.

Sri VAVILALA GOPALAKRISHNAYYA:—Positive గా ఇది assurance అవుతుంది అని చెబితే బాగుంటుంది. శాసనసభలో జరిగిన చర్చను తీసుకుని ఏఏహామీలు ఇచ్చారో వాటినితీసుకుని క్రోడీకరణచేసి గవర్నమెంటుకు పంపుతుంది Assurances Committee. దేనిని గురించి ఆలోచించారో, దేనిని ఏరకంగా చేయబోతున్నారో తెలుసుకుంటారు. కొన్ని ఆలోచనలే లేకుండా ఊరికే పోతుంటాయి. శేషాద్రిగారి ప్రశ్నకు ఇందాక సమాధానం చెబుతూ స్త్రీలకళాశాల విషయంలో డబ్బు ఎంతవస్తుంది అనేదాని పై ఆలోచిస్తాము అన్నారు. డబ్బువచ్చినప్పుడు ఆలోచన చేస్తాము అనేదానికన్న ఉపయోగంగా చెబితే బాగుండేది. ఇది assurance కాకపోతే గోపాలరెడ్డిగారికి బాధలేక పోవచ్చును. మేము తప్పకుండా ఆలోచిస్తాము; ఇదిచేస్తాము; 15 రోజులులోగా జవాబువస్తుంది—ఇవన్నీ అసెంబ్లీప్రొసీడింగ్సులో ఉండిపోతాయితప్ప దీనినిగురించి ఆలోచన చేసే machinery లేకుండా ఉన్నది. చేసిన వాగ్దానాలన్నింటిని జ్ఞాపకం ఉంచుకోవడం అసంభవం అవుతుంది. అందుచేత వీటన్నింటినిAssurances Committee వారు క్రోడీకరణచేస్తే బాగుంటుంది.

Mr. SPEAKER :—I am asking you, who will record the assurances and who will collate them. The assurances will be coming from Government in the course of answers and statements. How to collate them, put them together and place them before the Assurances Committee ?

Sri VAVILALA GOPALAKRISHNAYYA :—Assurances Committee కి proceedings పంపుతారు. ఉపన్యాసాలన్నీ కమిటీకిపంపుతారు.

Mr. SPEAKER :—వాళ్ళు ఇచ్చిన assurances ను record చేయడంఎట్లా?

Sri P. SUNDARAYYA :— వీటన్నింటిని అసెంబ్లీ Secretariat collate చేయవలసి ఉంటుంది. శాసనసభ, సభ్యులహక్కులను కాపాడవలసింది

స్పీకరు, ఆయన తరఫున పనిచేసే అసెంబ్లీ Secretariat. ఆ Secretariat కు ఈ విషయంలో కావాలంటే హక్కు ఇవ్వవచ్చును. అసలు దీనిని అంగీకరించడానికి తయారైతే machinery గురించి work out చేయడం కష్టంకాదు. ఇతరశాసన సభలలో work out చేస్తున్నారు. Speaker's Secretariat చేయవలసిన ప్రధాన కార్యం అది.

Sri VAVILALA GOPALAKRISHNAYYA :— శాసనసభలో పనిచేస్తే, ఎవరు చేయాలనే దానికి machinery వెంటనే ఏర్పడుతుంది. సంకల్పం అంటూ కలిగితే machinery వెంటనే ఏర్పడుతుంది, సుందరయ్యగారు clarify చేశారు. లోక్‌సభలో Assurances Committee వారు ఏపదాలు assurance అవుతాయో నిర్వచనం చెప్పారు. రూల్సుకమిటీకి, ముఖ్యమంత్రిగారికి నేను చూపించాను. ఇవిచాలా ప్రమాదంగా ఉన్నాయి ; ఇన్ని assurances మామీద పడితే ఒప్పుకుంటామా అన్నారు. అయితే assurances ఇచ్చేటప్పుడే జాగ్రత్తగా ఇవ్వాలి, దీనిని తప్పకుండా ఉంచాలని, ప్రభుత్వం దీనికి అంగీకరించాలని కోరుతున్నాను. దీనివల్లవచ్చే నష్టంఏమీలేదు; అప్పుడే చెప్పాం ; దీనికి జవాబుదారీ అక్కరలేదు; గాలికి అప్పుడే పోయాయి—అనేఅభిప్రాయంతో చెప్పే assurances అయితే ఇబ్బందికాని assurances చిత్తశుద్ధితో ఇచ్చేటపుడు చిక్కులేదు, వారు కూడా చిత్తశుద్ధితోనే చెబుతున్నారని నాఉద్దేశం. అయినప్పటికి వారికి జ్ఞాపకం ఉండక పోవచ్చును. వారికి జ్ఞాపకం చేయడానికి ఈ Assurances Committee ఉపయోగిస్తుంది. దీనిని మంత్రివర్గంవారు అంగీకరించాలని కోరుతున్నాను.

Sri G. YELLAMANDA REDDI:— అధ్యక్షా, వావిలాలవారి సవరణను మంత్రివర్గంవారు అంగీకరిస్తారని అనుకుంటున్నాను. బడ్జెటుచర్చలలో, ఇతర చర్చలలోను తమ నియోజకవర్గాలను గురించి సభ్యులు అనేకవిషయాలు చెబుతారు. ప్రభుత్వం జవాబు చెబుతూ ఆలోచిస్తాము, చేస్తాము అని చెప్పుతుంటారు. ఇవన్నీ రికార్డులలో ఉండడమే తప్ప వీటిని పరిశీలించడం తక్కువగా ఉంటుంది. విశ్వనాథంగారు మంత్రిగా ఉంటూ ఈవిషయాలన్నీ డిపార్టుమెంటు వారిచే పరిశీలన చేయించి ఆయా నియోజకవర్గ సభ్యులకు జవాబులు పంపుతాము అన్నారు. ఆచరణలో మాత్రం అది జరగలేదు. సభ్యులు తీసుకొని వచ్చిన ప్రశ్నలకు మంత్రులు అప్పుడప్పుడు సమాధానం చెబుతారు. ఆచరణలో ప్రభుత్వయంత్రాంగం వాగ్దానాలను ఎలా అమలు జరుపుతున్నారనే విషయాన్ని check up చేయడానికి ఇది ఉపయోగపడుతుంది. దీనివల్ల ప్రభుత్వానికి వచ్చే ఇబ్బంది ఏమీఉండదు. తప్పని సరిగా ఈ కమిటీలో కూడా ప్రభుత్వపార్టీవారే majority గా ఉంటారు. అసెంబ్లీ proceedings లో ఇచ్చేవాగ్దానాలు సక్రమంగా అమలుజరుగుతున్నాయో లేదో executive కు ఒక check up గా వినియోగ పడుతుంది ఈ కమిటీ. పార్లమెంటులో కూడా ఇటువంటిది ఉన్నది కాబట్టి ప్రభుత్వం ఈ విషయం అంగీకరిస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

Sri P. SUNDARAYYA :—అధ్యక్షా, రూల్సుకమిటీలో ఈ రిపోర్టుకు సంబంధించినంతవరకు ఏకాభిప్రాయానికే వచ్చాము. Assurances Committee విషయంలో మాత్రం చాలా చర్చజరిగింది. ప్రభుత్వంవారు అంగీకరించడానికి తయారుగాలేరు ఆరోజున. గత 20, 30 సంవత్సరములుగా బ్రిటిషు సామ్రాజ్యవాదులు తయారు చేసిన రూల్సుకన్న ఇవి మెరుగ్గా ఉన్నాయి ; పార్లమెంటరీ

సాంప్రదాయాలు ప్రకారం ఉన్నాయి కాబట్టి Assurances Committee విషయమై తర్కవితర్కాలు చేసుకుంటూ రూల్సు ఆలస్యం చేసేదానికన్న దానిని ఏకగ్రీవంగా అంగీకరిస్తే బాగుంటుందని అంగీకరించడం జరిగింది. ఈ రోజున సవరణ వచ్చినప్పుడు దృక్పథాన్ని స్పష్టం చేయవలసి ఉంటుంది. ప్రభుత్వానికి మరొకసారి appeal చేయవలసి ఉంటుంది. ఇప్పుడు నేను ప్రతిపక్షం తరఫున మాట్లాడుతున్నాను. మాకు కలిగేభావం ఏమిటంటే మేము ఇక్కడ ఏమిమాట్లాడినా నిరుపయోగం. కొన్ని సమస్యలు తీసుకొనివస్తే ఆలోచిస్తాము అంటారు మంత్రులు. వెంటనే ఒకనిర్ణయానికి రాలేరు. ముందుముందు నిర్ణయానికి వస్తారనిఅనుకుంటాం. రెండు మూడునెలలు ఆలోచించిన తరువాత అయినా ఏమిచేశారనే సంగతి—సంవత్సరం నుంచి చూస్తున్నాము—ఏ ఒక్క శాసనసభ్యునికి తెలియదు. Grants సందర్భంలో కోతలు ఇచ్చినప్పుడు cut motions ఇచ్చినపుడు డిపార్టుమెంటుకు సంబంధించి information మంత్రులకు ఇస్తారు, శాసనసభలో మనం చర్చించడానికి అవకాశం ఉంటుంది. తరువాత ఏమిచర్యతీసుకున్నారనే సంగతి ఏ శాసనసభ్యునికి తెలియదు. కొన్నిసమస్యలు గురించి చెబుతుంటే "కమిటీవేస్తాము, ఆలోచిస్తాము, చర్యతీసుకుంటాము" అని చెబుతుంటారు. చర్యతీసుకున్నప్పుడు ఏమిచర్యతీసు కొన్నారు ? తీసుకొనకపోతే కారణాలు ఏమిటి ? ఏమి ఇబ్బందులున్నాయి ? ఇవేవీ సభ్యులకు తెలియడంలేదు. శాసనసభ అంటే ఇష్టంవచ్చిన వాళ్లు ఇష్టంవచ్చిన విధంగా వాగడం, ప్రభుత్వంవారు వినడం, మాదారిమాది మీ ఇష్టంవచ్చినట్లు మాట్లాడుకొండి అన్నట్లు ప్రవర్తించడం జరుగుతోంది.

మంత్రిగారిని assurance అంటే అర్థము ఏమిటని అడుగుతున్నాను. చేస్తాము అంటే assurance అవుతుందా? ఆలోచిస్తాము అంటే assurance అవుతుందా? చూద్దాము అంటే assurance అవుతుందా? వింటాము అంటే assurance అవుతుందా? ఇవన్నీ ఏఉద్దేశ్యంతో అంటున్నారంటే మర్యాదకోసము మాముందు చెప్పేదానికోసం తప్ప వేరే ఉద్దేశ్యం ఏమీ కనిపించదు. ఇవన్నీ చెప్పటం మాత్రమేనని, ఏమీచేయదలచుకోలేదు అని మంత్రిగారి ఉద్దేశ్యం అయినట్లయితే మీకు మెజారిటీ ఉన్నది, ఎన్ని కమిటీలు వేసినా నిరుపయోగమే అవుతుంది. ఈ విధంగా చేస్తే శాసనసభలో జరుగుతున్న చర్చలువల్ల ప్రయోజనము ఏమిటని మంత్రిగారిని అడుగుతున్నాను. మీకు చేస్తాము, చూస్తాము, ఆలోచిస్తాము, వింటాము అనే పదజాలం అంతా అలవాటు అయితే వాటిని వెంటనే తొలగించుకొంటే బాగుంటుంది. ఈ పదజాలాన్నంతటిని మాని, మీరు చేయదలచుకున్నది, చేయదలచుకోనిది స్పష్టంగా చెపితే మాకు అర్థం అవుతుంది. ఈ పదజాలాన్నంతటిని ఉపయోగించి మాకు సమాధానము చెబితే సరిపోదుగదా? ఎప్పటికైనా ఆపని చేయాల్సి ఉంటుందిగదా? కాబట్టి మీరు ఆలోచిస్తాము అని ఒక పర్యాయము చెప్పిన తరువాత, దానికి 3 నెలలో, 4 నెలలో time తీసుకొని ఫలాన రోజున ఆలోచిస్తాము, ఈరకంగా చేస్తాం, ఈరకంగా చేయదలచుకోలేదు అని నిర్ధారణగా చెప్పాల్సి ఉంటుంది. అట్లా కానట్లైతే ఈ శాసనసభ నిరుపయోగము అవుతుంది. అటువంటి పరిస్థితులలో సభ్యులు అంతాకూడా శాసనసభలో చెబితే మంత్రిగారు వినిపించుకోరు కాబట్టి, ఇంటివద్దకుపోయి చెబితేబాగుంటుందని, అప్పుడు వారికి తోచిన రీతిగా చేయవచ్చుననీ అనుకుంటారు. సర్వాధికారాలువారికి ఉన్నాయి కాబట్టి ఇంటివద్దకు పోవలసిన అగత్యం ఏర్పడుతున్నది. అధ్యక్షా, నేను ఈ శాసనసభలమీద ఏదో అభాండము వేద్దామనే ఉద్దేశ్యంలో ఇవన్నీ

చెప్పడంలేదు. శాసనసభలలో మంత్రులు కూర్చొనకుండా ఇండ్లకు పోవడమువల్ల మేమందరము కూడా విషయములు వారితో చెప్పుకొనేందుకు వారి ఇండ్లకు పోవలసివస్తున్నది. అట్లా పోవడమువల్ల సభలో కోరం లేకుండా పోవడం కూడా తటస్థిస్తున్నది. దానికి ఏమీ ఆశ్చర్యము లేదు. ప్రజలతరఫున ఏదైనా మాట్లాడి, అవసరమును చెప్పుకుందామనే దృష్టితోనే మేమంతా ఈ శాసనసభకు వచ్చినాము, మంత్రులు లేకపోతే శాసనసభలో మేము మాట్లాడి ఏమీ లాభం లేదు. అందువల్ల మంత్రుల ఇండ్లకుపోయే గత్యంతరంకూడా కలుగుతున్నది. పూర్వం బ్రిటీషువారి హయాములో ఉద్యోగస్థుల దగ్గరకు అసలు ఎవరినీ రానిచ్చే వారుకారు. ఇప్పుడు మన ప్రభుత్వంలో మంత్రుల దగ్గరకు ఇష్టమువచ్చినట్లు పోవలసివస్తున్నది.

The Hon. Dr. B. GOPALA REDDI :—రాకుండా ఉండండి.

Sri P. SUNDARAYYA :— రాకుండా ఉండడము అనేది మీ శక్తి సామర్థ్యాలపైననే ఆధారపడి ఉన్నది. మాశక్తి సామర్థ్యాలకు ఏమీ సంబంధం లేదు. మీరు అసెంబ్లీలో సభ్యులు మాట్లాడినదానికి తగిన గౌరవము ఇచ్చి విని పనిచేయకలిగితే మీఇండ్లకు ఎవరినీ రానీయకపోయినా మాకేమీ అభ్యంతరములేదు, అట్లాకాకుండా మీరు, శాసనసభ్యులు సభలో మాట్లాడినదానికి, చూస్తాం, ఆలోచిస్తాం, అని సమాధానాలు చెబుతూ, ఇంటివద్దకువచ్చి petitions ఇస్తే వాటిని ఆలోచించి చర్యతీసుకోవడం చేసినట్లయితే ఆ పద్ధతి నిజముగా శాసనసభయొక్క గౌరవాన్ని కాపాడడముకాదు. ప్రజాస్వామికాన్ని అమలు జరపకుండా పోయే గతి పట్టుతున్నది.

ఈ Assurances Committee లను ఏరకంగా వేయడము అనేదికాదు. మీరు శాసనసభ్యుల మాటలకు తగిన గౌరవము ఇచ్చి, మనదేశములో ఇదివరకు ఉన్న బ్రిటీషు సాంప్రదాయములను తీసివేసి నూతన సాంప్రదాయములను అవలంబించాల్సి ఉంటుంది. అట్లాలేనిచో ఈ శాసనసభలయొక్క గౌరవము పోతుంది. శాసనసభలమీద ప్రజలకుకూడా విశ్వాసం క్రమేణా పోయే పరిస్థితులు కూడా ఏర్పడుతాయి. అందుచేత మనము శాసనసభకు rules తయారు చేసుకునేటప్పుడు ఈ కమిటీలను ప్రభుత్వము గుర్తించి వాటిని తగినరీతిగా ఏర్పాటుచేయాల్సి ఉంటుంది. ఈ సందర్భములో Assurances Committee అవసరాన్ని తెలియజేస్తూ ఒక ఉదాహరణ చెబుతాను. గత పర్యాయము ఈ శాసనసభలో కర్నూలు పట్టణములో పోలీసుల హడావడి గురించి, వారి డాంబికత్వమును గురించి చెప్పాను. దానినిగురించి మీరు ఏమీ చర్య తీసుకోలేదు. గవర్నరుగాని, పెద్ద పోలీసు ఉద్యోగస్థుడుగాని, ఎవరు వచ్చినప్పటికీ రోడ్లమీదబండ్లుగాని, సైకిళ్ళుగాని ఏమీతిరగనీయకుండా అన్నీఒకమూల ఆపుతారు. ఆ ఆఫీసర్లు పోయిన తరువాత వీటిని వదులుతారు. ఇదిఒక ఆచారము అయిపోయింది. ఇటువంటి ఉదాహరణలు చాలా ఉన్నాయి. ఒక్కొక్క పర్యాయం శాసన సభ్యుల కార్లుగాని, స్పీకరు కారుగాని ఏమైనాసరే ఆపుతారు. శాసనసభ్యులకి ఇటువంటిగౌరవము జరుగుతున్నప్పుడు, ప్రజలకు ఇంకెంత గౌరవము జరుగు తుందో చెప్పనవసరంలేదు. అందుచేత ఈశాసనసభ్యుల యొక్క హక్కులనుకాపాడుకోవడానికి ముఖ్యంగాఈ Assurances Committee అవసరంఅని చెబుతున్నాను.

The Hon. Dr. B. GOPALA REDDI—అధ్యక్షా, ఈవిషయమై చాలా తీవ్రమైన చర్చ Rules Committee లో కూడా జరిగినది. ఈరోజున మరల గోపాలకృష్ణయ్యగారు, ఎల్లమందారెడ్డిగారు, సుందరయ్యగారు కూడా విపులంగాచెప్పారు. సభాగౌరవము సరిగా జరగడములేదని, హక్కులు సంరక్షింపబడటము లేదని వారియొక్క ఉద్దేశ్యము అయిఉన్నది. అది న్యాయమైనటువంటి ఉద్దేశ్యముకాదు. ఇక్కడ మంత్రులు బాధ్యతారహితంగా ఉంటారని, ప్రజలకు మేళ్ళు సరిగా చేకూర్చడంలేదని అనటం పొరపాటు. ఉన్నకాలం అంతా ప్రజలకు సేవచేయాలనే ఉద్దేశంతోనే ఇక్కడకు వచ్చాము కాని వేరేదృష్టి ఏమీ లేదు. కొన్ని కొన్ని విషయాలలో ప్రభుత్వానికి చాలా ఇబ్బందులు ఉంటాయి. అవి ధనలోపంవల్ల కావచ్చును, లేక ఎన్నాళ్ళనుంచో అనుభవములో ఉన్నసాంప్రదాయముల వల్ల కావచ్చును, వాటినన్నింటినీ ఒక్కసారిగా మార్చి నూతన పద్ధతులు తీసుకురావడం సాధ్యంకాకపోవచ్చును. శ్రేయస్కరంగా కనిపించినప్పటికి, అందులో సాధకబాధకాలు చాలా ఉంటాయి. అనుభవజ్ఞులైనవారిని అనేకమందిని సంప్రదించవలసి ఉంటుంది. ఇవన్నీ చేసినప్పటికి అది సాధ్యము కాకుండా కూడా పోవచ్చును.

చూస్తాం, చేస్తాం, ఆలోచిస్తాం అని పలుమారులు మంత్రులు అంటారనే విషయంకూడా ఒకటి చెప్పారు. ఒకవిషయములో మంత్రులు వాగ్దానముచేసినారు. అదిచేశారా? అంటారు. 3, 4 వారములలో దానికి సమాధానం చెప్పాలంటే అది సాధ్యంకాకుండా కూడా పోవచ్చును. క్రొత్తపద్ధతులు పార్లమెంటులోనూ, మద్రాసు అసెంబ్లీలోను ప్రవేశపెట్టారు. వారు ఎట్లా అనుభవం గడిస్తారో మనం తెలుసుకొని తరువాత మనంకూడా వాటిని అమలు జరుపుకోవచ్చును. అవి సక్రమంగా పనిచేస్తే ఎక్కువపని చురుగ్గా జరగడానికి వీలుంటుంది. అది ప్రమాదమైనవిషయము అని నేను చెప్పడంలేదు. కేవలం కమిటీలను వేసి ఆ కమిటీల యొక్కసూచనతో మాకేమీనిమిత్తంలేదు అనేమాదిరిగా మెంబర్లు feel కాకూడదని నా ఉద్దేశ్యము. నేను ఆంథోనిరెడ్డిగారికి ఒక విషయంలో 'చూస్తాను' అని చెప్పినాను అనుకోండి. ఆంథోనిరెడ్డిగారు దానిని pursue చేయాలని నాఉద్దేశ్యం. పదేపదే దానినిగురించి ప్రశ్నలు వేయడము, లేకపోతే డిమాండువచ్చినపుడు తిరిగి కోరడం చేయాలి. ఆమాదిరిగా ఆయన శ్రద్ధగా దానియందు అభిరుచి చూపించాలని నా ఉద్దేశ్యం.

ఇప్పుడు ఒక కమిటీని వేసినట్లయితే "ఈపనిఅంతా కమిటీది. నాకు దీనితో పనిలేదు. కమిటీవారు యేదో ఒక consolidated report పంపిస్తారు." అని సభ్యులు అనుకోవడం జరుగుతున్నది. ఈకమిటీవారు 3 నెలలకో, 4 నెలలకో ఒకసారి సమావేశమవుతారు. అప్పుడుమంత్రిగారు ఏదోసమాధానం చెపుతారు. దానిని చదువుకున్నవారు సంతృప్తిపడడం, లేకపోతే యేదో జరిగిపోతోంది అనేటటువంటి భావం రాకుండా, **The whole Houses** ఒక **Committee** అనే భావంతో వుండాలనే నాఉద్దేశ్యం. **Assurance Committee** అంటే **"That the whole House be constituted into an Assurances Committee"**. కాబట్టి "దానిని గురించి ఏమయింది" అని 2, 3 నెలలకుఒకసారి **pursue** చేయడం, లేకపోతే, **D.O. letters** వ్రాయడం, కోతతీర్మానం పెట్టడం చేయాలి. యిదేమాదిరిగా అందరూ జాగరూకతతో వుండవలెను కాని, కేవలం తమ అధికారాలను ఒక కమిటీకి

యిచ్చి, ఈ పని "అంతా ఆకమిటీదే" మాకు నిమిత్తంలేదని ప్రమత్తతతో వుండడం నాకు యిష్టంలేదు. ఇప్పుడు ఈ committee లేకపోయినప్పటికీ "that the whole House be constituted into an Assurances Committee; that every Member pursue the matter" అనే ఉద్దేశ్యంతోనే నేను దీనిని వ్యతిరేకించవలసి వచ్చినది. అందువల్ల సుందరయ్య గారు యింత నిరాశాభావాన్ని ఎందుకు ప్రకటిస్తున్నారో తెలియుటలేదు. వారు యేదైనా కోరినపుడు మేము "చూస్తున్నాము, ఆలోచిస్తున్నాము" అని చెప్పినపుడు దానిని pursue చేయవలసిన భారం ఆయన మీదవుంది. ఈభారాన్ని వారు యెందుకు తప్పించుకొనిపోవాలి? ఒక కమిటీ మీద మాత్రం యెందుకు వేయాలి? సభ్యులందరూ కూడా వారి కర్తవ్యాన్ని నిర్వర్తించుకొని, దానిని సంరక్షించుకొనుటకోసం అందరూ జాగ్రత్తగా వుండాలని కోరుతూ నేను సవరణను అంగీకరించలేకుండా పోతున్నందుకు చాలా విచారిస్తున్నాను.

Mr. SPEAKER :—The question is—"that after Rule 201 add the following :—

"COMMITTEE ON GOVERNMENT ASSURANCES.

201 A. FUNCTIONS OF THE COMMITTEE: Subject to the provisions of these rules; a Committee on Government Assurances may be constituted to scrutinise the assurances, promises and undertakings given by the Ministers from time to time, on the floor of the House and to report on

(a) the extent to which such assurances have been implemented ; and

(b) where implemented, whether such implementation has taken place within the minimum time necessary for the purpose.

201 B. COSTITUTION OF THE COMMITTEE: (1) The Committee shall consist of not more than seven members who shall be nominated by the Speaker.

(2) The term of office of the members of the Committee shall be one year.

(3) The Speaker may, if he thinks fit, discharge a member from the Committee, if such member is absent from three consequtive meetings thereof, without the permission of the Chairman of the Committee.

201 C. CHAIRMAN OF THE COMMITTEE: (1) The Chairman of the Committee shall be nominated by the Speaker.

(2) If the Chairman of the Committee is absent from any meeting, the Committee shall choose another member to act as Chairman of the Committee for that meeting.

201 D. QUORUM: In order to constitute a meeting of the Committee the quorum shall be three.

201 E. CHAIRMAN'S CASTING VOTE: In the case of an equality of votes on any matter, the Chairman shall have a second or casting vote.

201 F. REPORT BY THE COMMITTEE: The Committee shall make a report to the House at least once in six months.

201. G. PRESENTATION OF THE REPORT: The Report of the Committee shall be presented to the House either by the Chairman or, on his behalf by any other member of the Committee.

201. H. PROCEDURE TO BE FOLLOWED: Except as aforesaid, the Committee shall follow the same procedure as a Select Committee of the Assembly."

The amendment was lost.

Mr. SPEAKER: The question is:

"That the Rules for regulating the procedure and conduct of business of the Andhra Legislative Assembly under Article 208 (1) of the Constitution as approved by the Rules Committee be taken into consideration."

The motion was carried.

All the Rules were adopted unanimously.

The Hon. Dr. B. GOPALA REDDI:—Sir I move—

That under clause (1) of Article 208 of the Constitution, the Legislative Assembly of Andhra hereby makes the following rules of procedure and conduct of business in supersession of the rules made under clause (2) of Article 208 of the Constitution.

Mr. SPEAKER: The question before the House is—

That the preamble be adopted.

The motion was carried and the preamble was adopted.

The Hon. Dr. B. GOPALA REDDI: The Rules will come into force from 1st April next as the departments will have to be communicated. So I move that—

"The Rules do come into force from 1st April 1956."

Mr. SPEAKER: The question is:

"That the Rules come into force from 1st April 1956."

The motion was carried.

V. GOVERNMENT BILL.

THE ANDHRA OBJECTIONABLE PERFORMANCES PROHIBITION BILL, 1956.

The Hon. Sri N. SANJEEVA REDDI:—Sir, I beg to introduce the Andhra Objectionable Performances Prohibition Bill

1956 and move that the Bill be taken into consideration.

పాతకాలమునుంచి వున్న చట్టాన్ని యింకా ఎక్కువ ఉపయోగకరంగావుండేటట్లు, liberalగా వుండేటట్లుమార్పులనే ఉద్దేశ్యంతో ఇప్పుడు comprehensiveగా యీ బిల్లు తెస్తున్నాము. 1876 వ సం॥లో చేయబడిన యీచట్టం యిప్పటికి దాదాపు 80 సంవత్సరములుగా అమలులో ఉంది. ప్రస్తుతచట్టంలో కన్నా పూర్వపు చట్టంలో కఠినమైన క్లాజులున్నాయి. ఆకఠినతను కొంతవరకు తగ్గించి ఎవరికైనా యిబ్బందులు కల్గినపుడు యిబ్బందులుకలిగాయని అనుకున్నవాళ్ళు అప్పీలు చేసుకోడానికి అధికారం యీచట్టంలో కల్పించబడినది. దేశంలో మతానికి, కులాలకు సంబంధించిన నాటకాలు, బుర్రకథల వలన తగాదాలు పెరిగిపోతున్నాయి. మద్రాసులో యిటువంటి సంఘటనలు మనము చూచాము. రామాయణానికి ప్రత్యర్థంగా వ్రాసిన గీమాయణం మొదలైన నాటకాలువేసి దెబ్బలాడుకోడము మనం చూచాము. ఈమధ్య గుంటూరు జిల్లాలో యాదవులు, చేనేతవారు వారివారి కులాలను అపహాస్యంచుకొనేటట్లుగా నాటకాలు వేసుకోడంద్వారా తగాదాలు పెరిగిపోయి ఆకారణంగా ఒకఖూనీకూడా జరిగినట్లు మనకు తెలిసింది. అలాంటి objectionable performances, అంటే నాటకాలు వేయడంద్వారా యితర మతాలను, కులాలను కొందరు ఇబ్బందిపెడుతున్నారు. ఇంకొకవైపు రాజకీయంగాకూడా ఉద్రిక్త పరిస్థితులు యేర్పరచడానికి, లేదా చట్టసమ్మతమైన ప్రభుత్వాన్ని ఇంకోవిధంగా అవహేళనపాలు చేయడానికి ప్రదర్శనలు జరుగుతుండడం అటుండగా, మతానికి సంబంధించిన విషయాలుకూడా దీనిలోకి రావడంవల్ల వెంటనే ఈచట్టాన్ని తీసుకురావడం అవసరమని అనుకున్నాము. ఈచట్టాన్ని అమలులోకి తీసుకురావడం విషయంలో చట్టాన్ని ఇదివరకు కంటె మెరుగ్గాచేయాలనే నా ఉద్దేశ్యం. కాని దీనిని మరింత కాఠిన్యం చేయాలనికాదు. నాటకాలలో బుర్రకథలను చేర్చటానికి వీలులేదని మాకు Legal Department వారు తెలియచేసినందువల్ల నాటకాలే కాకుండా బుర్రకథలు కూడా చేర్చబడాలనే ఉద్దేశ్యంతో ఒకక్లాజు ఇందులో చేర్చబడింది. నాటకాలకన్న బుర్రకథలు ఎక్కువ attractive గా ప్రజాసమూహాన్ని చేర్చడం జరుగుతోంది కాబట్టి బుర్రకథలువదలిపెట్టి నాటకాలవిషయమే ఇందుచేర్చడంవల్ల ఈబిల్లుయొక్క ఆశయమే నిరర్థకమౌతుంది. బిల్లును శక్తివంతంగా, ఉపయోగకరంగా ఉండేటట్లు చేయాలంటే బుర్రకథలుకూడా చేర్చడం అవసరమనితలచి బుర్రకథలుకూడా చేర్చినాము. ఇందులో ఎక్కువ బాధలుకల్గించే sections ఏమీలేవని నాభావం. దీనిని అతిత్వరగా పూర్తిచేసి అన్నిపార్టీలవారు సంపూర్ణ సహకారంతో దీనిని త్వరగా చట్టంచేయడానికి తోడ్పడాలని నేను కోరుతున్నాను.

(At this stage Mr. Deputy Speaker occupied the Chair)

Mr. DEPUTY SPEAKER :—Motion moved—

"That the Andhra Objectionable Performances Prohibition Bill, 1956 be taken into consideration"

Sri P. SUNDARAYYA : Sir, I beg to move—

"That the Bill be circulated for eliciting public opinion till September end."

సెప్టెంబరు నెలాఖరుగాకా నేను యీబిల్లుపై ప్రజాభిప్రాయాన్ని సేకరించడానికి circulate చేయాలని సవరణ ప్రతిపాదించడం జరిగింది. ఈ బిల్లును మంత్రిగారు ప్రతిపాదిస్తూ ఇదివరకు వున్న చట్టాన్నిచాలామార్చి ప్రజానుకూలంగా చేసి తీవ్రనిర్భంధాలను అన్నింటినీకూడా చాలావరకు తొలగించి, చాల మెరుగు వన్నెలు దిద్ది తీసుకొని వస్తున్నాము, అందుచేత ఏకగ్రీవంగా అంగీకరించాలి అన్నారు. ఈ బిల్లులేకపోతే 1876 Act అమలులో వుంటుందని మంత్రిగారు చెప్పారు. కాని 1876 Act కన్నా ఇదిమెరుగ్గాలేదా అనే విషయం మనం చర్చించుకోవడం ఎంతవరకు ఉపయోగమో నాకేమీ అర్థంకావడములేదు. 1876లో ఉన్నది ఇంగ్లీషు ప్రభుత్వము. ఆబిల్లును వాళ్ళు తేవడానికి ప్రధానకారణమేదో వారేవ్రాశారు.

"The primary object of the Bill is to empower the Government to prohibit Matine plays which are scandalous, defamatory, seditious or obscene. The necessity for some such measure has been established by the recent performance in Calcutta of a scurrilous Bengali Drama to prevent which the existing law was found to be insufficient."

ఇది అప్పుడు చెప్పినటువంటి కారణము. Native అనేపదానికి సరైన అర్థము చెప్పాలంటే బానిసప్రజలు అని. Nativeఅంటే స్వదేశస్థులు, విదేశస్థులుఅని గాదు. ఎందుచేతనంటే స్వదేశస్థులు, విదేశస్థులు అనేమాట చాలా గౌరవ ప్రదమైనది. ఇది అంతా 1876 Act తో పోల్చారు కాబట్టి చెపుతున్నాను. దానికంటె మెరుగ్గా ఉంటే దాంతో పోల్చాల్సిన అవసరమేలేదు. ఈ Act ను పూర్తిగా రద్దుచేయకుండానే obscene drama లకు మాత్రమే మీరు confine చేసినట్లయితే నాకేమి అభ్యంతరంలేదు. ఏదో ఒకరకంగా ఉండాలన్నది వేరు. అందుచేతనే ఈసమస్య అంతా వస్తున్నది. 1876 Act ను కొంచెము మార్పు చేసి ఈనాటి పరిస్థితులకు అనుగుణంగా ప్రజాతంత్రంగా తీసుకొని వచ్చినట్లయితే బాగుండేది. అసలు ఈ Act ను బ్రిటిష్ సామ్రాజ్యవాదులు ఏ దురుద్దేశంతో తెచ్చారో శాసనసభా సభ్యులంతా గ్రహించినట్లయితే ఆ Act కన్న మెరుగ్గా చేస్తున్నామని చెప్పుకోవడం ప్రభుత్వానికి సరికాదు. ఇంకేదైన తీసుకువస్తే అర్థం ఉన్నది. అంతేగాని ఇప్పుడున్న Act కన్న మెరుగైన Act తీసుకొస్తున్నామని చెప్పుకోవడం సరైనదికాదని రుజువుచేసి దానికోసమే ముందు చదివియున్నాను. 1876 లో ఈ బిల్లును తెచ్చినపుడు బానిసదేశస్థులు వాళ్ళ నాటకాలువేసి ఆరోజు ఉన్నటువంటి ప్రభుత్వానికి వ్యతిరేకంగా, scandalous గా అంటే ఏమీ మర్యాదలేనిరీతిగా defamatory గా వాళ్ళకు అవమానకరంగా వాళ్ళమీద ద్వేషానీద కలిగించేటట్లు వాళ్ళను వేళాకోళముచేసేట్లుగా ప్రవర్తించేవారు. వాళ్ళకు అది అశ్లీలముకాదు. వాళ్ళకది అశ్లీలముగా ఉన్నట్లయితే మనదేశాన్ని ఆవిధంగా పీడించి ఉండేవాళ్ళు కారు. అందుచేత మనదేశంనుంచి పోవాలంటే అశ్లీలంగానే కనపడుతుంది. మీరు ఇంకా ఏవో అర్థాలు అశ్లీలం గురించి చెపుతున్నారు. ఏదో ఒక మర్యాదను గురించో, నీతిన్ని గురించైనా మరొకదానిని గురించిగాని చెప్పినట్లయితే నాకేమి అభ్యంతరంలేదు. Native కి అర్థం స్వదేశస్థులనో విదేశస్థులనో భాషాంతరీకరిస్తే ఈ Act కు వాళ్ళయొక్క ఉద్దేశ్యం ఏవిధంగాను సరిపోదు. అదేరీతిగా obscene కు అశ్లీలము అని చెప్పినంత మాత్రంచేత దానికి సరైనఅర్థం

29th February 1956] (Sri P. Sundarayya)

వస్తుందనుకోవడం పొరపాటు. ఇంగ్లీషువాళ్ళకు అశ్లీలము అయ్యేట్లయితే వాళ్లకు వ్యతిరేకంగా ఏమిచేసినా అశ్లీలమే అవుతుంది. ఈ ఉద్దేశ్యంతోనే ఈ చట్టాన్ని తీసుకురావడం జరిగింది. ఆరోజు వచ్చినటువంటి జాతీయోద్యమాన్ని, ప్రజాతంత్ర ఉద్యమాన్ని అణచివేసేదాని కొరకు ఇంగ్లీషు ప్రభుత్వమువారు అటువంటినిర్బంధ చట్టము తెచ్చి అందులో ప్రతిదాంట్లోను అశ్లీలము అనేపదాన్ని వాడుతూ వచ్చారు. రాజకీయంగా ప్రజాతంత్రఉద్యమాన్ని జాతీయోద్యమాన్ని అణచివేసేందుకు నిర్బంధవిధానాలను తెస్తూ దానిని సమర్థించుకొనేందుకు obscene అనేపదం కలిపి, మేము నీతి నియమాలను కాపాడే దానికోసం ఈ చట్టాలను తెస్తున్నాము గాని ప్రజాతంత్రాలను, ప్రజా ఉద్యమాలను నాశనం చేసేదానికోసం కాదని చెప్పుతున్నారు. మనం 1876 Act గురించి, ఇందులో కేవలం అశ్లీలం అనేపదం ఉన్నదని చెప్పి, ఇది ఏదో నీతినియమాలను కాపాడే మంచిబిల్లు అని ప్రధానంగా ఉద్దేశించి చేశారని అనుకోవడం న్యాయం కాదు. 1876 లో ప్రజాతంత్ర ఉద్యమాన్ని జాతీయోద్యమాన్ని అణచివేసేదానికోసం తెచ్చినటువంటి ఈ చట్టాన్ని, మనం స్వాతంత్ర్యం సంపాదించి 10 ఏండ్లు అయినప్పటికి దీనిని statule book నుంచి తీసివేయకుండా ఉండడమే పొరపాటు. అట్లా తీసివేసి ఇంకో బిల్లు తెచ్చినట్లయితే సంతోషించే వాళ్ళము. బలపరచే వాళ్ళము. కేవలం అశ్లీలానికి సంబంధించిన నాటకాలను మాత్రమే నిషేధిస్తూ ఏదైనా చట్టము తెస్తే సంపూర్ణంగా బలపరచే వాళ్లము. ఇట్లా కాకుండా ఇంకోరీతిగా ప్రజాతంత్ర ఉద్యమాలన్నిటిని కూడా అణచివేసే దాని కొరకు ఈ బిల్లుద్వారా చాలా విస్తృతమైన అధికారం తీసుకొంటున్నది ఈ ప్రభుత్వమనే చెప్పాల్సి ఉంటుంది. అందుచేత ఈ బిల్లును పూర్తిగా వ్యతిరేకించక తప్పదు. ఈ ప్రధానమైన clause లన్నిటిని తెచ్చేటప్పుడు మంత్రిగారు ఒక విషయం చెప్పారు. తమిళనాడులో రాధా నాటక బృందం వారు రామాయణాన్ని గీమాయణంచేసి, రాముని, సీతను గురించి ఉన్న ఉన్నతాశయాన్ని, ఆదర్శాన్ని మనప్రజలకు తెలియచేస్తున్న దానినంతా తలక్రిందులుచేసి ఒకరకంగా అపహాస్యం చేస్తూ, నీతినియమాలకు భగ్నంగా దానిని చెడగొట్టబోతున్నారు అనిచెప్పారు. దానివల్ల కొంతఆందోళన, గందరగోళము జరిగింది. ప్రజాశాంతికి కూడా భగ్నంకలిగే చర్యలు జరిగాయి. అశ్లీలమైన నాటకాలను, నీతినియమాలకు పునాది అయినటువంటి వాటిని తొలగించేందుకు, పూనుకొన్న నాటకాలను అదుపులో పెట్టేందుకు, వాటివల్ల ప్రజాశాంతికి భంగం రాకుండా కాపాడే దానికోసం మేము ఈ బిల్లును తీసుకొని వస్తున్నాము అంటారు. కేవలం ఇదే ఉద్దేశ్యంతో అయితే ఈ బిల్లును ఇంకోరూపంలో తీసుకురావడానికి అవకాశం ఉన్నది. ఈ బిల్లులో objectionable performance అని చెప్పే సెక్షన్‌లో.

"(v) is deliberately intended to outrage the religious feelings of any class of the citizens of India by insulting, blaspheming or profaning the religion or the religious beliefs of that class; or

(vi) is grossly indecent, scurrilous or obscene or intended for blackmail." అనిఉన్నది.

ఈ రెండుతప్ప మిగిలినవన్నీ కూడా I. P. C. లో ఇంకోరూపంలో ఉన్నవి. Indian Penal Code లోని Section లో ఉన్నటువంటి wording అంతా కూడా ఇక్కడికి తీసుకురావడం జరిగింది. ఉపముఖ్యమంత్రిగారు చెప్పినట్లు, కేవలం మతాన్ని నిందిస్తూ మతోద్రేకాలను తెచ్చేటట్టువంటి నాటకాలనుగాని ప్రదర్శనాలను గాని నిషేధించాలి. కాని ఆవిధంగా చెయ్యటం లేదు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎలాంటి ఆందోళన జరిగినా వాటన్నిటిని అణచివేసే ఉద్దేశ్యంతోనే ఈ యొక్క బిల్లును తీసుకొని రావడం జరిగింది.

The Hon. Sri N. SANJEEVA REDDI:— ఆ ఉద్దేశ్యం ఒక్కటే అయ్యేట్లయితే amendment అక్కరలేదు. ఒక ఉద్దేశ్యంతో ఇవన్నీ చేర్చాను అని చెప్పాను. ప్రభుత్వానికి వ్యతిరేకంగా, చట్టాలకు వ్యతిరేకంగా ఎవరు ప్రవర్తించరాదని పూర్వమేఉంది. దానికి క్రొత్తచట్టం అవసరంలేదు.

Sri P. SUNDARAYYA:—మంత్రిగారు మాకుం డేటటువంటి అధికారాలు మాకు లేనట్లయితే మేము పరిపాలన సాగించలేము. మాకు ఇదివరకే బ్రిటీష్ ప్రభుత్వం ప్రధానం చేసిన చట్టం ఒకటి ఉన్నది, ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎలాంటి ఆందోళన, ఎలాంటి అసంతృప్తి రేకెత్తించేటటుపంటి ప్రదర్శనాలు, నాటకాలు జరగనివ్వకుండా అణచివేసి దాని కొరకు మాకు హక్కు కావాలి అని చెప్పారు. ఇవిగాక ఇంకా Preventive Detention చట్టము, లేక Criminal Procedure Code లో 107, 109, 110 సెక్షనలు ఉన్నవి. 144 సెక్షన్, 151 వ సెక్షన్సకూడ ఉన్నవి. ఈ సెక్షన్‌లన్నీచాలనట్లు, "నాటకాలకు సంబంధించినవి, ప్రచారాందోళనకు సంబంధించినవి కూడా మేము మొగ్గలోనే త్రుంచివేయాల్సి ఉంటుంది, ఈరకంగా మేము బందోబస్తు చేసుకుంటే తప్పితే ప్రజాతంత్ర, ప్రజాస్వామిక ప్రభుత్వం నాలుగు కాళ్లమీదనడిచే స్థితిలోలేము. ఇదివరకే బ్రిటీష్ ప్రభుత్వంవారు ఒకచట్టం చేసిపెట్టారు, కాబట్టి ఆ చట్టంలో ఉన్నటువంటి అధికారాలు మేము ఎందుకు వదలుకోవలసి ఉంటుంది, దానిని కూడా మేము ఇక్కడపెట్టుకొనే ఉద్దేశ్యంతోనే చేర్చామని" చెప్పినట్లయితే, అదే వారి అభిప్రాయమైతే దానిని మేము వ్యతిరేకిస్తున్నామని చెప్పాల్సి ఉంటుంది.

అందుచేత ఈ బిల్లుయొక్క ఉద్దేశము ఫలానిదని ఉన్నదున్నట్లుగా స్పష్టంగా చెప్పండి. 'మాకు వ్యతిరేకంగా ఆందోళన చేసేటటువంటి నాటకాలుగాని, ఉద్యమాలుగాని, ప్రదర్శనలుగాని మా ఇష్టము వచ్చినప్పుడు మేము అణచివేయడానికి, మాకు శక్తులు ఇంక ఎక్కువగా ఉండడం అవసరం, మాకు ఇంకా ఎక్కువ కవచాలు ఉండడం అవసరము, ఇంకా ఎక్కువ ఆయుధాలు ఉండడం అవసరం, అందులో 10 ఆయుధాలు ఉంటే, ఆ పది ఆయుధాలు ఉపయోగించలేని పరిస్థితులలో ఉన్నప్పటికిని ఎందుకైనాగాని మా పది ఆయుధాలు కూడ ఉంచుకోవడం మంచిదని' చెప్పండి. ఆ రకంగా రావడం మంచిదిగాని, ఎవరో రామాయణాన్ని తిట్టేస్తున్నారని, లేకపోతే ఎవరో అసభ్యంగా, అశ్లీలంగా మాట్లాడు

తున్నారని లేకపోతే, ఒకమతానికి ఇంకొక మతానికి దెబ్బలాట పెడుతున్నారని, కనుక వాటిని అణచివేయడానికిగాను ఈబిల్లు మాకు అవసరమనేటటువంటి డొంకతిరుగుడు విధానము మాత్రము అనుసరించవలసిన అవసరములేదు. ప్రతి పక్షము వాళ్ళ పార్టీ బలపడుతూఉంటే, వాళ్ల ఉద్యమాలు పెరుగుతూఉంటే, వాళ్లు క్రొత్తమార్గాలు అనుసరించి ఈరోజు ప్రజాజీవితంలోని కుళ్లును కడుగుతూ ఉంటే, వాటిని ప్రభుత్వానికి వ్యతిరేకంగా ద్వేషాన్ని రెచ్చగొట్టే దానిక్రింద చూపించి, వాటిని అణచివేయడానికి ఈ చట్టాలు కావలసియుంటుందనే విషయాన్ని కప్పిపెట్టకుండానే, ఉన్నది ఉన్నట్లుగా బహిరంగంగా వస్తేమంచిదిగాని ఈ మతసంరక్షకుల యొక్క ముసుగును, లేకపోతే నీతినియమాల సంరక్షణ యొక్క ముసుగును, అశ్లీలాన్ని, అసభ్యత్వాన్ని తొలగించేటటువంటి ముసుగును వేసుకోనక్కరలేదు, ఉన్నది ఉన్నట్లుగానే వస్తేనే చాలామంచిదని, నేను చెప్పవలసి వస్తున్నది.

మొదట ఈ definitions బట్టి చూచినప్పుడు కూడాను, కేవలం ప్రతిపక్షాలను, ప్రజాతంత్ర ఉద్యమాన్ని అణచివేయడానికి ఈబిల్లు తీసుకురావడం అనేది తప్పితే ఇంకొకటి కన్పడలేదు. తరువాత దీనిలో ఇంకొక సంగతికూడా ఉన్నది. "Any performance which is likely to incite" అని ఉన్నది. అసలు మామూలుగా న్యాయసూత్రం ప్రకారం, అంటే బ్రిటీష్ న్యాయసూత్రము కాదు, బ్రిటీష్‌వాళ్ళు తాని దేశాలకు పరిమితము చేసినటువంటి న్యాయసూత్రాలు కాదు. England లో ప్రజాతంత్రము, ప్రజాస్వామికము దాదాపు ఏడు వందల సంవత్సరములను, ఏ Magna charta కాలమునుంచినో అమలు జరుపుతున్నారు అంటూ వచ్చారు. కాని వాళ్ల దేశంలో వాళ్ల చట్టాలు ఈ రకంగా ఉన్నవా అని అడుగుతున్నాను. మొట్టమొదట మనము జాతీయ ఉద్యమంలో పాల్గొంటూ ఉన్నప్పుడు, 124 section గాని, 151 section గురించిగాని, లేక Criminal Procedure Code లోని 107, 108, 109 sections గురించిగాని చెప్పినప్పుడు, "it is likely to incite, tend to disaffection" అనేటటువంటి పదాలు న్యాయసూత్రాలకు విరుద్ధమని అనేకమంది న్యాయవాదులు చెప్పుతూవచ్చారు. ఒకరు ఒక తప్పు చేసినప్పుడు, దాన్ని ఖండించవలసిందే, దానికి శిక్ష విధించవలసిందే. అంతేగాని తప్పుచేసేదానికి అవకాశాలు ఏవో రాబోతున్నాయనుకొని ముందే వాటికి ఈ విధముగా చట్టాలు చేయడమనేది చాలాతప్పు అని అనేకమంది వాదిస్తూ వచ్చారు.

The Hon. Sri N. SANJEEVA REDDI :— ఏదైనా ఒక act జరిగిన తరువాత, దాన్ని prevent చేయడం ఎంత కష్టమో ఆలోచించండి. ఉదాహరణకు, attempted murder కు కేసుపెట్టడానికి వీలులేదు. అంటే, చూస్తూ కూర్చొని, అదిజరిగిన తరువాత దాన్ని prevent చేయాలన్న మాట. ఏదైనా ప్రమాదము సంభవిస్తుందని తెలుస్తున్నప్పుడు పోవాలిగాని, అదిజరిగే వరకు కూర్చొని తరువాత పోతే ఏమి ప్రయోజనము? చట్టమేమో అప్పుడూ ఒకటే, ఇప్పుడు ఒకటే. పద్ధతులు మారవచ్చు, సిద్ధాంతాలు మారవచ్చు, ఆ చట్టమును ఉపయోగించే విధానాలు మారవచ్చు. కనుక "likely to occur" అన్నప్పుడు, ఆ విధంగా interfere కాకూడదు, ఆ act జరిగిన తరువాతనే interfere కావాలి అనడం మంచిది కాదనుకొంటాను.

Sri P. SUNDARAYYA :— అసలు ఈ విధంగా సర్వాధికారాలు ప్రభుత్వమే తీసుకొంటే, నిరంకుశ ప్రభుత్వానికి, ప్రజాప్రభుత్వానికి భేద మేవిధంగా చూపిస్తారు? నిరంకుశ ప్రభుత్వములో, తమకు ఏదితోచినాసరే దానియొక్క ప్రభావము ఈవిధంగా ఉంటుందని దానిపైన చర్యతీసుకొంటుదన్నమాట. High Court ఉండనే ఉన్నదని అంటున్నారు. అయితే High Court ఈ రంగము లోకి ఎప్పుడు వస్తుంది? ముందు ఈ ఊహించుకొన్న ప్రభుత్వము తనచర్య అంతా సాగించేసుకొన్న తరువాత High Courtకు వెళ్లితే, High Court ఉత్తరువు చెయ్యాలని అంటారా? నాటకాల సంగతి ఇక్కడ తెస్తున్నారు. ఏ విషయములోనైనాగాని కూనీజరిగిన తరువాత శిక్ష విధిస్తారుగాని ఏవో తగాదాలు ఏర్పడి కూనీలుగాని, ఉపద్రవములుగాని జరుగబోతాయనే ఊహించుకొని చేయడమా?

The Hon. Sri N. SANJEEVA REDDI :—Private వ్యవహారాలలో కూనీ అయ్యే విషయము కాదు నేను చెప్పడము. నాటకాలు వేయడం వల్ల, వాటినిగురించి తగాదాలు ఏర్పడి తలలు పగలుకొట్టుకొని రక్తపాతము అయితే, అటువంటి విషయాలను గురించి చెప్పుతున్నాను.

Sri P. SUNDARAYYA :— ఎక్కడైనా ఒక నాటకము జరితేగి, అక్కడ ఆ రకంగా కూనీ జరుగుతుందని కాదు. ఆ నాటకము ఎక్కడైనా ఇదివరకు జరిగి, అటువంటి ఘటన ఎక్కడైనా జరిగిందా అని చూడవలసి యుంటుంది. అటువంటిది జరిగితేనే; ఈనాటకానికి ఈప్రభావము ఉంటుందని చెప్పాలిగాని అట్లుగాకుండా, కేవలం ప్రభుత్వోద్యోగులు ఊహించినంత మాత్రంచేత అది గిట్టురాయి కానేకాదు అని ఇదివరకు మనము వాదించేవాళ్లము. దానికి సమాధానంగా బ్రిటిష్ ప్రభుత్వము, ఈ రోజున మన ఉపముఖ్యమంత్రిగారు ఏ విధంగా చెప్పుతూ ఉన్నారో ఆ విధంగానే, ఏదైనా జరిగేవరకు ఊరికే కూర్చుంటామా, జరుగకముందే చర్యతీసుకోవలసి యుంటుందని వాళ్లు ఆ విధంగా మొదలు పెడుతూ వచ్చారు. అందుచేత, కేవలం ఊహించుకొని "likely" అనుకొని చర్య తీసుకోవడం చాలా ప్రమాదకరమైనటువంటిది. ఇది నిరంకుశమైన అధికారాన్ని తీసుకోవడం తప్పితే ఇంకొకటికాదు అని తెలియజేయవలసి యుంటుంది. తరువాత గవర్నమెంటుకు ఈఅధికారమే కాదు, నాటకాన్ని నిషేధించడమే కాకుండా, అది notification చేయడము, దానిమీద objection ఉంటే High Courtకు వెళ్లడము, అంతవరకైన పరిమితమైనదా అంటేకాదు. 4వ సెక్షనులో ఏ నాటకము ఆడినా, ఏ ప్రదర్శనము చేసినా, మరేదిచేసినా, అది శాంతికి భంగకరమని కలెక్టరుకు తోచినట్లయితే రెండు నెలలవరకు నిషేధించడానికి అతనికి అధికారమున్నదని చెప్పారు. అయితే, 3వ సెక్షనులో, ప్రభుత్వము ఒక నాటకాన్నిగాని ప్రదర్శనాన్నిగాని నిషేధించాలంటే, ఆ నాటకాన్ని organise చేసినవారికిగాని, దాన్ని వ్రాసిన వారికి గాని, ఆడినవారికి గాని నోటీసు ఇచ్చి, వాళ్ళ explanation విన్న తరువాత దాన్ని నిషేధించవచ్చునని ఉన్నది. ఈ విధంగా మొదట ఒక క్లాజులో చెప్పి, తరువాత కలెక్టరు విషయము వచ్చేటప్పటికి, ఆయన ఎటువంటి సంజాయిషి వినిపించుకోవలసిన అవసరంలేదని, నోటీసు ఇవ్వవలసిన అవసరంలేదని, ఆయన తనకు ఏదితోస్తేదానిని నిషేధించడానికి హక్కుఉంటుంది అంటున్నారు. ఈ

విధంగా వీటిని నిషేధించేహక్కు అతనికి రెండునెలలవరకు ఉంటుందని అంటున్నారు. ఆ తరువాత మరిరెండు నెలలంటారు. ఆ తరువాత మరల ఇంకోరెండు నెలలని అంటారు. 144వ సెక్షను పొడిగించేరీతిగా ఇదికూడా ఉంటుంది. దీనికి కూడా High Court కు పోవచ్చును అని అంటున్నారు. నిజమే High Court కు పోయ్యే ఖర్చులన్నీ ప్రభుత్వమే పెట్టుకుంటుందా ? (Interruption).

ఇది ఎట్లున్నదంటే, నేనే నేరము అపాదిస్తాను, నేనే దానికి Judge గా కూర్చొంటాను, నేనే దానికి తీర్పుఇస్తాను అన్నట్లుగా ఉన్నది. ఇది ఈ రోజు ప్రజాతంత్ర ప్రభుత్వము చెప్పవలసినటువంటిదేనా అని అడుగుతున్నాను. కలెక్టరు ఒక ఆర్డరు pass చేస్తే, మీ ఆర్డరు తప్పుఅని అతనికి ఒక application పెట్టుకొంటే, ఆలోచించుకొంటాడు అంటే, ఆవిధంగా జరుగదు. తాను తప్పుచేసినప్పటికినీ, దాన్ని సమర్థించుకోవడమే సహజముగా జరుగుతుంది. కనుక దీనివల్ల ఏమీ లాభముండదు. అయితే High Court కు పోవచ్చునుకదా అంటున్నారు. కాని కలెక్టరు ఇష్టమువచ్చినట్లు నిషేధించవచ్చునని కూడ చెప్పుతున్నారు. కలెక్టరుకు యిష్టమువచ్చినప్పుడు దాన్నినిషేధించవచ్చు, యిష్టములేనప్పుడు దాన్ని ఉపసంహరించుకోవచ్చు. అంతేకాని, దీనికి ఒక సూత్రముగాని, మరొకపద్ధతిగాని యేమిలేదు.

ఇక్కడ యింకొక ప్రమాదకరమైన విషయము తీసుకొని రావడము జరుగుతున్నది. అదియేమిటంటే, యిందులో ఏదో ప్రభుత్వముమీద విద్వేషము కలిగించే విషయము ఉన్నదని, లేకపోతే వివిధవర్గాలమీద మతోద్రేకాలను రెచ్చగొట్టేటటువంటి అశ్లీలాలు ఉన్నవని, అవి నిషేధించటానికి ఆరంభించి, యిక్కడికి వచ్చేటప్పటికి శాంతికి భంగము కలిగించేటట్లుగా ఉంటేచాలు అనేకారణము చూపించి, నిషేధించటానికి proceed కావచ్చు. దానికోసము ఒకనాటకము వేసినంత మాత్రాన, నాటక ప్రదర్శనములు చేసినంతమాత్రాన శాంతికి భంగకరము కలుగుతుందనే కారణము ఉన్నదని చూపించి నిషేధించటానికి వీలుగా ఒక బ్రహ్మాండమైన క్లాజును యీబిల్లులో పెట్టి దానిద్వారా కలెక్టరుకు నిషేధించే అధికారము యిస్తున్నారు. ఇది ఎట్లాఉన్నదంటే యిదివరకు బ్రిటిషువారి హయాములో కలెక్టర్లకు ఎటువంటి నిరంకుశాధికారములు ఉంటూవచ్చినవో, యిప్పుడు కూడ అటువంటి నిరంకుశాధికారములు తిరిగి యివ్వటానికి తప్పితే, యింకొకటి కనబడటములేదు. శాంతికోసము యీనాటకాలు ప్రదర్శించకుండా ఆపుచేయటానికి కలెక్టర్లకు యీవిధమైన అధికారము యివ్వడము ఎంత పొరపాటో నేను చెబుతూనేవచ్చాను. ఈవిధమైన హక్కు-అధికారాలు చాలవని, యీప్రదర్శనలను ఆపుచేసిన ఉత్తరువులను దిక్కరించినట్లయితే, ఏమూడు నెలలో శిక్ష, యింకను, ఒకవెయ్యో, రెండువేలో జరిమానా, ఒక్కొక్కప్పుడు యీరెండూగూడ చేర్చియో, ప్రదర్శకులమీద విధించటానికి హక్కుగూడా యీబిల్లుద్వారా తీసుకుంటున్నారు. ఇవి చాలకుండాపోతే, ఏయిళ్లలోనైనా యీనాటకాలు వేసేవారు ఉన్నారనో, నాటకాలువేసేవారు ఎక్కడైనా ఉన్నారని అనుమానము కలిగినట్లయితే, అటువంటివారిమీదకూడ 8వ సెక్షనుక్రింద ఏ మేజస్ట్రేటు అయినా వెంటనే జారీచేయవచ్చు. పైగా పోలీసులు ప్రదర్శకుల యిళ్లలో రాత్రిళ్లుగాని పగలుగాని, ఎప్పుడుపడితే అప్పుడు జొరబడి, వారికి కావలసిన హంగామా అంతా చేయవచ్చు. ఇదిగాక యింకొక అధికారముకూడ

యిస్తున్నారు. నాటకము ప్రదర్శించకుండ ఆపుచేయవచ్చు, నాటకమును నిషేధించవచ్చు. అంతేకాని, పోలీసు బందోబస్తు ఉన్నప్పుడు, అంతటితో పోనీయకుండా ప్రదర్శకులలో ఎవరియింటిమీద పడితే వారియింటిమీదపడి, సోదాలు, అల్లర్లు చేయించవలసిన అవసరము ఏమివచ్చింది? వారంటు జారీచేస్తూ, యిళ్లు సోదాలు, అల్లర్లు చేయించవలసిన అవసరము యేమిటి? నాటకాలు నిషేధించవచ్చు, ప్రదర్శించకుండా చేయవచ్చుగాని, ఇళ్లలో జొరబడడము, అల్లర్లు, సోదాలు చేయడమునకు అవసరము ఎందుకువస్తుంది? బైటఎక్కడనూ నాటకము ప్రదర్శించకూడదు అన్నారు. ఇళ్లలో ఎక్కడో రహస్యముగా వేసుకోటానికి గూడ వీలులేదని అంటున్నారు. ఈ బిల్లు Public Performance Act క్రిందకు వస్తున్నప్పుడు, అటువంటి performances నిషేధించడానికి అధికారము తీసుకుంటున్నప్పుడు, రహస్యముగా యిళ్లలో rehearsals వేసుకోటానికి గూడ అడ్డుపెట్టుతూ, యిళ్లుసోదా చేయవలసిన అవసరము యేమిటో నాకు అర్థముకావడము లేదు. కాబట్టి యీ బిల్లు నిరంకుశాధికారాలను సూచిస్తున్నది తప్ప, అసలు యిటువంటి నాటకాలలో ఉన్న అశ్లీలాలు; అసభ్యాలు ఆపుజేయటానికిగాని, మతోద్రేకాలు రెచ్చగొట్టకుండా చర్యతీసుకోటానికిగాని, తీసికొనివచ్చిన బిల్లుగా కనబడలేదు. ఈ బిల్లు ప్రజోద్యమమును, ప్రజాతంత్ర ఉద్యమములను పెంపొందించటానికి ఉపయోగించే బిల్లుకాదు. ఈనాటకములు ప్రదర్శనాల కోసము ఉపయోగించినట్లయితే, వాటిని ప్రధానముగా నిషేధించటానికి, అసభ్యాలు, అశ్లీలాలు ఏవైనాఉంటే అవి అరికట్టటానికి, మతోద్రేకాలు రెచ్చగొట్టకుండా నిషేధించడానికి తెచ్చిన బిల్లుయిది. ఉదాహరణలు చెప్పాలంటే నాకు అనేక ఘట్టనలు తెలుసు. సభ్యులు కూడ అనేకము చెబుతారని అనుకుంటాను. "మాభూమి" అనేనాటకాన్ని యిదివరకు రాజాజీ హాలులో ప్రదర్శించినప్పుడు మనముఖ్యమంత్రి గోపాలరెడ్డిగారు, కళా వెంకట్రావుగారు, సంజీవరెడ్డిగారు అందరూగూడ చూచి, యిది చాలాబాగా ఉన్నది, ఇది వేయవలసిందే అనిగూడ చెప్పారు. అయితే అప్పుడు వారునిజముగానే దాన్నిపొగిడారు అనుకున్నాము. ఒకవేళ అది మర్యాదకోసము పొగిడారో, లేకపోతే తరువాత దాన్ని నిషేధించాలని పైకిపొగిడారో, తెలియలేదు. అప్పుడు మాత్రము అందరూ పొగిడారు. ఏవైనా అసభ్యాలు, అశ్లీలాలు, మతోద్రేకాలను రెచ్చగొట్టేవి ఆనాటకములో ఉంటే, అప్పుడే ఎందుకు చెప్పకూడదు? ఏవైనా ఉంటే, అవి అప్పుడే సవరించుకోవచ్చుగదా! తరువాత మరియేకారణము చేతనో గాని దానిని నిషేధించాలని అనటము సాగించారు. వారు మొదట్లో ఆనాటకాన్ని చూచి, తరువాత నిషేధించాలని పొగిడారో, మరి వారిఉద్దేశ్యము యేమిటో తెలియలేదు.

తరువాత ఆరోజున కళారూపాలను చూడటానికి వచ్చినవారు తెలుగురాని వారు, కళఅంటే యేమిటో అర్థము తెలియనివారు, ఎప్పుడూకూడ నాటకములు చూడనివారు, యిటువంటి ప్రదర్శనములు చూడనివారు, అందులో ఉన్నారని చెప్పవలసివస్తున్నది. అసలు నాటకాలు అంటే ఏమిటో, కళఅంటే యేమిటో అర్థముకాని యీ కలెక్టర్లకు యీ విధమైన అధికారాలు యిచ్చి, యిటువంటి నాటకాలు అన్నీ త్రోసిపేయటానికి, అవి ప్రదర్శించకుండా నిషేధించటానికి అధికారము యిప్పుడు యిస్తున్నారు. ఇటువంటి వారియొక్క అభిప్రా

యముమీద యీ నాటకాలను నిషేధించబోతున్నారు. (Interruption— కలెక్టరుగారు impartial Judge కాబట్టి.)

కలెక్టరు impartial Judge అంటారా? ఒక ప్రక్కన కలెక్టరు జిల్లా బోర్డుకు Special Officer అయినాడు, అది అయినాడు, యిది అయినాడు అని చెప్పుతూ, 99 పనులు ఆయనకు అప్పజెప్పుతూ, ఆయన యిన్నిపనులు చేయలేడు అనిచెబుతూన్నప్పుడు, మరొక ప్రక్కన యీ నాటకాలు చదువవలసి వుంటుంది గదా! ఇటువంటి నాటకప్రదర్శనాలు చూడవలసి ఉంటుందిగదా. ఆయనకు యిన్నిపనులు చేయటానికి టైము లేనప్పుడు, యిలాంటి నాటకాలను నిషేదించడము ఆయన తనబుద్ధికి తోస్తే, చేయాలి, లేకపోతే ఆయనకు నమ్మకమైన వారు ఎవరైనా చూచి చెబితే చేయాలి. ఆయన యీ నాటకాలను చూడకుండా నిషేధిస్తారన్నమాట. అంటే ఆయన చూడకుండా, చదువకుండా ఆయనకు వచ్చిన రిపోర్టును బట్టి, నాటకప్రదర్శకులకు అవకాశము యివ్వకుండా వీటిని నిషేధించేహక్కు తీసుకోవటము తప్ప మరేమికాదు. అందుచేత యీ బిల్లును ప్రజాభిప్రాయానికి పంపించి, నిజముగా ఈ నాటకాలలో అశ్లీలాలు, అసభ్యాలు, మతోద్రేకాలు రెచ్చగొట్టేవి ఉన్నవని ప్రజలు చెప్పినట్లైతే, అప్పుడు అటువంటివి తొలగించేటట్లుగా చేసుకోవచ్చు. దానికి మేము అభ్యంతరము చెప్పేదిలేదు.

ఇక పత్రికాప్రకటనలను control చేయటానికి ఒక కమిటీని ఏర్పాటుచేసినట్లుగా దీనికిగూడ ఒక కమిటీని వేయించండి. పత్రికలలో ప్రకటించగూడని వార్తలు ప్రకటించకుండా, అటువంటివి ప్రకటించినట్లైతే, అవి objectionable ప్రకటనలు అనిగాని, కాదు అనిగాని చెప్పటానికి, విచారణ చేయటానికి ఒక కమిటీని వేసినట్లు, వీటికిగూడ ప్రదర్శనలు చేసేముందు ఒక కమిటీని ఏర్పాటు చేసి, ఆ కమిటీవారి అభిప్రాయాన్ని ఆధారముగా చేసుకొని ప్రదర్శనలు జరిపించడము, జరిపించకపోవడము, చేయవచ్చు. అటువంటి విధముగా జరపటానికి బిల్లును తీసుకునివస్తే, సబబుగా వుంటుంది. అప్పుడు అది ప్రజాతంత్రమనిపించుకుంటుందిగాని, యిప్పుడు ప్రభుత్వము చేయదలచింది సరియైన పద్ధతికాదనే చెప్పాలి. ఇదివరకు ఎప్పుడో 1876వ సంవత్సరములో ఒక యాక్టుపుట్టింది. దానికన్న మెరుగైన యాక్టును తీసుకొని వచ్చాము అనిచెప్పడము, అదిసరియైన ప్రజాతంత్ర ప్రభుత్వము చెప్పవలసినదికాదు. ఈనాటక ప్రదర్శనాల సమస్యవచ్చినప్పుడు పత్రికల స్వాతంత్ర్యమును గురించిన సమస్యగూడ వస్తున్నది. పత్రికలలో ఈనాటకాలను ప్రకటించినంత మాత్రాన, ప్రదర్శించినంత మాత్రానగాదు. వేలకొద్ది, లక్షలకొద్ది సర్క్యులేషన్ ఉన్నపత్రికలలో ప్రకటించితే, అప్పుడు మాత్రము ప్రమాదమురాదా అంటే, వస్తుంది. అప్పుడు పత్రికలకుగూడ ఈ సూత్రాన్నే వర్తింపజేస్తున్నారాంటే, అదేమి కనబడదు. ఏవో Press Advisory Councils అని, Committees అని ఏర్పాటుచేయడము, పత్రికలలో ప్రకటించినప్పుడు, అవి శాంతికి భంగకరముగా ఉంటే, ఆపైన కోర్టులకు వెళ్ళినప్పుడు అవి శాంతికి భంగకరమేనని రుజువుచేసి, ఆ తరువాత వాటిని నిషేధించడము సంగతి వచ్చినప్పుడు, అది పత్రికా స్వాతంత్ర్యానికి భంగకరము అని చెప్పినప్పుడు యివి అన్నీ కళాస్వాతంత్ర్యాలు, నాటకస్వాతంత్ర్యాలు, వీటిని అరికట్టాలి అనే విధముగా మాట్లాడుతూఉంటే, యిదియేదో పాతకాలపు బ్రిటిషు సామ్రాజ్యములో

ఉన్న బిల్లును మరల పునరుద్ధరించడము తప్ప, మరేమి కాదు. ఈ విధముగా చేయ డము ప్రజాతంత్ర ప్రభుత్వానికి తగదు, అది ప్రజాప్రభుత్వము అనిపించుకోదని అంటున్నాను. పత్రికలకు ఏమి స్వాతంత్ర్యము యిస్తున్నారో అదే స్వాతం త్ర్యాన్ని నాటకాలు వ్రాసేవారికి, నాటకాలు ప్రదర్శించేవారికిగూడ ఇస్తున్నారు. అందులో అశ్లీలాలు అసభ్యాలు ఉన్నవని అనుకున్నప్పటికినీ, మతోద్రేకాలు రెచ్చి పోతాయి అనుకున్నప్పటికినీ అవి పత్రికలలోకి వచ్చేటప్పటికి తప్పేఅవుతుంది. కాబట్టి, పత్రికలలో అవి ప్రకటనకాకుండా చూడటానికి ఏ సూత్రాన్ని అయితే ఉపయోగిస్తున్నారో అదే సూత్రాన్ని యిక్కడ కూడ వర్తింపజేయాలి. పత్రికల దాకా వచ్చేటప్పటికి ఒకరకంగానూ, ప్రజలను విజ్ఞానవంతులను చేయటానికి వేసే నాటకాలను ప్రదర్శించవచ్చేటప్పటికి యింకొకరకముగాను చూడవలసిన అవస రము ఏమివచ్చింది ? ఇవికాకుండా సినీమాలు ఉంటున్నవి. సినీమాలలో ఎన్నో అసభ్యాలు ఉంటున్నవని నేనేకాదుచెప్పేది, అవిచూచినవారు చాలామంది చెబు తూనే ఉన్నారు. అందులో ముఖ్యంగా మన కాంగ్రెసునాయకులే చాలామంది చెబుతున్నారు. సినీమాల విషయములో అవి ప్రదర్శించేముందు Censor Board అని, కమిటీలని ఎన్నో వేశారు. ఆ కమిటీలు సినీమాలలో ఉన్న అసభ్యాలు ఎంత వరకు అరికట్టించగలుగుతున్నాయో మనకు తెలుసు. ఆసంగతి అటువేరేఉంచండి. ఆరకముగా కమిటీలు వేసి, ముందుగా వాటిని check up చేసి, దాని తరువాత చర్యతీసుకోవడము అనేది మనము అన్నిరంగాలలోను చూస్తూనే ఉన్నాము రాష్ట్రములో అన్నిచోట్లలోను సినీమాలలో కనబడే అసభ్యాలు లక్షలకొలది జను లకు చూపించవచ్చుకాని, ఏదో, ఎక్కడో ఒక గ్రామములో అయిదు వందలమందో, వెయ్యిమందోచూస్తే, అక్కడ మతోద్రేకాలు రెచ్చిపోయి అశాంతి కలుగు తుందట. లక్షలకొలది, కోట్లకొలది ప్రజలు సినీమాలలో ఉండే అసభ్యాలుచూస్తే, ఉద్రేకాలు రెచ్చిపోలేదుకాని, యీ నాటకాలు ఏకొద్దిమందోచూస్తే రెచ్చిపోతా యని అంటున్నారు. అయితే సినీమాల విషయములో చేయనిపని యిక్కడ ఎందుకు చేయవలసివచ్చింది ? సినీమాలు ఆపుజేయటానికి అధికారాలు కలెక్టరుకు యిస్తున్నారా ? అందులో సినీమాలు వ్రాసిన వారిని సమావేశపరచి, అందులో అశాంతికలుగుతుందనో కలుగదనో చెప్పటానికి వీలుకాకుండా చేస్తూ, కలెక్టరుకు యిష్టమువస్తే అశాంతికలుగదని, యిష్టములేకపోతే అశాంతి కలుగుతుందని లేకపోతే అందులో అసభ్యాలు, అశ్లీలాలు ఉన్నవి కాబట్టి దీనిని ఆపుజేయటానికి కలెక్టరుకు అధికారాలు యిస్తున్నారా?

Mr. DEPUTY SPEAKER :— శాంతికి భంగకరముగా ఉంటే, కలె క్టరులే వాటిని ఆపుజేస్తారు.

Sri P. SUNDARAYYA:— ఉపాధ్యక్షా, ఇది యింతవరకు నేను ఎక్క డనూ చూడలేదు. సినీమాలకు Advisory Committees అని, Censor Committees అని పెట్టారు.

Mr. DEPUTY SPEAKER:— సినీమాల విషయములో గూడ శాం తికి భంగకరముగా ఉంటే, అప్పుడు కలెక్టరు గూడ ఆపుజేస్తారు.

Sri P. SUNDARAYYA:— దురదృష్టవశాత్తు మన ప్రభుత్వోద్యోగ స్థులలో చాలామంది యింకా ఆపాత బ్రిటిషు సామ్రాజ్య తత్వాన్ని తలకెక్కిం

చుకుని యింకా అక్కడినుంచి దిగకుండా ఉన్నారు. ఇంకను రోజురోజు నిత్య జీవితములో దానిని ఉపయోగిస్తున్నారు. మనలో జాతీయ నాయకులు అనిపించు కున్నవారు, మహానాయకులు, వీరులు అనిపించుకున్నవారిని గురించికూడ వారు ఎంతో అపహాస్యాలు చేస్తూన్నారు. ఉదహారణకు బ్రిటిషు ఫిల్ములు, అమెరికా ఫిల్ములు మనదేశములోకి ఎన్నోదిగుమతి అవుతూంటే, అవి ఆపుజేయమని ఎంతో గందరగోళము చేసినను కలెక్టర్లు కదలలేదు. చివరకు వాటిమీద రాళ్ళువేసి కొట్టినదాకా, అవి నిషేధించలేదు. అప్పటివరకూ మనకలెక్టర్లు కదలలేదు. జోక్యము తీసుకున్నట్లు కన్పించలేదు. అంతేకాని యిటువంటి బిల్లులు ఏదో యిక్కడ ప్రతిపక్షమువైపున ఉన్నవారిని అణచటానికి, వారిమీద ఒంటికాలిమీద స్వారీచేయటానికి తప్పితే, మిగిలిన విషయాలలో జోక్యము పుచ్చుకోటానికి, కాద న్నట్లు కన్పిస్తున్నది. సినీమారంగానికి యిచ్చిన హక్కులు యీనాటక రంగానికి యివ్వకుండా, కలెక్టరుయొక్క దయ దాక్షిణ్యాలకు వదలిపెట్టేరకముగా యీ బిల్లును తీసుకొనిరావడను సబబుగాలేదు. ఇది ప్రతిపక్షమువారిని అణచటానికి తెచ్చిన బిల్లుగా కనబడుతున్నది తప్ప మరొకదానికి కాదని రుజువు అవుతున్నది.

ఇదిగాకుండా మన ఉపముఖ్యమంత్రిగారు యింకొక విషయము చెప్పారు. ఈనాటకాలు ప్రచారసాధనగా ఉపయోగపడుతున్నవని అన్నారు. నాటకము అంటే, బుర్రకథ, వీధిభాగవతము, హరికథ, పురాణకాలక్షేపము యివిఅన్నీ గూడ ఒకటే. బుర్రకథను పోలిన నాటకాలే లేవు. అంటే ప్రభుత్వానికి వారి లాయర్లే అదికాదని ఆవిధముగా అభిప్రాయము యివ్వవచ్చు. అంటే యీరోజులలో బుర్రకథలేనిది నాటకాలే లేవు. బుర్రకథ లేకపోతే నాటకాలే బాగాలేవని అంటున్నారు. అందుచేత యీ సలహా చెప్పినవారికి అసలు తెలుగులో ఎన్ని రూపాలు ఉన్నవో తెలుసునా అని అడగవలసి వస్తున్నది. వారికి యీకళ అనే దానికి సరియైన అర్థము తెలియదనే నేను గట్టిగాచెప్పగలను. అంటేవారికి యీ బుర్రకథ ఒకటే కన్పడింది కాబోలు. ఇప్పుడు ప్రభుత్వం యిచ్చిన జాబితాలో బుర్రకథ ఒకటే చేర్చారు. ప్రభుత్వము నిజంగా నిషేధించదలిస్తే, నేను ఆజాబితా అంతా చెబుతాను. నిజంగా కళారూపము అనే దానిక్రిందకు వచ్చేవన్నీ నిషేధించ దలస్తే, అందులో బుర్రకథ, పురాణ కాలక్షేపము, హరికథ, వీధిభాగవతము, ఎరుకల వేషము [Interruption: వారు వేసిన వేషాలన్నీ చెపుతున్నారు సుందరయ్యగారు.]

ఉపాధ్యక్షా, మేము నిజముగా యీవేషాలు అన్నీవేశాము. ఇంకా వేస్తాము. ప్రజలను విజ్ఞానవంతులను చేయటానికి యింకాదానికి కావలసినవి ఎన్నివేషాలుఉన్నవో అన్నికూడ వేయదలచాము. కళారూపమును పెంపొం దించటానికి, ప్రజలను విజ్ఞానవంతులను చేయటానికి ఏ వేషము అవసరము అని తోస్తే, ఆవేషము వేయటానికి సిద్ధముగానే ఉన్నాము. ఆ వేషాలవల్ల ఆంధ్రప్రజలందరు విజ్ఞానవంతు లవుతారు. అంతమాత్రము గౌరవము మా కమ్యూనిస్టు పార్టీకి యిస్తే, అదిచాలు. మాకేమి అభ్యంతరము లేదు. ఇప్పుడు కళను గురించి మాట్లాడేటప్పుడు, ఏదో ప్రతిపక్షులము అయిన మమ్ము లను చూచి అపహాస్యము చేస్తేకాదు. ప్రభుత్వము యీకళారూపాలు యేమిటో అన్నీ మరచిపోయి వారియొక్క రాజకీయ ప్రచారము కొరకు యిదివరకు

బ్రిటిషువారి ప్రభుత్వము క్రింద ఉన్నవారు, ఆనాడు రాజకీయాలలో పోరబడి, ఆ నాడు చేసే కళారూపములు చూచి హా!హా!హా! అంటేచాలదు. పూర్వము మనఆంధ్రు లకు యీ కళారూపములలో ఉండే చైతన్యము అంతా యీనాడు మరచిపోయి, వాటిని యిప్పుడు మూలకు నొక్కి వేయాలనే ఉద్దేశ్యము కనబడుతున్నది. మా పార్టీవారు ఆకళారూపాలను బైటికి తీసికొనివచ్చి వాటిని పునరుద్ధరించటానికి తలపెట్టి యున్నప్పుడు, ప్రభుత్వ పక్షమువారు ఆకళారూపాలకు వికృత రూప ములో నాటకాలు వేసి అర్థము, పర్థములేని బుర్రకథలుచెప్పి దేశములో అశాంతిని కలుగజేసి, ఉద్రేకాలు రెచ్చగొట్టింది మన కాంగ్రెసు నాయకులేగాని, కమ్యూనిస్టులు కాదని గట్టిగా చెప్పవలసి వస్తున్నది. (Interruption) మాకేమీ అభ్యంతరములేదు. ఆవేషాలు వేసినందుకూ, వెయ్యడానికి మేము చాలా గర్వపడుతున్నాం. బ్రిటిషు సామ్రాజ్యవాదుల పరిపాలనలో మనకు కళారూపాలను నాశనంచేస్తున్న రోజులలో, ప్రజాతంత్ర ఉద్యమాన్ని నిర్మిం చడానికి మాకు తోచిన విధంగా వాటిని ఉపయోగంలోకి తీసుకువచ్చాం. మమ్మల్ని అనుకరించి మీరుకూడా కళారూపాలను ఉపయోగించుకున్నారు. అందుకు మా అభ్యంతరం ఏమీలేదు. ఆ కళారూపాలను ఉపయోగించుకోడానికి సరిగా ఉండే లాగున చెయ్యండి. వాటిని ఉపయోగించుకోండి. దాంట్లో పోటీపడదాం, రండి. అంతేకాని ఈ కళారూపాలను ఉపయోగించ కూడదని కలక్టర్లకు సర్వాధి కారాలు ఇచ్చి, ఆ అధికారాలను దుర్వినియోగం చేయడానికి అవకాశంఇచ్చే ఈ చట్టాన్ని మాత్రం అంగీకరించడానికి వీలులేదు. దీనిని ప్రజాభిప్రాయం సేకరించడానికి circulate చెయ్యండి. భూసంస్కరణల బిల్లును విశాలాంధ్ర వస్తోం దని వాయిదా వేశామంటున్నారు. ఏదైనా కళాశాలపెట్టమన్నా, వైద్యసదు పాయంచేయమన్నా విశాలాంధ్రవస్తోందని అన్నీవాయిదా, వాయిదా, వాయిదా అని జరుపుతున్నారు. కాని ఇటువంటి నిర్బంధవిధానం అమలులో పెట్టేవిషయం వచ్చేసరికి విశాలాంధ్ర వచ్చేవరకూ ఆగకూడదా ? వాళ్లు, మనం అంతాకలిసి నప్పుడు ఇదిచాలా, ఇంతకంటే ఎక్కువ దారుణమైన నిర్బంధవిధానం ఉండాలా అనేదిఅప్పుడాలోచించుకోవచ్చుగా ? ఇది వెను వెంటనే చేయవలసిన అవసరం ఏమి వచ్చింది? అందుచేత ఇది సెప్టెంబరు వరకూ ప్రజాభిప్రాయం తెలుసుకో డానికి పంపాలని కోరుతున్నాం. ఆంధ్రరాష్ట్రంలో మళ్ళీ ఎన్నికలురావని ఉప ముఖ్యమంత్రిగారు గట్టిగా చెబుతున్నారు. వారి మెజారిటీ అట్లనే ఉంటుందిగదా. మాగోల వారుఎప్పుడూ వినిపించుకోరుగదా. వారిఇష్టంవచ్చినట్లు pass చేసుకోడా నికి అప్పుడూ అభ్యంతరం ఉండదు. ఈ బిల్లు తెలుగురూపం గెజటులో ఎప్పుడు ప్రక టించ బడిందో తెలియదు. కళావిషయంలో నిరంకుశ ఉద్యోగస్థులకు సర్వాధి కారాలూ ఇచ్చే ఈబిల్లు ఇంతతొందరపడి చేయనవసరంలేదు.

Mr. DEPUTY SPEAKER :— ఇప్పుడు రెండు సవరణలున్నాయి. ఇప్పుడు వాటిమీద సాధారణచర్చ జరుగుతుంది.

Sri N. SREENIVASARAO:— ఉపాధ్యక్షా! objectionable performances ను నిషేధించే ఈ బిల్లును గురించి ప్రభుత్వం ఇంత ఆలస్యంచేసినందుకు నేనుచాలా విచారాన్ని ప్రకటిస్తున్నాను. ఆంధ్రదేశంలో objectionable performances లో పాల్గొని objectionable performances చేసినందులకు కనీసం ఆరుసంవత్సరాలు జైలుకు వెళ్ళాను. నాతమ్ముణ్ణికూడా జైలుకు పంపాను.

ఏపరిస్థితులలో ఎవరికి objectionable గా ప్రదర్శనాలిచ్చారనే విషయం మనం పరిశోధన చేసినప్పుడు, ఆ నాడు బ్రిటిషు ప్రభుత్వానికి వ్యతిరేకంగా వేసిన ప్రదర్శనలలో ప్రతిమాటాకూడా objectionable గా, వారికి వ్యతిరేకంగా ఉండేది. అందుచేత వారు మాకు శిక్షలువేయడం జరిగింది. ఈ నాడు objectionable అనేటటువంటిది, ఏప్రభుత్వంమీద ఏరకంగా జరుగుతోందనే విషయాన్ని గురించి, Speaker గారు నాకు సరిపడ time ఇచ్చినట్లయితే, విపులంగా, తారీఖులతో, దస్తావేజులతోసహా, ఏయుద్ధం ఎందుకుజరిగెనో, ఏబుఱ్ఱకథ ఎందుకు జరిగెనో, ఏ వీధిభాగవతం ఎందుకుజరిగెనో, ఏ వెంగమ్మనాటకం ఎందుకుఆపబడెనో అన్నీ వివరిస్తాను. బుఱ్ఱకథలు బాగాఉన్నాయి. వాటిని ప్రాముఖ్యతకు తీసుకు వచ్చిన గౌరవం అంతా కమ్యూనిస్టుపార్టీకి చెందుతుందని మా మిత్రులు సుందరయ్యగారు చెప్పారు. ఆంధ్రదేశంలో ఈబుఱ్ఱకథలనేటటువంటివి దొడ్డారపు జంగాల కథలూ, బండారుగూడెపు నంబూరుదాసుళ్ళూ అంటే మాతంగులూ, తాతలూ తయారుచేసినటువంటి బుఱ్ఱకథలే. ఇవే ఆంధ్రదేశానికి ప్రాముఖ్యామైనవి తప్ప, ఇవి ఏరాజకీయపార్టీకి సంబంధించినవి కావని మాత్రం వారికి నేను మనవిచేస్తున్నాను. బుఱ్ఱకథలు ఆంధ్రదేశంలో బ్రహ్మాండంగా ప్రజలను సమీకరించే ఆయుధాలుగా ఉపయోగించవచ్చని 1939 సంవత్సరంలో నేను కాంగ్రెస్ బుఱ్ఱకథ చెప్పాను. నేను communist party వారి మిత్రుడుగా ఉన్నప్పుడు వారి platform మీదే కథలు చెప్పాను. ఆంధ్రదేశంలో ప్రభుత్వానికి దొరకకుండా 150 కథలు నేను చెప్పాను. ఐతే నన్నుమాత్రం వారు కళాకారుడుగా గుర్తించలేదు. ఎవరినో శ్రుతీ, మతీ లేనివారిని, యతీ గితీ లేనివారిని, గణం గుణం తెలియనివారిని, ఇదిపాటా, పల్లవా అని తెలియనివారినిమాత్రం అఖిలభారత cultural delegation లో పంపించారనుకోండి. ఆ గాథంతా వేరు. సుందరయ్యగారు ఏమంటున్నారంటే 'నాటకాలవల్ల దెబ్బలాటలు వస్తాయా', నాటకాలవల్ల కలహాలు వస్తాయా" అంటున్నారు. నేను వారికి చెప్పేదేమిటంటే "ఓమిత్రుడా! మీరు వెంగమ్మ అనేటటువంటి నాటకంలో సుందరయ్యావేషం వేసినప్పుడు, కేవలం ఆప్రదర్శనం ఏలూరులో జరిగినప్పుడు, దాన్నిపాడుచేయుటకు Communist party వారు వెళ్ళినప్పుడు తలలు పగులగొట్టుకోలేదా? ఆ తలలు పగులగొట్టుకున్న తర్వాతనే, C. I. D. report ల మీదనేగదా వెంగమ్మ నాటకాన్ని నిషేధించింది? అందుచేత కొన్నినాటకాలలో తలలు బ్రద్దలు కొట్టుకునే ఘట్టాలుంటాయి. ఒక చిన్న ఉదాహరణచెబుతాను. 1932 వ సంవత్సరంలో ఏలేరనే గ్రామంలో మాతంగులు వీధినాటకం వేసిన సందర్భంలో, యాదవ కులస్థుల వేషం వేశారు. ఆ వేషం వెయ్యడానికి వీలులేదని అక్కడున్న యాదవ కులస్తులులేచారు. కమ్మవారు డబ్బిచ్చి ఆనాటకం ఆడించారు. వారు, వీరు తలలు పగలగొట్టుకున్నారు. అది ఒక ఘటన. గుంటూరులో జరిగినది ఒక ఘటన. అంతేకాదు. ఏరకమైనటువంటి నాటకాలు మీరు తీసుకు వస్తున్నారు. రాజకీయ పక్షాలను అణచడం కోసమే ఈ బిల్లు తీసుకు వచ్చారని వారు చెబుతున్నారే! నేను కొన్ని విషయాలు మనవి చేస్తాను. "ఆర్థికమంత్రినే, Cripps అంతటివాడినే, గోపిక లోలుడన్, గురుదేవశిష్యుడను" అని Chief Minister గారి వేషం వేయించి వారు పాడించారు-ఏ మంత్రినైనా 'గోపికలోలుడను, గురుదేవ శిష్యుడను, ఆర్థికమంత్రిని'

అనివేషం వేయించి పాడించడం objectionable కానోకాదో, అది కళేమో, అదివిజ్ఞానమేమో అది progress ఏమో శ్రోతలంతా, సభ్యులంతా ఆలోచించాలని నేను మనవిచేస్తున్నాను. అదికకపేకాదు 'ఏమోయి నెహ్రూ! ఏమంటున్నావు! ప్రజాపాలనం విడేనోయి నెహ్రూ! హిట్లరు, టోజో, ముసోలినీలకు పట్టినగతి నీకెట్టుల తప్పదు! నీవర్గానికి మొదలే తప్పదు; పండిన నెహ్రూ పాపం బంతకు, కల్లును నెహ్రూ కపాలమోతం" అనిచెప్పిమీరు వ్రాయించిన పాటలున్నవే అవి ఉద్రేకం పురికొల్పేవవునో కాదో సభ్యులాలోచించాలి. జాతీయ పితని, ఈరోజున మీ ఆరాధ్యదేవతను, శాంతిపురుషుడని ఈవేళ మీరూ, మీ మిత్రులు అనుకునేవారు ఆరాధించి పొగడే నెహ్రూపండితుని 'హిట్లరు, టోజో, ముసోలినీలకుపట్టినగతి నీకెట్టుల తప్పదు నీవర్గానికి మొదలే తప్పదు; పండెను నెహ్రూ పాపం బంతయు, కల్లును నెహ్రూ కపాలమోతం" అని మీరువ్రాయించి పాడుతూయున్న పాటలు objectionable అంటారా, కాదంటారా? అవి 1887 సం॥లో బ్రిటిష్ గవర్నమెంటువారే పెట్టిందేనంటారా లేక అది పాతచట్టాన్ని అనుసరించి, క్రొత్త పరిస్థితులకు విరుద్ధంగామాట్లాడిన విషయం అంటారా అని ప్రశ్నిస్తున్నాను.

Mr. DEPUTY SPEAKER :— శ్రీనివాసరావుగారూ ! కొంచం నిదానంగా చెప్పండి, వ్రాసుకునేవారు సరిగా వ్రాసుకోవద్దా (Loud Laughter).

Sri N. SREENIVASA RAO :— ఇంకొకటి "ఓ ప్రక్క గోదావరి వరద లొచ్చి ప్రజలు చస్తూంటే, మీ నెహ్రూవచ్చాడా! వాడి బాబొచ్చాడా" అని వారు పాడినపాట golden words. మొన్న నాగేశ్వరరావుగారి ఎన్నికలలో నేను వెళ్ళినప్పుడు విన్నానండి. ఇది సాహిత్యం, ఇది సంగీతం, ఇది పదజాలం; ఆహా! వైజ్ఞానిక మహాపురుషుడని చెప్పి విదేశాలలో యాత్రచేసి వచ్చిన శ్రీరంగం శ్రీనివాసరావుగారు "త్రివర్ణరు, గవేదిని" అని గవర్నరు త్రివేదిని గురించి వ్రాసింది ఎరక్క వ్రాసిన పద్యమా ? ఇదీసాహిత్యమే! ఇది objectionable కాదు. ఒక మహా ఉత్తమపురుషుడైన గవర్నరును, అతనిపేరును తలక్రిందులుగా వ్రాసి విశాలాంధ్రలో, పెద్ద అక్షరాలతో, విశాలంగా ప్రకటించుకోవడం అదేమీ objectionable కాదేమో !

నేను మనవిచేసేదేమిటంటే, ఈనాటకాలనే దాంట్లో బుఱ్ఱకథలను చేర్చినందుకు నేను విచారపడుతూ, దీనిలో ఇంకా కొన్ని add చేయవలసిందని మనవి చేస్తున్నాను. మనఆంధ్రదేశంలో బుఱ్ఱకథలనేటటువంటివి రాయలసీమ ప్రాంతంలో, కృష్ణాజిల్లాప్రాంతంలో ఉన్నప్పటికిన్నీ, శ్రీకాకుళం, విశాఖపట్టణం జిల్లా ప్రాంతాలలో పిచ్చుకగుంటల కథ, పంబలకథ, జముకులకథ మొదలైనవి ఉన్నాయి. ఒక్కొక్క జముకులకథకు వేలాదిప్రజలు వస్తారు. మనవారు మహానుభావులున్నారు. జముకులకథ Drama కాదు, కాబట్టి తిట్టవలసిన ఉపోద్ఘాతం, గద్య, పద్యాలు మొత్తం అంతా కలిపి ఈ జముకుల కథలో కొడతారు. డ్రామా కాదు కాబట్టి నిషేధించడానికి వీలులేదు. జముకులకథ మనంచేరిస్తే పిచ్చుకగుంటల కథ, అదీచేరిస్తే గొల్లసుద్దులు, అదికాక పోతే తాంబురకథ, అదికాక పోతే బొమ్మలాట, ఏదోఒకరూపంలో తిట్టడమే ప్రధానంగా పెట్టుకున్నప్పుడు,

అవన్నీ చేర్చవలసిందే. పార్టీ policy ప్రచారం చేసుకోడానికి మీరుకావలసిన నాటకాలు వేసుకోండి, మాకు అభ్యంతరంలేదు.

జముకులకథ, అంతేకాదు గొల్లసుద్దులు, అది కాకపోతే సంబలకథ, అదికాకపోతే తోలుబొమ్మలాట, ఏదో ఒకరకముగా తిట్టడమే ప్రధానముగా పెట్టుకొని, ప్రభుత్వాన్ని అలాగే ఇష్టములేని వ్యక్తులను నిందించడానికి ఏర్పాటుచేసుకొనే దానికి సాధనములుగా ఎన్నో ఉన్నవి. వానిద్వారా పార్టీ పాలసీ, సిద్ధాంతాలు, ప్రణాళికలు ప్రచారము చేసుకొనేదానికి, వాటికి కావలసిన నాటకాలకు మాకు అభ్యంతరములేదు. మీరునమ్మిన సిద్ధాంత ప్రచారం బహుళ ప్రజలకు వెళ్ళడానికి Art is the weapon of the people అని Art ను మీరు ఉపయోగించుకొని కళారూపముతో లక్షలు, కోట్లను మీరు సమీకరించండి. యావత్తు భారతదేశాన్ని మీకళారూపంతో ఉద్రూతలూగించండి. మీరు అనుకొన్నదాన్ని ప్రచారం చెయ్యడానికి ఈ కళను ఉపయోగించుకొనండి. మాకు అభ్యంతరంలేదు. అంతేగాని ప్రకాశంగారిని ఆంధ్రకేసరి మహనీయుడని తణుకులో వేషం వేయించి, ముసలి కేసరిఅని, వృద్ధకేసరి అని, కళ్ళుపోయిన కేసరి అని పిచ్చి గంతులువేసి,దానిని కళారూపము అనడం కళకే చాలాకళంకమైన విషయము అని కళాకారుడనగునేను మనవిచేస్తున్నాను. అంతేకాదు ఒక బుర్రకథ చూస్తే 'ఓ భారతీయుడా, ఓ భారతీయుడా లేచి రావోయి, లేవోయి కాంగ్రెసు లోపలనుంచి, కొట్టులో Black Market, కొట్టుపై కాంగ్రెసు జండా, కొంగచేసిన జపము చాపలను మ్రింగుటకు దొంగవేషము పూనినాడోయి ఓభారతీయుడా!' ఏమి భారతీయుడు భారతీయుడని సంబోధిస్తున్నాడు ఈ భారతీయుడు. బ్రిటిషువారినితిట్టడమూ, ఝాన్సీరాణీని వర్ణించడమూ ఇది. ఈవిధముగా ఒక్కొక్క వ్యక్తిని గురించి స్థానికముగా ఎన్నికలలో మీరువేసిన విచిత్రవేషాలు, నాటకాలు, ఎన్నోఉన్నాయి. నిజమే మాసంజీవరెడ్డిగారుధైర్యంగాచెప్పేరు, కేవలము ఏవో మతసంఘాలకోసము రోషనారా, జయింతి జయపాలం ఉన్నవని, ఇప్పుడు అవి వారికి ప్రాముఖ్యముగా లేవు. నేడు తమ పార్టీ ప్రయోజనాలకోసము తమపార్టీ వైపు ఆకర్షించుకొనడానికి అమాయక ప్రజలను, తెలిసీ తెలియని ప్రజలను, గ్రామీణ ప్రజలను ఉద్రూతలూగించడానికి కేవలం సాధనంగా చేసుకోడాన్ని మాఫీచెయ్యడం నిరంకుశత్వం అని, ఏకాధిపత్యం అని, dictatorial అని ఆ పదజాలం అంతా ఉపయోగించినా కూడా అదికాదు. అందుచేత నేడు ఈ భారతదేశములో ఉన్నది సక్రమమైన ప్రజాతంత్ర ప్రభుత్వంఅని మహానాయకులందరు certificate లు ఇచ్చేరు. ఇప్పుడు ఒక చిన్న విషయమును నిషేధించినపుడు, ఈ చిన్న విషయముదగ్గర కాఠిన్యం వహించినంత మాత్రముచేత దానిని magnify చేసి, నిరంకుశ ప్రభుత్వం, Hitler ప్రభుత్వము, ముసోలినీ ప్రభుత్వం అని వారు వర్ణించినంత మాత్రముచేత విని మోసపోయే ప్రజలు ఎవరూలేరు. నిన్నగాక మొన్న కృష్ణాజిల్లాలో ఈ objectionable performances బిల్లును వ్యతిరేకిస్తూ తీర్మానంచేసి 27 తేదీ విశాలాంధ్రలో ప్రకటించారే, అందులో మహానుభావుడు వర్ణించాడు కళానాశనం అవుతుందని, నాశనం అయిపోతున్నదని, బుర్రకథలను మూలపెట్టవలసినదే అని. ఎవరూ మూలపెట్ట నవసరములేదు.

చక్కని కవిత్వంతో పదగుంభనతో నారికేళ ప
చారిత్రాత్మకమైన, సంఘ సంస్కరణయుతమైన కథలు
లేదు. కథలు మూలపెట్టవలసి వస్తుందంటే ఆంధ్రకేసరి
గోపికాలోలుడవు, గురుదేవ శిష్యుడవు అని మన Ch
వ్రాసినకథలు, నాగేశ్వరరావుగారిమీద వ్రాసిన కథలు,
విమర్శిస్తూ, వ్యక్తులను దౌర్జన్యపూరితులనుచేస్తూ వ్రాసిన కథలు అన్నికూడా మూల పెట్టవలసినదే. అలా మూలపెట్టడం సరైన ప్రజాతంత్రవాదం. ఏవ్యక్తిని గురించికూడా హింసాయుతమైన చర్యలు ప్రకోపింపచేయడానికి, వారి గౌరవ ప్రతిష్ఠలు నాశనము చెయ్యడానికి ఈ స్టేటేకాదు, సెంట్రలు గవర్నమెంటు కూడా **tolerate** చెయ్యదు, చెయ్యడానికి అవసరంలేదని నేను మరొకసారి వారియొక్క వాదం వ్యతిరేకిస్తూ ఈ చట్టాన్ని బలపరుస్తున్నాను.

పోతే దీనిలో ఇంకొకటి ఉంది. కేవలము drama లు, బుర్రకథలు ప్రదర్శించేవారికే అవి నిషేధిస్తామని, ప్రదర్శించిన ప్రాంతాలవారికే శిక్ష వేస్తామని అంటున్నారు. కాని పాపం అసలు కథకులు-దీనికోసము ప్రత్యేకముగా డబ్బు ఇచ్చి పోషింబడే కథకులున్నారు. పూర్వంలో "రాజభీకరకరా రాజాధిప్రౌఢిలో గాయక ప్రభువు లీకమ్మదొరలు, రణరంగజయపరాక్రమ విక్రమ ఘనరణగుణ శూరులీకమ్మదొరలు" అని వ్రాసేవారిని కొంతమందిని పోషించారు. వారు నల్లగాఉన్నా కోటిసూర్యప్రభాకాంతులై పోయేవారు. పెద్దపనుగులాంటి మొఖం కలవాడైనా సరే వాడు దివ్యసుందర విగ్రహం అయిపోయేవాడు. వాడు పాలేళ్లకు ఇవ్వవలసిన ధాన్యం పిచ్చుకుంచాలతో ఇచ్చేవాడైనాకూడా దానకర్ణుడై పోయేడు. వాడు అబద్ధాలాడే మనిషైనా సత్యహరిశ్చంద్రుడు అయిపోయేడు. అలాగే కొన్నిపార్టీలవారు ప్రత్యేకముగా ధనముఇచ్చి వారిని పోషిస్తున్నారు. పద్యం **Peoples Theory** మీద వ్రాయాలి, **Anti-British Theory** మీద వ్రాయాలి, ప్రస్తుతం Peace విధానంమీద వ్రాయాలి అని ఒక పార్టీ కొన్ని సిద్ధాంతాలను ఇచ్చి కొన్నిసరిహద్దులను పెడితే బుర్రకథ వ్రాయమంటే అటువంటి పాటలువ్రాయడం జరుగుతున్నది. ఆపాటలు ఎంత ఘాటుగా వ్రాస్తేఅంతబాగా ఉంటుందనే దృష్టితో ఇట్లాంటివి వ్రాయడం జరుగుతుంది.

"ఏమోయి స్నేహాలా" దగ్గరనుంచి 'ఓహో కవిత్వము' వరకు ఇదికవిత్వమైతే నీవు బ్రిటిషు ప్రభుత్వముతో కలసిపోవలసినదే. ఓహో సాహిత్యమా ఇదే సాహిత్యమైతే, వెనుకకు నడిచేది సాహిత్యం అయితే, సాహిత్యమా నీవు చావవలసినదే, నీవు నశించవలసినదే, కృశించవలసినదే. నీకు స్థానంలేదు. ఈ ఆంధ్ర ప్రజలలో, ఆంధ్రభోజుడు జన్మించిన ఈ ఆంధ్రలో, మాల మాదిగలుగా పుట్టిన జాతులలోకూడా ఈసాహిత్యాన్ని పెంచుకొచ్చేము. ఊరికి వెలుపలగా ఉన్న మాలమాదిగలం ఈబుర్రకథలను భుజములమీద మోసు కొచ్చేం. ఈమోసుకొచ్చింది మా సంజీవరెడ్డిగారి తలబ్రద్దల కొట్టడానికికాదు. మా **Chief Minister** గారి తలబ్రద్దలు కొట్టడానికి, లేకపోతే ఏమోయి స్నేహాలా అనిపించడానికి కాదు. దానికి లేనిపోని వారసత్వం తీసుకొని ఇదిమాది,

...ముతీసుకొని వచ్చాము, ఈ కళా రూపాలు, ఈ మా సాహిత్యం నిషేధిస్తున్నా రంటే ; అట్లాంటి సాహిత్యం మీరు తీసుకువస్తే తప్పకుండా నిషేధించవలసినదే. ఇది ధర్మం, న్యాయం, సత్యం. భగవంతుడు పూలవర్షం కూడా కురిపిస్తాడేమో ఈచట్టము మీద అని నాకు అనిపిస్తుంది.

పోగా నాకొక విచారం ఏమిటంటే : ఇన్నిరోజులు ఏమిచేస్తున్నారు? మంత్రి వర్యులారా! 'బావా ఎప్పుడు వచ్చినావని అటునాగిరెడ్డి, ఇటుసంజీవ రెడ్డి, అటుమా బావమరిది దాసరిగారు, ఇక్కడ నంబూరి శ్రీనివాసరావుగారు పోటీచేశారు. ఓహో ఆంధ్రదేశములో ఇటువంటి గయోపాఖ్యానాలు జరిగిననాడు, చక్రధారులు, గాండీవంబులు, ఖడ్గంబులు, ఆసిమ్లు కళ్లు పోవుట ఇటువంటి ఘాతుక కృత్యాలన్నీ జరుగుతున్నప్పుడు ఊరుకున్నారు. ఇవన్నీ అయిపోయిన తరువాత, వారు మనమిత్రులు అనుకొని, వారు ఇపుడేదో విప్లవకరమైన పంథాకదలి శాంతి పంథా అవలంబిస్తున్నప్పుడు ఇటువంటివి ప్రవాదించారు. వారుఇప్పుడు మన నెహ్రూను పొగడాలి. అని ఇప్పుడు దేశములో instructions. అలాంటప్పుడు అవసరం అంతా అయిపోయిన తరువాత ఈబిల్లు ఎందుకు. అయితే ఇది ఏక్షణంలోనైనా మార్చవచ్చును. ఈ వ్యతిరేకమైన పాటలు మేముకూడా వ్రాసినాము. 'చెప్పండీ, comrades. నిజము చెప్పండి, comrades. చెప్పినదంతా చేస్తున్నారా, చేసేదే మిటో చెబుతున్నారా? విప్లవమని యేవోసాకులుచెప్పి ఇళ్ళు ఆస్తులను దోపిడిచేసి సంపాదించిన ధనముకూడ మీరుసాధించిన ఘనవిజయంబేదో చెప్పండి, comrades. నిజం చెప్పండీ.'

అంతేగాని గోపికాలోలుడవు గురుదేవశిష్యుడవు అని అన్నానా?

"ఓహో సిద్ధాంతీ, నీయొక్క భ్రాంతీ, రక్తపాతమున రాదురా శాంతీ, శాంతి, అహింసల నిజమైన క్రాంతి బాపూజీ మార్గం, అది విశ్వశాంతి" అని మీ పాదాలు పట్టుకొని ప్రార్థించేముగాని, ఓరే సంజీవరెడ్డి, ఆరే సంజీవరెడ్డి పొడిచేస్తాం అన లేదు. ఇదిఅంతా విప్లవ సాహిత్యం అని మేము చెప్పామా?

శాసన సభ్యుడనైన నాకు ఈచట్టము, proceedings తెలియవు. నేను ఏపార్టీకి leader ను గాని ఉప leader ను గాని కాకపోయినందున తెలుసు కొనడానికి వీలులేదు. అడిగితే ఎట్లా, అడగకపోతే ఎట్లాఅని తహతహలాడుతూ అహర్నిశలు కష్టపడి మహాప్రభో 21 మాసములనుండి దానిలోని ప్రతి అక్షరాన్ని, పద విభాగాన్ని చర్చించు కున్నాను,

ఇకపోతే drama ల ప్రయోజనం గురించి బుర్రకథల ప్రయోజనం గురించి గతములో ప్రభుత్వానికి మనవిచేశాను. ప్రతివారు ఉపయోగించు కుంటున్నారు గనుక సెంట్రలు గవర్నమెంటు నుండి వచ్చిన National Extension Scheme లో ఇవి పెట్టించండని Home Minister గారికి ఒక స్కీము సమర్పించు కున్నాను. అదివారు గుర్తించారు. వారు బయలుదేరి "జాతి నాయకుడు గాంధితాతా తందానా తాని తంధానా" అని 1st prize గాంధిగారికి వెళ్ళిపోతుంది. ఇక next ఎవరున్నారు. దేశాయిలేడు, పటేలు లేడు, కస్తూరిబాలేదు, మాలవ్యలేడు, జవహర్‌లాల్ లేడు. "స్వతంత్రరథి

కుడు P. C. Joshi తంధానా తాని తంధానా ; కార్యశూరుడు సుందరయ్య తందానా తాని తందానా" అంటున్నారు. సరిబాధలేదు. వారంతా మంచి వాళ్లే. మనదేశస్థులు, మనదేశములో స్వాతంత్రం కోసము దెబ్బలాడారు. వారు మొన్నటివరకు మన ప్రభుత్వాన్ని కట్టిపెట్టవలెనని, వారి ప్రభుత్వమే ఘోరం కావాలని విప్లవం తీసుకురావాలని చెప్పేవారు మళ్ళీ దొడ్డిదారిన బుర్ర కథలను పెట్టుకొని మనప్రచార శాఖలో చేరిపోయేరు. "మాఊరు" నాటకం పేరుతో "'మాభూమి" పాటలు కలిపిపాడుతున్నారేమో నాకు తెలియదు. అదికూడా కొంచెం ఆలోచించి జాతీయ ప్రభుత్వంకోసమని కృషి చేసినట్టు వారు జాతీయ ఉద్యమముకోసము బుర్రలు బ్రద్దలుకొట్టుకున్నవారు జైళ్లకు వెళ్ళినవారు ఈ కళారూపాలకోసం పుస్తకాలు confiscate చేయించుకున్నవారు fines వేయించుకున్నవారు అనేకమంది ఉన్నారన్న సంగతి తమకు తెలుసును. "గుత్తివంకాయ కూరోయి బావా, కోరితెచ్చినానోయి బావా, కాంగ్రెసువారి గొంతుల తొలిమేడు బావా" అని చెప్పినట్లు ఇప్పుడు బుర్రకథను అఖిల భారత నాట్యమండలి తరఫున 'మాఊరు' నాటకం ఆడిస్తున్నారు. నాకు ఆశ్చర్యకరముగా ఉంది. కళాకారులు కాదని చెప్పము. అవసరమైనపుడు ఉపయోగించి కళను ప్రభుత్వప్రణాళికలను బలపరచేవారికి హృదయపూర్వకముగా సమర్పించాలి. వారి పాతచరిత్ర యేమిటి. వారు ఏవిధంగా ప్రభుత్వాన్ని బలపరచడానికి ప్రభుత్వ ద్రవ్యము తిని ప్రభుత్వం యొక్క స్కీముల్ని అమలుజరుపుతూ వస్తున్నారా, లేదా అనేటటువంటి విషయం కూడా ఈ పరిస్థితులలో కొంచెము యోచించవలసి వస్తున్నది. కమ్యూనిష్టుల సాహిత్యం ప్రారంభం అయింది 1936 సంవత్సరంలో. చదలవాడ పిచ్చయ్యగారు, అభ్యుదయ కవులనుకొనేవారు కొందరు అందులో వచ్చీరాని కవిని నేను ఒకడిని చేరుకొని ఈ సాహిత్యరంగం ప్రవేశించినప్పుడే, అసలు మొట్టమొదట ఈ వీధి నాటకాలు పనికిరావు, ఇదిఅంతా పనికిరాదు, సుందరయ్యగారు, నేను ఒకచోట మీటింగు అడ్రెసు చెయ్యాల్సివచ్చింది. అక్కడే నేను సిరికథ చెప్పుతున్నాను. ఏదో వేషధారణకోసం పైటవేసుకొన్నాను. వెంటనే నన్ను విమర్శచేశాడు. నీవు నాయకుడేమిటి, పైటవేయడమేమిటి, నీవు కథలు చెప్పటానికి వల్లగాదన్నారు. ఇదేమిటో ఈ కథలు చెప్పినేను జెయిలుకెళ్లాను. 5 యేండ్లుండి బయటికివచ్చాను. సరే ఆయనచెప్పవద్దు అన్నాడు, మన నాయకుడు అని మానివేశాను. తర్వాత అన్నిచోట్లనుండి డిమాండు వచ్చింది. ఆయనే పంపించాడు. 1938 వ సంవత్సరంలో రణదేవుని తెప్పించినప్పుడు, 'బక్కరైతు' అనే బుఱ్ఱకథ నేను తంబూర ద్వారా చెప్పిన సంగతి వీరికి తెలియదా ? కనుక కళారూపాల విషయంలో ఇందులో ఆనందించని వారు ఎవరు ? ఇక్కడనేకమంది యాక్టర్సు ఉన్నారు. Born actors ఉన్నారు, బ్రిటిష్ ప్రభుత్వాన్ని వ్యతిరేకిస్తూ పాటలు, రగడలూ, నాటకాలూ ప్రదర్శించి అనేక రూపాల ప్రతిఘటన చేసినట్టి వారున్నారు. దానికి ఎవరూ వ్యతిరేకులుకారు. అందుచేత ఆ విధంగా mislead చేసి ఈ ఆంధ్రప్రభుత్వం కేవలం ఆంధ్ర కళారూపాలను, మనిషినికూడా సమగ్రంగా భూస్థాపన చెయ్యడానికి ఉద్భవించిందనిన్నీ, అటువంటి పరిస్థితులలో కూశ్మాండ శాకమెత్తి కొండ వీపున మోసినట్లుగా క్షామేడు సుంద

రయ్యా ఉద్భవించి యీరోజు ఈ కళారూపాన్ని ఉన్నత స్థాయికి తీసుకొని వెళ్ల డానికి శ్రీరంగం శ్రీనివాసరావుగారి వెసక నడక పద్యాలతో, కోగంటి గోపాల కృష్ణయ్యగారి వ్యక్తిగత విమర్శల పాటలతో ముందుకెళ్లుతున్నారు అనే అభిప్రాయాన్ని మాత్రం ప్రజల్లో సృష్టించాలని కృషిచేస్తే వారు నిష్ఫలులు అవుతారు తప్ప సత్ఫలం పొందలేరు అని నామిత్రులకు మరొకసారి మనవి చేస్తున్నాను. అంతేకాకుండా అక్రమమైన నాటకాలు, కథలు, పాటలు వ్రాసిన వారని, ప్రకటించినవారినీ, ప్రదర్శించినవారినీ కూడా శిక్షించాలని కోరుతున్నాను. అందులో ముఖ్యంగా పిచ్చికుంట్ల కథ, బొమ్మలాట, గొల్లసుద్దులు ఇవికూడా చేర్పించి బహుకట్టుదిట్టం చేసి ఈ మహాఘోర విపత్తునుండి ఆంధ్రదేశాన్ని రక్షించ వలెను అని, సంజీవిని యిందులో ప్రోత్సహించవలసిందని స్పీకరు వారిద్వారా ప్రభుత్వంవారికి చెప్పుతున్నాను. నేను చెప్పిన మాటల్లో చాలా నిక్కువంవుందని రొక్కంవారు నమ్మవలసిందని చెప్పుతూ కమ్యూనిస్టుల చిక్కులనుండి ప్రజలను తప్పించవలసిందని చెప్పుతూ సెలవు తీసుకొనుచున్నాను.

Sri R. B. RAMAKRISHNA RAJU:— అధ్యక్షా, ఈ బిల్లుమీద నేను మాట్లాడవలసిన అవసరం ఉంటుందని నేను అనుకోలేదు. తమరు మాట్లాడ మన్నారు కాబట్టి మాట్లాడుతున్నాను. ఈబిల్లు నేనుచూచాను. ఇప్పుడు సామా న్యంగా ప్రభుత్వంగానీ, వ్యక్తిగానీ, ఎవరుగానీ, స్వయం రక్షణ మొట్టమొదట చేసుకోవాలి. తనను తాను కాపాడుకోవాలి. మనిషిగా ఉండేవాడు తన్ను తాను కాపాడుకోవాలి. అదేప్రకారం ప్రభుత్వంకూడా తన్నుతాను కాపా డుకోవాలి. ఇందులో ప్రభుత్వం తన్నుతాను కాపాడుకోవడమే కా కుండా, దేశంలో అశాంతి కలుగకుండా, దేశములో ఉండేటటువంటి వివిధ వర్గాలవారు కూడా ఐకమత్యంగా ఉండాలనే ఉద్దేశంతో ప్రవేశపెట్టిన బిల్లు ఇది అని నాకుతోస్తున్నది. ఇది కేవలం రాజకీయ వుద్దేశంతో, వ్యతిరేకమైనటువంటి పార్టీలవారిని అణిచివేయాలి అనే ఉద్దేశంతో చేసింది అని చెప్పడం, అంత సమంజ సంకాదు అని నాకు తోస్తున్నది. ఒకవేళ ఆప్రకారంగా పరిణమించినా కూడా అదిసమంజసమే అని నాఉద్దేశం.

ప్రభుత్వానికి, మనకు ఉన్నటువంటి భేదాభిప్రాయాలను వెలిబుచ్చడానికి, ప్రచారం చేయడానికి ఎన్నో సక్రమమైన మార్గాలున్నవి. ఆ సక్రమమైన మార్గా లన్నింటినీ అణచివేసి ఏవిధమైనటువంటి ప్రచారం కూడదని చెప్పేటటువంటి అభి ప్రాయం ఇందులో కనబడలేదు. ఏవిధంచేతనయినా అక్రమమైన మార్గాల ననుస రించి అటువంటి ప్రచారాలు చేసినయెడల వాటిని మాత్రమే అణచి వేయాలనే ఉద్దేశం ఇందులో కనబడుచున్నది. కాబట్టి రాజకీయవిషయంగా చూచినా కూడా ప్రభుత్వం సక్రమమార్గం త్రొక్కేటటువంటి ప్రత్యేకమైన రాజకీయ పక్షాన్ని అణగద్రొక్కడానికి ఈబిల్లుతెచ్చింది అని చెప్పడానికి ఆస్కారంలేదని నాఉద్దేశ్యం. అక్రమమార్గాలను అవలంభిస్తున్న సమూహాలు, వ్యక్తుల వర్గాలు, మనదేశంలో వున్నవి. ఇటువంటి వారికి పరస్పరమైనటువంటి విభేదాలను కల్పించడానికి ప్రయత్నంచేసే నాటకాలుకానీ, బుఱ్ఱకథలుగానీ ప్రదర్శించరాదని అంటే ఎవరు దానికి ఆక్షేపణచేయకూడదు. మా చిత్తూరులో 'శ్రీరామవిలాస సభ' అని ఒకనాటక సభ ఉన్నది. దానికి నేను యిప్పుడు అధ్యక్షుడను. ముందు ఉపాధ్యక్షునిగా వుండే వాడిని. కొంతకాలం క్రిందట "Fall of Vizianagaram" అనే నాటకం వేసే

సాళ్ళం. నేనుఅందులో "పఠాను" వేషంవేసేవాడిని. అనేకమైనచోట్ల మేము నాటకాలు వేశాము.ఈనాటకం చూచినవాండ్లు కొందరు ఇది ముసల్మానులకు, హిందువులకు ఒకవైరాన్ని కల్పించేటటువంటి నాటకంగావున్నది అనిచెప్పినందువల్ల గవర్నమెంటువారు దానిని నిషేధించారు. చాలాకాలంవరకు రోషనార నాటకం నిషేధించినారు రోషనార నాటకంకూడా మేము వేస్తుండేవారము. ఆనాటకంలో నేను శివాజివేషం వేసేవాడిని. ఇవన్నీకూడా మేము పాలించేము. 'ఇది అక్రమంగాఉంది. మనదేశంలో ఉండే ఒకవర్గంవారు ఇదిమాయొక్క అభిప్రాయాలకు, మతానికి విరుద్ధంగావుంది" అనడంవల్ల మనం, ఇతరులను ఎందుకు ఆక్షేపణ చెయ్యాలి అనే ఉద్దేశంతో మేము ఆ నాటకాన్ని ప్రదర్శించడం మానుకొన్నాము. అదేవిధంగా ఇప్పుడు వర్గాలకూవర్గాలకు విద్వేషం కల్పించేనాటకాలు వస్తే, వాటిని నిషేధించడానికి ఏమి ఆక్షేపం ? రాజకీయ విషయంగా నష్టం వచ్చిందని చెప్పతారా ? సక్రమమైనటువంటి safeguards యిందులో ఉన్నాయి. అవసరమైతే High Court కు అప్పీలు చేసుకునే హక్కు ఇందులో యిచ్చారు. High Court కన్నా మనకు న్యాయం చేసే సంస్థ మరొకటి ఉన్నాదా? ఒకవేళ గవర్నమెంటు వారు యేదైనా చేసినట్లయితే దానినిగురించి High Court కు పోవడానికి యిందులో అవకాశం యిచ్చిఉన్నారు. కాబట్టి ఎవరినైనా అణిచివేయాలనే ఉద్దేశంతో గవర్నమెంటు వారు ప్రయత్నం చేసినట్లయితే దానిమీద న్యాయం కలిగించుకోవడానికి మనకు అన్నిటికన్నా ఉన్నతమైన న్యాయస్థానం ఉన్నది. అటువంటి High Court కు పోయి న్యాయాన్ని కలుగచేసుకోవచ్చును. రామాయణానికి గీమాయణం అనే నాటకం వచ్చింది. రెండుయేండ్ల క్రిందట, మాసభలో మాకు ఒక థియేటరు ఉన్నది. మా థియేటరులో 'రక్తకన్నీరు' అని ఇంకొక నాటకం వేయాలంటే 'రక్తకన్నీరు' అంటే అదేం నాటకమో అని మేము పర్మిషన్ యిచ్చాము. మరుదినం కలెక్టరుగారినుంచి శ్రీముఖం వచ్చింది. 'మీరు పర్మిషన్ యివ్వకూడదు, ఈ నాటకం నిషేధించినాము" అని. తర్వాత విచారిస్తే మద్రాసు ప్రభుత్వం నిషేధించిందని తెలిసింది. ఇవన్నీ చూస్తూఉంటే ఇప్పుడు బ్రిటీషు గవర్నమెంటులో ఉండినప్పటికంటే మనకాలంలో ఇటువంటి చట్టాలు ఉండడం చాలా అవసరమని నాకు తోస్తూఉన్నది. బ్రిటిషు గవర్నమెంటువారున్నప్పుడు కేవలం వారి వారియొక్క ప్రభుత్వానికి విరోధంగా ఉండేటటువంటి విషయాలు మాత్రమే వారు గమనిస్తూ వచ్చారు. ఇప్పుడు అట్లాకాదు. ప్రభుత్వంమీద గౌరవం తగ్గిపోవడమే కాకుండా పరస్పర విరోధమైనటువంటి వర్గ విద్వేషాలు పెంపొందించే ప్రదర్శనలు అనేకం ఈ నాడు మనకు కనబడుతున్నవి. గవర్నమెంటు తన్ను తాను కాపాడుకొని, మనదేశంలో ఉండేటటువంటి వివిధవర్గాల వారూ అందరూ అన్యోన్యంగా ఉండాలి అంటే ఇటువంటి పరస్పర వైషమ్యాలను కల్గించేటటువంటి ప్రచారం అణచటం చాలా ముఖ్యమైనటువంటి విషయం అని నా అభిప్రాయం. బుఱ్ఱకథలు, సామాన్యమైన ప్రజలను ఏవిధంగా ఆకర్షిస్తున్నవో మనకందరికీ తెలుసు. వాటియొక్క శక్తి ఎంతమాత్రమో మనకందరికీ తెలుసు. ఇటువంటి విషయాల్లో గవర్నమెంటువారు కూడా చాలా జాగ్రత్తగానే దీంట్లో ఉండేటటువంటి అధికారాలను వినియోగిస్తారని నేను సంపూర్ణంగా విశ్వసిస్తూ ఉన్నాను. కాబట్టి ఈబిల్లుకు మనం యేవిధమైన ఆక్షేపణ చెప్పకుండా ఆమోదించవచ్చును. ఆ చట్టం సక్రమంగా

జరుగుతుందా లేదా అని చూచుకోవడానికి న్యాయస్థానమే ఉన్నది. ఇంకా అనేక విధమైన safe-guards ఉన్నాయి, కాబట్టి దీనికి ఏమీ ఆక్షేపణలేదు, అని వారియొక్క అభిప్రాయం.

Sri B. SANKARAIAH: అధ్యక్షా, ఇంతముఖ్యమైన చట్టం తీసుకు వచ్చినప్పుడు చట్టంలోని ప్రతివాక్యం ముఖ్యమేనని అందరూ అంగీకరించినదే. మాట్లాడిన వారందరూ మనంకష్టపడి సాధించిన సభాస్వాతంత్రం, పత్రికా స్వాతంత్రం హరించేట్లా నాటకాలు, బుర్రకథలు నిషేధించే ఈ చట్టాన్ని సరిగ్గా పరిశీలించడం అత్యవసరం. Clause 2 (ii) లో incite or encourage any peron to resort to violence or savortage for the purpose of over throwing or undermining........." అని ఉన్నది. Undermining అనికూడా అన్నారు. Undermining అంటే కించపరచడం అన్నమాట. కించ పరచడంఅంటే దీనిని దుర్వినియోగ పరచడానికి అవకాశంలేదా అని అడుగు తున్నాను. Undermining అంటే ఎవరైనా ఏరకంగా అయినా అర్థం చెప్ప వచ్చును. తరువాత clause 2 (iv) లో "promote feelings of enimity or hatred between different sections of the people of India" అనిఉన్నది. దీనినికూడా దుర్వినియోగ పరచడానికి వీలుఉంటుంది. Explanation లో నైనా ఫలానావిధంగా ఉండాలనిలేదు. గతఎన్నికలలో శాంతికి భంగకరం అవుతుంది అని, ఇటువంటి ప్రదర్శనలు, మీటింగులు జరుగకుండా చేయాలని కొంతమంది సంతకాలుచేసి ఇవ్వడం, దానిమీద కొన్ని పర్యాయాలు నిషేధించడం జరిగింది. సభలు జరుపుకుని పత్రికలకు వ్రాసే స్వాతంత్రం ఉండడంవల్ల దుర్వినియోగం తక్కువగా జరిగేట్లు చేయగలిగాము. ఎన్నికలలో ఇటువంటి చట్టంఉంటే ఎన్నికల ప్రచారంసరిగ్గాజరుగకుండా దుర్వినియోగం జరిగే అవకాశంఉన్నది. ఏనాటకాలలో నైనా బుర్రకథలోనైనాobjectionable matter ఉండాలనికాని, అసభ్యత ఉండా లనికాని ప్రతిపక్షసభ్యులలో ఎవరూ అనుకోవడంలేదు. దేనిని అయినా నిషేధించ డానికి, ఎక్కడయినా search చేయడానికి Police enter కావడానికి అధి కారం ఇచ్చినప్పుడు చాలాదుర్వినియోగ పరచే అవకాశం ఉన్నది. ఇప్పుడైనా ఆలోచించి దుర్వినియోగం జరుగకుండా ఉండడానికి చూడాలి. కోర్టుకు పోవచ్చును అన్నారు. కోర్టుకు పోయినా undermining అంటే explanation లేనప్పుడు కోర్టుమాత్రం ఏమిచేయగలదు? Undermining అంటే ప్రభుత్వాన్ని పోలీసును విమర్శించడం మాత్రమేకాదు; శాంతికి భంగకరం అంటే డ్రామాలో, బుర్రకథలో ఎటువంటి విషయాలైతే భంగకరమగునో తెలియచేయాలి. ఒక గ్రామంలో 10 మంది ఇష్టం లేనివాళ్ళు తగాదాలు పెట్టుకోదలచినపుడు శాంతికి భంగకరం అనిచెప్పిన ఘటనలున్నాయి. అటువంటి వారికి ఈచట్టం ఒక ఆయుధంగా ఉప యోగ పడుతుంది. దుర్వినియోగం జరిగే విషయాలనైనా పరిశీలించడానికి ప్రభుత్వం పూనుకోవాలని కోరుతున్నాను. మనసంస్కృతి నిష్పాక్షికంగా ప్రద ర్శింప బడాలనే ప్రతిపక్ష సభ్యులు కోరుతున్నాను. వ్యక్తిగత దూషణలకు పోవా అని ఎవరూ కోరడంలేదు. ప్రచారంలో ఇటువంటివి జరిగేయెడల వాటిని పోగొట్టి ఉన్నత స్థాయిలోనే ప్రచారం జరగాలని కోరుతున్నాము. కాని ఈ పేరుతో దుర్వినియోగం జరగడానికి అవకాశంఉన్న ఈ చట్టాలను తిరిగి ఆలోచించాలని,

సాధించిన స్వాతంత్ర్యమే ఈ రూపంలో పరిమితమైపోయే అవకాశం ఉన్నదని మనవిచేస్తున్నాను.

Sri VAVILALA GOPALAKRISHNAYYA : అధ్యక్షా, ఇదివరకు నిర్బంధాలు ఎక్కువగా ఉన్నాయని ఇప్పుడువాటిని తగ్గించడానికి ప్రయత్నిస్తూ అశ్లీలంగా ఉండే నాటకాలను కళారూపాలను నిషేధించే అధికారం అవసరమయితే ప్రభుత్వంచేతుల్లో పెట్టుకుంటామని అని బిల్లు వచ్చింది. ప్రభుత్వానికి వ్యతిరేకంగా చెప్పినంత మాత్రాన కాదు, ప్రత్యేకంగా ప్రభుత్వాన్ని ధిక్కరించడంకాని రోజురోజుకు administration లో జరిగే చిక్కులను attack చేయడం కాకుండా, ప్రభుత్వదృష్టికి తేవడానికిచేసే performances వీటిక్రిందకు రాకుండా ఏర్పాటు చేశాము అని explanationలో చెప్పారు. చాలామంది మిత్రులు మాట్లాడారు కనుక వాటినిగురించి మళ్ళీ తడవడం అనవసరం. హక్కు ఒకజిల్లాకలెక్టరుకు ఇచ్చినప్పుడు, కలెక్టరు సాధారణంగా పోలీసుద్వారా ఆలోచిస్తాడు. పోలీసువారికి ఈకళలను గురించి ఏమి తెలియదు అని చెప్పడం సరికాదు. కాని ప్రభుత్వంగురించి ఏమి చెప్పినా ప్రభుత్వాన్ని వ్యతిరేకిస్తున్నారని అనుకోడం జరుగుతుంది. కలెక్టరు ఇవన్నీ పరిశీలించడానికి కాదు. D. S. P. యో గెజెటెడ్ ఆఫీసరో పోలీసు రిపోర్టుపంపితే కలెక్టరు అమలు చేస్తాడు. 144వ సెక్షను వచ్చినపుడు ఏమిచేస్తున్నారు? పోలీసువారు చెప్పారు కనుక దానిని నిషేధిస్తున్నాము అని చెప్పడం జరుగుతోంది. ఈ executive order కలెక్టరుకు అధికారం ఇవ్వడంవల్ల కళలకు అన్యాయం జరుగుతుందని కళాదృష్టితో కాకుండా పోలీసుదృష్టితో, న్యాయనిర్వహణ దృష్టితో 144వ సెక్షను ఇస్తే బాధతీరుతుంది అనుకున్నట్లే నాటకాన్ని నిషేధిస్తారు. ఈ చట్టాన్ని ప్రజాభిప్రాయానికి పంపడంమంచిది. అట్లాకాదు, ఇప్పుడే సెలెక్టుకమిటీకి పంపుతాము అంటారా, ఒక్కమనవి చేయదలచుకున్నాము. కళ ఏపార్టీ? ఎవరివైపు ఉన్నది అనే విషయానికి నేను వెళ్లను. కళను పరస్పరం తిట్టుకోడానికికాదు అంటున్నారు. అయితే జిల్లా అధికారి కళను నిర్ణయించలేడు. కళారూపాలు సాహిత్యంలో అనేకం ఉన్నాయి. ఏరోజునైనా ఏదైనా చేయదలచుకుంటే అనేక రకాలుగా చేసినవి ఉన్నాయి. ఇవిఅన్నీతప్పు తీసిపారేయాలి అని చెప్పడానికికాదు. చంద్రలేఖావిలాపంవంటి మరీ అధ్వాన్నంగా ఉండే పుస్తకాలు తప్ప తక్కిన వాటిని గురించి చెప్పలేము. ఇటువంటి కళలకు సంబంధించిన విషయాలు నిర్ణయించాలంటే కళలలోను నాటకాలలోను అనుభవం ఉన్న పెద్దలు నిర్ణయించడం న్యాయం అవుతుంది, జిల్లాలలో అనేక Advisory Committees ఉన్నాయి. అదేవిధంగా నాటక కళతో సంబంధంఉన్న జిల్లాలోని 4, 5 గురు పెద్దలతో కమిటీవేస్తే— ఈనాటకం నాదగ్గరకు వచ్చింది, ఇందులో అభ్యంతరకరమైనది ఏమైనా ఉన్నదా అని కలెక్టరు అడిగితే వారందరూ కూర్చుని ఆలోచించి కొంతవరకైనా executive order లోనుంచి తప్పుకునేందుకు వీలుఅవుతుంది. సభ్యులుగా ఎవరు ఉన్నాఫరవాలేదు. నాటక కళలో ప్రవీణులుగా ఉన్నవారిని చేరిస్తే అందులో ఉండే ప్రమాదం రక్షించబడుతుంది అనే అభిప్రాయం నాకున్నది. వీలైతే ప్రజాభిప్రాయానికి పంపాలని నాకోరిక. వీలులేని పరిస్థితులలో ఈరీతిగానైనా చేయాలని కోరుతున్నాను.

The Hon. Sri N. SANJEEVA REDDI :— అధ్యక్షా, ప్రజాభిప్రాయానికి పంపడానికి వీలుగా క్రొత్త points ఏమైనా చెబుతారేమో అనుకున్నాను. నా అభిప్రాయాన్ని మార్చుకోడానికి కావలసిన మాట ఒకటయినా వినలేదు. ప్రతివారు తమపార్టీకి ఎట్లా ఉపయోగం కలుగుతుందా అనే చూశారుకాని general గా ఎట్లా ఉపయోగపడుతుందో ఎవరూ చూడలేదు. కళలను గురించి మాట్లాడాలి అంటే ఎక్కడైనా ఆక్షేపణ ఉన్నదా? కాదనే వారున్నారా? వచ్చిన ఇబ్బంది మతాన్ని, రాజకీయాలను ఆధారంగా తీసుకుని ఉద్రేకపరచడానికి చూసినప్పుడే. ఇందుకు ఎన్నో నిదర్శనాలున్నాయి వ్యక్తులను గురించి నాటకాలు వేయడం మొదలైనవి. సుందరయ్యగారికి తెలియదా? ఎవరికి తెలియదు? శ్రీనివాసరావుగారు చెప్పారు గోపాలరెడ్డిగారిమీద వ్రాసిన పద్యాలుగురించి. నేను చూశాను, నామీద ప్రకాశంగారిమీద వ్రాసినవాటిని. నవ్వువచ్చింది ఇంతఅసభ్యంగా ప్రవర్తించే పార్టీలున్నాయే అని విచారమూ వేసింది. సుందరయ్యగారు మామీద మాత్రం వ్రాయలేదా అన్నారు. వ్రాసిఉండవచ్చును. అదిమంచిదని నేను అనడం లేదు. సుందరయ్యగారి అభిప్రాయాలతో ఏమాత్రం నేను ఏకీభవించనని ఆయనకు తెలుసును. నా అభిప్రాయాలతో వారు ఏకీభవించరని నాకు తెలుసును. అయినా వ్యక్తిగతంగా, అసభ్యంగా తిడితే నేనుగాని ప్రభుత్వంగాని గౌరవిస్తామని అనుకోనక్కరలేదు. కానిఅటువంటి నాటకాలు వేస్తున్నారు, బుర్రకథలు జరుగుతున్నాయి. నన్నుగురించి, ప్రకాశంగారిని గురించి వ్రాసిన నాటకం నాదృష్టికి వచ్చింది. మమ్ములనిద్దరిని ఒక నాటకంలో వేషాలు వేసి—మేము వేషాలు వేసుకోము అనుకోండి—మేము దుస్తులు ధరించునట్లు ధరింపచేసి వేసిననాటకం, తిట్టినతిట్లు చూశాము. ఉద్రేకానికి దారితీస్తుందేమో అన్నారు. అయినాసరే దీనిని ban చేయకూడదు అన్నాను. ప్రజలేదానికి సమాధానం చెబుతారు అనుకున్నాను. ప్రజలు కొన్నాళ్లుచూశారు, చివరకు అసహ్యించుకున్నారు. ప్రజలు తగిన సమాధానం చెప్పారు. నేను అనుకున్న సత్ఫలితమే కలిగింది. సుందరయ్యగారిని బూతులు తిడుతుంటే ప్రజలు కొన్నాళ్లు తమాషాగా ఆనందించవచ్చు; చప్పట్లు కొట్టవచ్చును. మూడవ రోజున 'రాజకీయంగా భేధాభిప్రాయాలుంటే రాజకీయంగా మాట్లాడాలి; మార్చడానికి ప్రయత్నించాలి; అంతేకాని బూతులుతిట్టడమా' అని ప్రజలు సుందరయ్యగారికే అనుకూలంగా మారుతారని నాఉద్దేశం. అలాంటి బూతులు తిట్టుకొని, తగాదాలు తెచ్చిపెట్టుకొని తలలు బ్రద్దలు కొట్టుకొనకుండా ఉండేందుకే ప్రయత్నముచేస్తున్నాము. ఆవిధముగా కాంగ్రెసు పార్టీవారు అయినా, కమ్యూనిష్టు పార్టీవారు అయినా, సోషలిష్టుపార్టీవారు అయినా, ఏపార్టీవారు అయినాగాని సభ్యతనువిడచి, ఇంకొక పద్ధతిలో తమ హక్కులను దుర్వినియోగపరుచుకొనకుండా ఉండడానికే ఈ చట్టము చేయబడింది.

ఈ విషయములో కొంతమంది కలెక్టరుకు అధికారాలను సమర్పించారన్నారు. ఇలాంటి నాటకములు ఎక్కడవేస్తున్నారో కలెక్టరుకు తెలిస్తే వారికి రమ్మనమని నోటీసులు పంపించి, ఆహ్వానములు పంపించి, టీ పార్టీలు ఇచ్చి, ఎప్పుడో నెలరోజులు అయిన తరువాత, తలలు బ్రద్దలుకొట్టుకున్న తరువాత ఇవన్నీ చేయడానికి administration లో ఎక్కడఅయినా సాధ్యము అవుతుందా? ఈ రోజున సుందరయ్యగారిని తిట్టుతూ ఒక ఊరిలో బుర్రకథ వేయబడుతున్నది.

అనుకోండి. ఆవిషయము కనిపెట్టి 200 మంది కమ్యూనిష్టులు బరికెలు తీసుకొని ఆఊరు పోయిఉన్నారు. ఇంతఅయిన తరువాత అది కలెక్టరుగారి దృష్టికివస్తే అంతాఅయిపోయిన తరువాత వారందరిని రమ్మనమని నోటీసులు పంపించి, వారి కార్యక్రమమును కొనసాగనీయాలి అనడం సబబా? ప్రభుత్వమువారు ఏదైనా ఒక నాటకాన్ని నిషేధించాలంటే దానిని అంతయూ నిదానముగా చదివి, department లో examine చేసినతరువాత ban చేయవచ్చును. కాని జిల్లాపరిపాలన సక్రమంగా సాగించవలసిన కలెక్టరు సకాలంలో చర్యతీసుకోవాలిగాని కాలయాపన చేయడం మంచిదికాదు. ఇక్కడ ఒక నాటకం వేస్తున్నారంటే, దానికొఱకు ఇరుపక్షములవారు అక్కడకు చేరుతారు. ఈ సాయంత్రం ఏదో ప్రయత్నము జరుగబోతోంది" అని కలెక్టరు వెంటనే తెలుసుకొని ఉత్తర్వులు ఇవ్వకపోతే ఆయన ఎందుకు? ఈ ప్రభుత్వము ఎందుకు? అని ప్రజలు అడుగుతారు. అలాంటి పరిస్థితులలో కలెక్టరులు వెంటనే తగు చర్యతీసుకొనుటకు వారికి కొద్ది అధికారము అవసరము.

పోలీసులకు ఇండ్లలోకిపోయి సోదాచేయడం మొదలైనవాటికి అధికారాలు ఉన్నాయి. కాబట్టి ఇట్టి అధికారాలు కలెక్టరుకు అవసరంలేదని కొంతమందిసభ్యులు అభిప్రాయాలు వెలిబుచ్చారు. వారికి ఆ అధికారము తప్పకుండా ఉండితీరాలి. కావలయునంటే వారు ఆ అధికారములను, సరిగా ఉపయోగిస్తున్నారా లేక దుర్వినియోగపరుస్తున్నారా అనేవిషయము చర్చిద్దాము. ఎక్కడ అయినా వారు అధికారములను దుర్వినియోగపరచి ఏ వ్యక్తికైనా నష్టము కలిగించినప్పుడు, వారు వారివిధి సరిగా నెరవేర్చలేదని మా దృష్టికి తీసుకొనివస్తే, మేము తగు చర్య తీసుకుంటాము. అంతేకాని వారికి ఈ అధికారము ఉండకూడదంటే ఈ administration ను surrender చేయవలసిఉంటుంది. Chaos కు encouragement ఎక్కువ అవుతుంది అనుకొంటాను.

ఇది ప్రజాఉద్యమమును అణచడము అని సుందరయ్యగారు అన్నారు. ఇంతవరకు మేము 'ప్రజాఉద్యమము' అంటే ఏమిటో నిర్వచనము తెలుసుకోలేకుండా ఉన్నాము. తిట్టే తిట్లు అన్నీ ప్రజాఉద్యమములా? వేసే బుర్రకథలు అన్నీ ప్రజాఉద్యమములా? శ్రీనివాసరావుగారు చదివిన పద్యములన్నీ ప్రజాఉద్యమములా? వారు కాంగ్రెసు తరఫున పద్యములు చదువగలరు, కమ్యూనిష్టులతరఫున చదువగలరు. వారు కమ్యూనిష్టుపార్టీలో 10 యేండ్లు ఉండి బుర్రకథలు నేర్చుకున్నారు. ఇప్పుడు కాంగ్రెసులో 10 సంవత్సరములనుంచి ఉండి బుర్రకథలు నేర్చుకున్నారు. ప్రజాఉద్యమము అణచకూడదనే ఉద్దేశ్యముతోనే ఈ explanation స్పష్టముగా వ్రాయబడ్డది.

"A performance shall not be deemed to be objectionable on the ground only that in the course thereof words are uttered, or signs or visible representations are made, expressing disapprobation or criticism of any law or of any policy or administrative action of the Government with a view to obtain its alteration or redress by lawful means." అని ఇందులో ఉన్నది.

కాబట్టి న్యాయంగా, చట్టసమ్మతంగా ప్రభుత్వము చేసిన తప్పులనుబయటపెట్టి మార్చడానికి ప్రయత్నముచేస్తే అది objectionable కాదని స్పష్టంగాఇందులో వ్రాయబడ్డది. కాని నాటకాలలో వేషాలు వేసి అందరిని కించపరచడము, ఒకకులాన్ని గాని, ఒకజాతినిగాని, ఒకనాయకునిగాని కించపరచడానికి మాకుఅధికారముఉండాలంటే, అది భారతదేశములోనే కాదు, ఇంగ్లాండులోగాని, డెమోక్రటిక్ దేశాలలో గాని కమ్యూనిస్టు దేశాలలోగాని, ఇంకేదేశాలలో అయినాసరే ఉందేమో చెబితే, దానిని నేనుకూడా అనుసరించడానికి సిద్ధంగా ఉన్నాను. మీ policy లను propaganda చేయండి. విధానాలు ఈరకంగా ఉండాలని అవి ప్రభుత్వము అనుసరించాలని ప్రజానీకానికి చెప్పండి. నాకేమీ అభ్యంతరములేదు. సుందరయ్యగారిని తిట్టుతూ బుర్రకథ చెప్పినాసరే, ప్రకాశంగారినిగురించి, గోపాలరెడ్డిగారినిగురించి కూడా బుర్రకథలు చెప్పినాసరే ఏదైనాసరే objectionable అని నేను చెబుతున్నాను.

Liberty of papers గురించి కూడా సుందరయ్యగారు చెప్పారు. Papers కు, సినిమాలకు ఇది ఎందుకు apply చేయరు, నాటకాలకు బుర్రకథలకు మాత్రమే ఎందుకు apply చేస్తారు అన్నారు? Papers ను గురించి అఖిలభారత ప్రభుత్వమువారు ఏదో చేస్తున్నారు. పత్రికలుకూడా సవ్యంగా వ్రాస్తాయని నేను అనడములేదు. కొన్ని పత్రికలు ఎన్నో పచ్చిఅబద్ధాలు, ఇతరులకుగాని, వ్యక్తులకుగాని, సంస్థలకుగాని చెడుపు కలిగించేట్లుగా వ్రాస్తున్నాయి. వాటన్నింటినీ Central Government వారు examine చేస్తున్నారు. Press Committee లు వగైరా వేస్తున్నారు.

మీరందరూ కూడా మూడురోజుల క్రితము పత్రిక చూచేఉంటారు. నేను దానిని చూచి చాలా ఆశ్చర్యపోయాను. నాకు తెలియని విషయములుకూడా అందులో వచ్చాయని ఆశ్చర్యపోతూ news item క్రింద చదువుకున్నాను. అందులో సంజీవరెడ్డిగారు మంత్రిపదవికి రాజీనామా ఇస్తున్నారు. హైకమాండునుకూడా ధిక్కరిస్తున్నారని వ్రాశారు. నేను రాజీనామా ఇవ్వాలని, హైకమాండును ధిక్కరించాలని ఆ పత్రిక భావము అని నాకు తెలుసు. నాకు ఇంకా అంత పిచ్చితనము రాలేదు. ఇంకా అసెంబ్లీలో ఉండేపరిస్థితులే ఉన్నాయి ఎన్నాళ్ళనుండియో రాజకీయాలలో ఉంటూ, ఈనాడు హైకమాండును ధిక్కరించి ఎక్కడకోపోతాను అంటే అదివారి ఆశమాత్రమే, కాని నేను అటువంటిది చేయలేక పోతున్నాను. ఇటువంటి 100 కి 100 పాళ్లు దుష్ప్రచారాలు చేసే వారిని ఏమీచేయలేకపోతున్నాము. భారత దేశములో ఉన్న గొప్పతనము అదే. ఇన్ని పచ్చిఅబద్ధాలు వ్రాస్తున్నా వాటినిగురించి ఇక్కడఉన్న బిల్లుకు ఏమీ సంబంధంలేదు. వాటినిగురించి కేంద్రప్రభుత్వమువారు కమిటీలను వేసి ఆలోచిస్తున్నారు. కాని ఇలాంటి వాటిని ignore చేయడము మంచిది. పత్రికలన్నీ ఏదోవ్రాస్తూఉంటాయి, కొన్ని చెత్తపత్రికలు ఉంటాయి. అవి చెత్త, చెత్తగా వ్రాస్తూఉంటాయి. అటువంటివాటినిగురించి బాధపడేదానికన్న వాటిని విడచిపెట్టడము మంచిది. ఎందుచేతనంటే; అవి ఒక వ్యక్తిని గురించి వ్రాస్తే ప్రమాదము ఏమీలేదు. ఆవ్యక్తికిమాత్రమే కొద్ది నష్టము రావచ్చును. దేశానికి ఏమీ నష్టమురాదు.

ఈనాటకాలు, బుర్రకథలు విషయము అట్లాకాదు. వాటిని వీధులలోకి పోయి వేస్తే, రెచ్చిపోయి ఒకరినొకరు తలలు బ్రద్దలుకొట్టుకొంటె, చాలా ప్రమాదాలకు దారితీస్తాయి. రాజకీయాలకు సంబంధించికాని, మతాలకు సంబంధించికాని, ఇటువంటి ప్రమాదములు సంభవిస్తాయనే ఉద్దేశ్యముతోనే ఈచట్టము తీసుకురాబడింది. ప్రజాభిప్రాయానికిగాని, సెలక్టుకమిటీకి పంపాల్సిన అవసరముగాని దీనిలో ఉన్నట్లు నాకేమీ కనిపించడంలేదు. అందులో objectionable గా ఉండాల్సిన విషయము ఏమీలేదు. వెనుకటిచట్టాన్ని liberalise చేశాము. ప్రభుత్వముయొక్క పద్ధతులను మార్చడానికి ప్రజలకు హక్కుఉన్నది. ఉద్యోగస్తులుగాని, ప్రభుత్వముగాని ఏదైనా దుర్మార్గముగా చర్యలు తీసుకుంటే, హైకోర్టుకు వెళ్ళి మీరున్యాయమును స్థాపించుకోవడానికి హక్కు ఇచ్చాము. ఈహక్కు సర్వులకు, అన్నిపార్టీలవారికి ఇచ్చాము. అలాంటి పరిస్థితులలో దీనిని సెలక్టు కమిటీకిగాని, ప్రజాభిప్రాయానికిగాని పంపించడమువల్ల కాలహరణము తప్ప ఫలితము ఏమీఉండదు. అందువల్ల దీనిని సెలక్టు కమిటీకి పంపాల్సిన అవసరములేదు. దీనిని వెంటనే pass చేయాలని కోరుతున్నాను.

Mr. SPEAKER: The question is "That the Bill be circulated for eliciting public opinion till September end".

The motion was declared lost.

Sri P. Sundarayya demanded a poll and the House divided thus:

AYES.

1. Sri Vavilala Gopalakrishnayya.
2. Sri G. Suryanarayana.
3. Sri B. Adinarayana.
4. Sri B. Rathnasabhapathy.
5. Sri M. Nagi Reddi.
6. Sri P. Satyanarayana.
7. Sri Mahammad Tahseel.
8. Sri V. Visweswara Rao.
9. Sri G. Yellamanda Reddi.
10. Sri G. Nageswara Rao.
11. Sri Pillalamarri Venkateswarlu.
12. Sri B. Sankarayya.
13. Sri S. Vemayya.
14. Sri P. Sundarayya.

NOES.

1. The Hon. Sri N. Sanjeeva Reddi.
2. Sri P. Ranga Reddi.
3. Sri K. Venkataratnam.
4. Sri Vijaya Bhaskara Reddi.

29th February 1956]

Noes—(Contd.)

5. Sri Kalluru Subbarao.
6. Srimathi B. Rukmini Devi.
7. Sri P. Bapayya.
8. Sri A. Bhagavantha Rao.
9. The Hon. Sri D. Sanjivayya.
10. The Hon. Sri A. B. Nageswara Rao.
11. Sri S. Brahmayya.
12. Sri Chitambara Reddi.
13. Sri Marupilla Chitti alias Appalaswami.
14. Sri V. Kurmayya.
15. Sri P. Thimma Reddi.
16. Sri K. Koti Reddi.
17. Sri P. Gunnayya.
18. Sri Gopalu Reddi.
19. Sri L. Lakshmana Das.
20. Sri Pragada Kotayya.
21. Sri T. Laksminarayana Reddi.
22. Sri E. Nagayya.
23. Sri M. Munuswami.
24. Sri Sanda Narayanappa.
25. Sri Kottapalli Punnayya.
26. Sri M. Pothuraju.
27. Sri T. Prakasam.
28. Sri Rajaram.
29. Sri T. Ramachandra Reddi.
30. Sri C. Ramakotaiah.
31. Sri Chowdari Satyanarayana.
32. Sri Reddi Kamayya.
33. Sri K. Santhappa.
34. Sri Rathnam.
35. Sri T. Veeraraghavulu.
36. Sri Nagineni Venkaiah.
37. Sri K. Venkataramanayya.
38. Sri C. P. Thimma Reddi.
39. Sri N. Srinivasa Rao
40. Sri A. C. Subba Reddi.
41. Sri Shaik Moula Saheb.
42. Sri P. Anthony Reddy.
43. Sri Raja Sagi Suryanarayana Raju.

Noes—(Contd.)

44. Sri Seshadri.
45. Sri P. Singarayya.
46. Sri Reddi Jagannadham.
47. Sri M. Matcharaju.
48. Sri B. Appa Rao.
49. Sri A. Lakshmunaidu.
50. Sri V. Kodandarami Reddi.
51. Sri P. Venkatasubbaiah.
52. Sri M. Venkataraju.
53. Sri T. Papa Rao.
54. Sri S. Ranganatha Mudaliar.
55. Sri R. B. Ramakrishna Raju.
56. Sri P. Narasimhappa Rao.

Ayes 14: Noes 56.

The motion was declared lost.

Mr. SPEAKER :—The question is :—"That the Bill be taken into consideration."

The motion was carried, and the Bill was taken into consideration.

Mr. SPEAKER :—The amendments given notice of by Sri P. Sundarayya and Sri S. Vemayya to sub-clause (1) are identical. They may be moved first.

Sri S. VEMAYYA :—Sir, I move the following amendment to sub-clause (1) of Clause 3.

"Delete the words 'or about to be conducted' in line 3 of sub-clause (1) of Clause 3"

The amendment was duly seconded.

Sri P. SUNDARAYYA :—Sir, I move the following amendment to Sub-clause (1) of Clause 3 :—

"In line 3 delete the words 'or about to be conducted'.

The amendment was duly seconded.

Sri PILLALAMARRI VENKATESWARLU :—Sir, I move the following amendment :—

"For the words 'by order, stating the grounds on which they consider the performance objectionable, prohibit the performance' in sub-clause (1) of Clause 3, substitute the following :—

"put in a petition before the District Judge to obtain orders for prohibiting the performance and on the filing of such petition, the District Court shall issue notice to the parties concerned and decide the petition on merits after such enquiry as is found necessary."

The amendment was duly seconded.

Sri S. VEMAYYA :—Sir, I move the following :

"Delete the following words in sub-clause (4) of Clause 3"

"and a written or printed notice thereof may be affixed at any place adapted for giving information of the order to the persons intending to conduct or take part in the performance so prohibited or to the owner or occupier or any person having the use of the place in which such performance is intended to be conducted."

The amendment was duly seconded.

Mr. SPEAKER :—Amendments moved :

1. "Delete the words 'or about to be conducted' in line 3 of sub-clause (1) of Clause 3.

2. "In line 3 delete the words 'or about to be conducted."

3. "For the words 'by order, stating the grounds on which they consider the performance objectionable, prohibit the performance' in sub-clause (1) of Clause 3, substitute the following :

   "put in a petition before the District Judge to obtain orders for prohibiting the performance and on the filing of such petition, the District Court shall issue notice to the parties concerned and decide the petition on merits after such enquiry as is found necessary".

4. Delete the following words in sub-clause (4) of Clause 2 :

   "and a written or printed notice thereof may be affixed at any place adapted for giving information of the order to the persons intending to conduct or take part in the performance so prohibited or to the owner or occupier or any person having the use of the place in which such performance is intended to be conducted.

Now the main clause and the amendments are before the House for discussion.

Sri PILLALAMARRI VENKATESWARLU:—అధ్యక్షా ! ఈబిల్లు యొక్క ఆశయాలతో అంగీకరించేటటువంటి వారు అందరూ కూడా దీంట్లో వున్న

టువంటి కొన్ని provisions ను సమర్థించే స్థితిలో మాత్రం ఉండదనుకుంటాను. జిల్లా కలెక్టరు ఆర్డరు pass చేయడము, ఆ జిల్లాకలెక్టరుదగ్గరే మళ్లా petition పెట్టుకోవడము అనేది ఈనాడు బిల్లులో వున్న పద్ధతి. ఇదిగాకుండా ఒక performance ను నిషేధించవలసివస్తే, నిషేధించేముందు ఏంచేయాలి అనే procedure దీంట్లో మేము suggest చేస్తూవచ్చేము.

Mr. SPEAKER :— Instead of the Government by order prohibiting it this amendment seeks that the Government should approach the District Court for an order.

Sri PILLALAMARRI VENKATESWARLU :— ప్రదర్శనలను నిషేధిస్తూ orders చేయదలిస్తే ఏజిల్లా జడ్జివద్దరో, నిషేధానికిముందు ఒక petition పెట్టుకుంటే పార్టీలువచ్చి explain చేసుకోడానికి అన్నివిధాలా అవకాశం వుంటుంది. లేకపోతే Collector ప్రదర్శనను నిషేధిస్తూ order ను pass చేయడం జరుగుతుంది. అలాజరగకుండా వుండాలనే మా వుద్దేశ్యం. ఈ నాడు పార్టీలువచ్చి చెప్పుకోనేందుకు అధికారంలేకుండా పోతున్నది. Sudden గా మధ్యలో వుండే బుర్రకథను ఆపివేస్తూ కలెక్టరుగారు ఉత్తరువులు జారీచేయడం దానికి preparations అన్నీ అయిపోయిన తరువాత, అనేకమంది ప్రజానీకం సమావేశమైన తరువాత, వారంతాకూడా నిరుత్సాహంతో పోవడం జరుగుతున్నది. అలాకాకుండా ముందే ఫలానిది మీరు చేయడానికి వీలులేదని చెప్పినట్లయితే యేజిల్లా కోర్టులోనో petition పెట్టుకుంటే గవర్నమెంటు తరఫునకూడా వాదించుకోవచ్చును. జిల్లాజడ్జివగ్గరో ఎవరివగ్గరో వాదించి తేల్చుకోవడం అవసరం అనేటటువంటి అభిప్రాయంతోనే యీ amendment ప్రతిపాదించడం జరుగుతున్నది. లేకపోయినట్లయితే Collector స్వయంగా నిషేధాజ్ఞలు చేస్తారు ఈబిల్లు అంతాకూడా I. P. C. లోని Section 124 ను ముడితైనవాటిని కాపీకొట్టి తయారుచేసినట్లున్నారు. పూర్తిసర్వాధికారాలు కలెక్టరుకు ఇచ్చి, కలెక్టరుకు తనయిష్టమువచ్చినట్లు చేసేందుకు అవకాశాలు దీనిలో కల్పిస్తున్నారు. అందువల్ల కలెక్టరుగాని, Government గాని ఎవరైనాసరే దీనిని నిషేధించాలనుకొన్నప్పుడు జిల్లాకోర్టుకు పోయి దీనిని నిషేధించరాదనే petition పెట్టుకొనవచ్చుననే అవకాశం ఉండేటట్లయితే justice జరగడానికి వీలుంటుందనే ఉద్దేశంతో ఈ amendment ను సూచించినాము.

Sri P. SUNDARAYYA :—అధ్యక్షా, Sub-clause (1)లోని మూడవ line లో ఉన్న "or about to be conducted" అనే మాటలు తీసివేయమని మా సవరణ. కలెక్టర్ల అధికారం గురించి సెక్షను 4 లో ఉన్నది. Breach of Peace నుంచి కాపాడేదానికోసం కావలసిన చర్యలు తీసుకొనే విషయంకూడా సెక్షను 4 లో ఉన్నది. కాని ఇప్పుడు నాటకాలను నిషేధించే సమస్య వస్తున్నది. ఏదోనాటకాన్ని నిషేధించాల్సి వచ్చినపుడు ముందు నాటకం వ్రాయాల్సి ఉంటుంది. దీనికి సెక్షన్ 9, 10 లో ఇటువంటి నాటకాలను వ్రాసినవిగాని, వ్రాయబోతున్నటువంటివిగాని లేకపోతే conduct చేయబోతున్న నాటకాల కాపీలు పంపించమని ఆజ్ఞాపించే అధికారం ప్రభుత్వం తీసుకొంటున్నది. అలాంటప్పుడు నాటకం నిషే

ధించాలంటే నిషేధించవచ్చు. దానికోసం High Court కు పోయి ఎక్కడ ఏమి చేయదలచుకొన్నా ప్రభుత్వం చేయగలదు. అది జరిగిన నాటకం అయితే ప్రభుత్వానికి ఒక అభిప్రాయానికి రావడానికి అవకాశం ఉండవచ్చు. కాని ఇకముందు వేయబోయే నాటకాన్ని గురించి ఏకైక ముందుగా నిర్ణయించగూడదని కోరుతున్నాను. మనం నిషేధించే నాటకాన్ని గురించి నిషేధించే పుస్తకాలను గురించి మాట్లాడడంలేదు. దానిని గురించి ఇంకో బిల్లులో ఇంకోచట్టంలో ప్రభుత్వానికి అధికారంఉంది. Objectionable matter ను నిషేధించే దానికి వేరే procedure ఉంది. దానికివేరే Act ఉంది. ఇక్కడ మనం 'about to be conducted' అనేమాటలను గురించి మాట్లాడుతున్నాము. Definition clause ను మనం చూసినపుడు "objectionable performance means that which is likely to incite or encourage any person to be so" అని ఉన్నది. నాటకాన్ని ఆడకుండానే అది ప్రజలను incite చేస్తుందా, లేక encourage చేస్తుందా? దానిని ప్రభుత్వమే గ్రహించడం మొదలు పెట్టితే అది subjective గా ఉంటుంది. Objective గా నిజంగా నాటకముగాని నాటకములోని మాటలుగాని ఉద్రేకము కల్గిస్తున్నవా లేదా అనే సంగతి నాటకప్రదర్శనం ఒక పర్యాయము అయిన తరువాత చెప్పగలముగాని అటువంటిదేమీ లేకుండానే ప్రభుత్వమే ముందుగా తనంతటతానే వేయబోయే నాటకాలవల్ల ఎటువంటి ప్రమాదం సంభవిస్తుందో ఊహించి చర్యతీసుకోవడం అన్నది సక్రమంగా ఉండదు. ఇక ఏరకంగా శాంతికి భంగకరము అవుతుందనే విషయాన్ని గురించి తరువాత clause లో తీసుకోవచ్చు. నిజంగా 'objectionable matter' అన్నప్పుడు దానిని conduct చేసినతరువాత అటువంటివి వచ్చినపుడు దానిని గురించి చర్యతీసుకోవడం అవసరంగాని ముందుగానే incite చేస్తుందని ఊహించి నిషేధించడం తరువాత హైకోర్టుకుపోవచ్చుగదా అని అనడం సమంజసంగాలేదు. హైకోర్టుకుపోవడం అన్నది తేలికైనవిషయం కాదు. ప్రభుత్వం నిషేధించి తరువాత High Court కు పోయేదానికన్న, నిజమైన పద్ధతిలో ఏదైన Government చేయదలచుకొంటే ఒక Advisory Committee ని వేసిగాని లేకపోతే హైకోర్టుకు పంపించి 'whether it is objectionable; whether it is likely to incite or encourage;' అనేవిషయంలో హైకోర్టు అభిప్రాయం తీసుకొన్నతరువాత ప్రభుత్వం నిషేధించితే అభ్యంతరంలేదు. నాటకము వేసినతరువాత దానియొక్క ఫలితాలవల్లనిర్ణయానికి రావటానికిఎక్కువ అవకాశం ఉంటుంది. 'ఇకముందు వేయబోయే నాటకాలకు అధికారంఇవ్వము' అంటే ప్రభుత్వం తన యిష్టంవచ్చినపుడు నిషేధించటానికి అవకాశం ఉంటుంది. తరువాత హైకోర్టుకువెళ్ళి న్యాయం తెచ్చుకోవడం అన్నది చాలా చిక్కువిషయం. కాబట్టి about to be conducted అనే దాంట్లోనుంచి about అనే పదము తీసివేస్తే ఏమీ ఆటంకం ఉండదు. కాబట్టి దానికి అంగీకరిస్తారని నేనుకోరుతున్నాను.

The Hon. Sri N. SANJEEVA REDDI:— అధ్యక్షా, దీనిలో క్రొత్తవిషయం ఏమీలేదు. జరిగేవిషయాలేవో జరిగిన తరువాత చర్యతీసుకోవడం కొంతప్రమాదం సంభవిస్తుందని తెలిసినపుడు preventive గా ఏదైనా చర్య తీసుకోవడం అత్యవసరము. ప్రతిచట్టంలోను, Penal code లో గాని, మరి ఇంకోచట్టంలోనైనాగాని ఇలాంటిది ఉంటుంది. ఇలాంటి నేరాల విషయంలో preventive action తీసుకోవడం అత్యవసరం. ప్రమాదం సంభవించినతరువాత

ban చేయటం అన్నది administration కు మంచిది కాదని నేను అనుకొంటు న్నాను. ఇందులో 'performance conducted or about to be conducted' అని ఉన్నది. ఇలాంటి ప్రమాదము వస్తుందని మనకు తెలుసు. ఎవరో Mr. X ను అవహేళనచేస్తూ ఈ నాటకము వేస్తే ప్రమాదము సంభవిస్తుందని మనకు తెలిసినపుడుకూడా ఎలాంటిచర్య తీసుకోకుండా performance conduct అయ్యేవరకు చూస్తూకూర్చోవడం అంతమంచిదికాదు. అది ఎప్పుడు, ఏచట్టమూ ఒప్పుకోదు. ప్రమాదం సంభవిస్తుందని తెలిసినపుడు ఇలాంటిచర్య తీసుకొంటారేగాని ఎవరో బొబ్బిలికథ బుఱ్ఱకథ చెబుతున్నారంటేగాని లేకుంటే, సీత, సావిత్రిని గురించి నాటకం వేస్తున్నారంటేగాని నిషేధిస్తారనికాదు. 'Objectionable' అయినందువల్ల ప్రమాదం సంభవిస్తుందన్నప్పుడుగాని, లేకుంటే ఒకరిని తిట్టడంవల్ల ఎవరికైనా వారికి కోపమువస్తుందని వారు వీరు కలహపడతారని తెలిసినపుడు objection చేస్తారే గాని ఏదో మామూలుగా అధికారం దుర్వినియోగంచేయాలంటే ఇందుకోసమే పనిలేకుండా కూర్చోవలసివుంటుంది. అందుచేత తప్పకుండా ఇది ఉంచవలసిన అగత్యం ఉన్నది.

Mr. SPEAKER :—I am now putting all the amendments to the vote of the House. The question is—

1. "Delete the words 'or about to be conducted' in line 3 of sub-clause (1) of Clause 3.
2. "In line 3 delete the words 'or about to be conducted'".
3. "For the words 'by order, stating the grounds on which they consider the performance objectionable, prohibit the performance' in sub-clause (1) of Clause 3, substitute the following:

   "put in a petition before the District Judge, to obtain orders for prohibiting the performance and on the filing of such petition, the District Court shall issue notice to the parties concerned and decide the petition on merits after such enquiry as is found necessary."

4. Delete the following words in sub-clause (4) of Clause 2 :

   "and a written or printed notice thereof may be affixed at any place adapted for giving information of the order to the persons intending to conduct or take part in the performance so prohibited or to the owner or occupier or any person having the use of the place in which such performance is intended to be conducted."

The amendments were lost.

Mr. SPEAKER :—The question is : "That clause 3 do stand part of the Bill."

The motion was carried.

Mr. SPEAKER :—Sri Vavilala Gopalakrishnayya has given a notice of an amendment to add a separate clause as clause 3 (a).

Sri VAVILALA GOPALAKRISHNAYYA :—Sir, I move that the following may be added as Clause 3 (a) :—

"In every District an Advisory Committee on objectionable performances will be constituted with the District Collector as the Chairman and four persons who are well acquainted with Dramatic Art and Literature. The term of the Committee will be three years."

ఇప్పుడు ఈబిల్లు pass అవుతుంది కాబట్టి ఇందులో Collector కు సలహా ఇవ్వడానికి ఎవరైనా ఉండాలి. Drama art తెలిసినవాళ్ళు దానిని గురించి విచారణచేసి సలహాలిస్తే [illegible] ఉంటే నాటకానికి ఇబ్బంది [illegible] ఉంటుంది. ఆ administration కు [illegible]. కాబట్టి [illegible] బాగుంటుందని నేను వారికి ఒక amendment సూచించాను.

Sri PILLALAMARRI VENKATESWARLU :— అధ్యక్షా, నేను ఈ సవరణను బలపరుస్తున్నాను. ఇది చాలా అవసరమైన చిన్న సవరణ. Advisory Committee అనేది ఒకటిఉండాలి. అదిప్రతిజిల్లాలో కాకపోయినా రాష్ట్రం మొత్తంమీద ఒక Advisory Committeeఉంటే బాగుంటుందనే మాఅభిప్రాయం. ఏదైనా నిషేధించదలచుకొంటే Chief Secretary గాని లేక Government ఉద్యోగస్థులుగాని సర్వము తెలిసినవాళ్లు అని start కావడంకంటే, వీధినాటకాల విషయంలో కొంచెము పాండిత్యం ఉన్నటువంటివాళ్ళ సలహా తీసుకొంటే బాగుంటుందనే ఉద్దేశ్యంతోనే ఈ సవరణ సూచించబడింది. ప్రతిచాంట్లోను Advisory Committee ఉన్నవిషయం మనకు తెలిసినదే. ప్రతి జిల్లాలోను Advisory Committee ని నియమించడం ఇబ్బంది అయ్యేటట్లయితే కనీసం రాష్ట్రానికొక Advisory Committee ని నియమించడం అవసరం. దేనినైనా నిషేధించాలంటే మరిన్నింటైనా ప్రతీది చదివే అవకాశం వాళ్లకుకూడా ఉండదు. క్రిందనుంచివచ్చే రిపోర్టులమీద ఆధారపడి వారు ఇవన్నీ చేయాల్సిన అవసరం ఉంటుంది. అందువల్ల వీటన్నిటిమీద expert opinion లాంటిది రావడం అవసరం. అందువల్ల ఈ angle నుంచి కొంచెం ఆలోచించి, ఇదేదో opposition party చెప్పుతున్నది నేను వినను అని కాకుండా, కనీసం రాష్ట్రానికంతకు ఒక Advisory Committee ని నియమించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. లేకపోయినట్లయితే అనేక డ్రామాలు ఉన్నాయి. ఒకప్రక్క మంత్రులు బాగున్నాయి అనుకొన్న నాటకాలు, ఏ ఉద్యోగస్థులకో నచ్చకపోవడంవల్లనో, లేక ఏకారణంవల్లనో నిషేధించడంజరిగే ప్రమాదంవుంది.

Mr. SPEAKER :—Amendment moved—

Substitute the following as Clause 3(a) :—

"In every District an Advisory Committee on Objectionable Performances will be constituted with the District Collector as the

Chairman and four persons who are well-acquainted with Dramatic Art and Literature. The term of the Committee will be three years."

The Hon. Sri N. SANJEEVA REDDI:–అధ్యక్షా, అవి చదవటానికి మాకు time లేకపోయి అలాంటి ఇబ్బందులు వస్తాయికాబట్టి చదవడానికి వేరే కమిటీ ఉండాలని చెప్పుతున్నారు. అలాంటి పరిస్థితులువస్తే, ఈచట్టములో అది చేర్చకపోయినా ఫరవాలేదు. ఎవరిసలహాలైనా పొందవచ్చు. ఏదో ఒకనాటకము బాగాలేదనుకొని ఉద్యోగస్తులనుంచి రిపోర్టు వస్తుందనుకోండి. అదిచూడడానికి నాకు time లేకపోవచ్చు. అప్పుడు వెంకటేశ్వర్లుదగ్గర ఉన్నారనుకోండి. 'ఏమయ్యా ఇట్లు చెప్పుతున్నారు, ఇది కొంచెంచూడు, నాకు time లేదు, ఇదిచదివి నాకు సలహా ఇవ్వమని, వారిసలహాతీసుకొంటే ఆక్షేపణేమీ ఉండదు. కనుక compulsoryగా ఏదో ఒక కమిటీపెట్టి దానికి refer చేయడం అనేది అవసరమవుతుంది. ఇప్పుడది పెట్టవలసిన అవసరము లేదు. అలాంటి సలహాని సహాయమూన్ని, ఏమి తునీసక్నైనా తీసుకోవచ్చు. ఏమైనా పర్యవచ్చు నేను ... ం, అవసరమైతే తప్పకుండా ఎవరో ఒకరి సలహాపుచ్చుకొంటామని తెలియజేస్తున్నాను.

Mr. SPEAKER :—The question is :

Substitute the following as Clause 3(a) :—

"In every District an Advisory Committee on Objectionable Performances will be constituted with the District Collector as the Chairman and four persons who are well-acquainted with Dramatic Art and Literature. The term of the Committee will be three years."

The motion was declared lost.

Sri P. Sundarayya demanded a poll and the House divided thus :—

AYES.

1. Sri Vavilala Gopalakrishnayya.
2. Sri G. Suryanarayana.
3. Sri B. Audinarayana.
4. Sri M. Nagi Reddi.
5. Sri P. Satyanarayana.
6. Sri Mahammad Tahseel.
7. Sri V. Visweswara Rao.
8. Sri G. Yellamanda Reddi.
9. Sri G. Nageswara Rao.
10. Sri Pillalamarri Venkateswarlu.
11. Sri B. Sankarayya.
12. Sri S. Vemayya.
13. Sri P. Sundarayya.

NOES.

1. The Hon. Sri N. Sanjeeva Reddi.
2. Sri Vijaya Bhaskara Reddi.
3. Sri K. Venkataratnam.
4. Sri P. Ranga Reddy.
5. Sri Kalluru Subba Rao.
6. Sri A. Bhagavantha Rao.
7. Sri P. Bapayya.
8. The Hon. Sri D. Sanjeevayya.
9. The Hon. Sri A. B. Nageswara Rao.
10. Sri S. Brahmayya.
11. Sri Y. Channaiah.
12. Sri Chitambara Reddi.
13. Sri Marupilla Chitti alias Appalaswamy.
14. Sri T. Gopalakrishnayya.
15. Sri K. Koti Reddi.
16. Sri P. Thimma Reddi.
17. Sri V. Kurmayya.
18. Sri P. Gunnayya.
19. Sri Gopalu Reddi.
20. Sri Pragada Kotaiah.
21. Sri L. Lakshmana Dass.
22. Sri T. Lakshminarayana Reddi.
23. Sri B. G. M. A. Narasinga Rao.
24. Sri Sanda Narayanappa.
25. Sri M. Pothu Raju.
26. Sri T. Prakasam.
27. Sri Rajaram.
28. Sri T. Ramachandra Reddi.
29. Sri C. Ramakotaiah.
30. Sri Bojja Appalaswami.
31. Sri Reddi Kamayya.
32. Sri K. Santhappa.
33. Sri Rathnam.
34. Sri G. Ramaswami Reddi.
35. Sri Nakka Venkataiah.
36. Sri K. Venkataramanayya.
37. Sri C. P. Thimma Reddi.
38. Sri B. Subba Rao.
39. Sri A. C. Subba Reddi.

Noes—(Contd.)

40. Sri Sheik Moula Saheb.
41. Sri P. Anthony Reddy.
42. Sri Raja Sagi Suryanarayana Raju
43. Sri Seshadri.
44. Sri M. Venkataraju.
45. Sri V. Kodandarami Reddi.
46. Sri P. Venkatanarayanappa.
47. Sri S. Ranganatha Mudaliar.
48. Sri R. B. Ramakrishna Raju.

Ayes 13: Noes 48.

The motion was declared lost.

Clause 4.

Sri S. VEMAYYA :—Sir, I am not moving my amendment to sub-clause (1) of Clause 4.

Sub-clause (2).

Sri S. VEMAYYA :—Sir, I move the following amendment :—

"For the word 'two' in sub-clause (2), substitute the word 'one'.

అధ్యక్షా, 4వ క్లాజు, 2వ sub-section లో, ఏదైనా ఒక order pass చేసినప్పుడు, అది రెండు మాసాలవరకు అమలులో ఉంటుందని చెప్పబడింది. ఇది రెండు మాసాలు కాకుండా, ఒక మాసమువరకు అమలులో ఉంచి తదుపరి దానిని lift చేస్తే బాగుంటుందనే ఉద్దేశముతో sub-section (2)కు, sub-section (3)కు ఈ రెంటికికూడ ఇదే విధముగా సవరణ ప్రతిపాదించాను. గవర్నమెంటుకు దీని వల్ల ఇబ్బంది వచ్చేటటువంటి పరిస్థితి ఏమిలేదు. స్వల్పకాలములోనే ఈనిషేధాన్ని తొలగించవచ్చు. కాబట్టి రెండు మాసాలకు బదులు ఒక మాసము ఉండవలెననే సవరణ ఒప్పుకోవలెనని మీ ద్వారా కోరుతున్నాను. ఈ సవరణ సబబుగాఉన్నది కాబట్టి దీనికి ఏమీ objection ఉండదని నేను నమ్ముచున్నాను.

The amendment was duly seconded.

Mr. SPEAKER :—The question is :—

For the word 'two' in sub-clause (2), substitute the word 'one'.

The amendment was lost.

Sub-clause (3).

Sri S. VEMAYYA :—Sir, I move the following amendment:—

"For the word 'two' in line 6 of sub-clause (3), substitute the word 'one'.

The amendment was duly seconded.

Mr. SPEAKER :—The question is :—

29th February 1956]

"For the word 'two' in line 6 of sub-clause (3), substitute the word 'one'.

The amendment was lost.

Mr. SPEAKER:—Mr. Sundarayya, this is the proper place for moving the proviso you have given notice of. Please move your proviso.

Sri P. SUNDARAYYA :—Sir, I move that the following proviso be added :—

"No order under sub-section 1 shall be passed without giving a reasonable opportunity to the organizers or other principal persons responsible for the conduct of the performance or to the principal persons taking part in such performance or to the owner or occupier or any person having the use of the place in which such performance is intended to be conducted, to show cause why the performance should not be prohibited."

అధ్యక్షా, నేను యీసవరణ చాలాగట్టిగా ప్రతిపాదిస్తున్నాను. ఈ విషయములో చెప్పదలచుకున్నదేమిటంటే, నాటకాలను నిషేధించే హక్కును ప్రభుత్వము తీసుకుంటున్నప్పటికినీ, నాటకాలు వ్రాసేవారియొక్క అభిప్రాయాలను ప్రభుత్వము తీసుకుని, వారికి reasonable time యిచ్చి, వారియొక్క explanation తీసుకున్న తరువాతనే, వాటిని నిషేధించడమనేది చేశారు. కాని యిక్కడ కలెక్టరుకు temporary అధికారము అనే పేరుతో వారికి అధికారము యిస్తున్నారు. కలెక్టరుకు "Breach of peace" అనేదానికి 44 వ సెక్షను క్రింద అధికారము యిదివరకేవున్నది. దీనితో పాటు వేరేవిధముగాకూడ యిలాంటి నాటకాలను నిషేధించే హక్కు కలెక్టరుకు యిస్తున్నారు. ఇంతవరకున్నా Sir Tej Bahadur Sapru యొక్క దయవల్ల బ్రిటిషుసామ్రాజ్యములోగూడ సర్వవ్యాపకముగా 144 వ సెక్షను క్రింద "Breach of peace" అనే సాకుతో, నాటకాలను నిషేధించటానికిగూడ, సర్వవిధములుగా కలెక్టరుకు హక్కు ఉండనేఉన్నది. "Breach of peace" అని అనుకున్నప్పుడల్లా, 144 వ సెక్షను బహువిస్తరణగా తరచు ఉపయోగిస్తూ వస్తున్నారు. "Breach of peace" అనేది తటస్థించినా తటస్థించకపోయినా, తటస్థిస్తుందని ఊహించినా, కలగన్నా, దానికొఱకు ఉపయోగించటానికి 144 వ సెక్షను క్రింద హక్కు కలెక్టరుకు ఉండనేఉన్నది. ఆ సెక్షను సర్వవ్యాపకముగానే ఉంటున్నది. కాని ప్రైవేటుగా ఏయింట్లోనైనా రహస్యముగా ఏ ఇరవైమందో, ముప్పైమందో, ఒకనాటకమునకు re-hearsals జరుపుకునేటప్పుడుకూడ, అది "Breach of peace" అని పేరుపెట్టి, ఆ నాటకమును నిషేధించటానికి హక్కు యిప్పుడు కలెక్టరుకు వస్తున్నది. నాటకమును జరుపుకునే యిల్లు, రాత్రిగాని, పగలుగాని, ఎప్పుడుపడితే అప్పుడు పోలీసులు వెళ్లి సోదాచేయటానికి, బలము ఉపయోగించినా, ఉపయోగించకపోయినా, 8 వ క్లాజు క్రింద వారికి అధికారముకూడ లభిస్తున్నది. ఇది కేవలము 'Breach of peace' అని, శాంతిని కాపాడటానికి అని ఒక్కటే ఉద్దేశ్యముతో ప్రభుత్వము యీ అధికారము యివ్వవలసివచ్చినట్లయితే, కలెక్టరుకు అప్పుడు శాంతికి భంగముకలుగు

తుందేమోనని ఆయనకు తోచినప్పుడల్లా 144 వ సెక్షనుక్రింద general గా అధికారము ఉన్నప్పుడు, మరల నాటకాలను నిషేధించటానికి యీ బిల్లు ద్వారా ప్రత్యేక అధికారము, హక్కు యివ్వవలసిన అవసరములేదు. ఎందుకంటే, 144 వ సెక్షనుక్రింద సర్వాధికారము, సర్వవ్యాపకముగా కలెక్టరుకు ఉండనేవున్నది. మరల యీ ప్రత్యేకహక్కు, అధికారము యివ్వవలసిన అవసరము యేమివచ్చింది ? నాటకాలను నిషేధించటానికికూడ హక్కువుంటే, కళాప్రపంచములో కలెక్టరు జోక్యము కలిగించుకోటానికి వీలుంటుంది. ప్రత్యేకముగా ఏ Advisory Committee గూడ లేకుండాచేసి, ప్రభుత్వమే నాటక ప్రదర్శకులకు reasonable opportunity యివ్వకుండానే, నిషేధించకూడదని యిదివరకు ఒక క్లాజును మనము పెట్టుకున్నప్పుడు, యిప్పుడు ఒక డొంకతిరుగుడుమార్గాన అధికారము యివ్వవలసిన అవసరములేదు. అందుచేత ఒకవేళ నిజముగా యిలాంటి అధికారము యివ్వవలసివస్తే, ప్రభుత్వము యిదివరకు నాటకాలువేసేవారికి వారి అభిప్రాయాలు, explanation చెప్పుకోటానికి అవకాశాలు ఏవిధంగా యిస్తూ వచ్చారో, అదేవిధముగా యిప్పుడుగూడ యివ్వవలసిందేనని నేను సూచిస్తున్నాను. అందుచేత 'Breach of peace' అనేదానిని కాపాడుకోటానికి మార్గాలు ఏమిటి అని మంత్రిగారు అడిగారు. దానికిబదులుగా, కలెక్టరును 144 వ సెక్షనుక్రింద సర్వాధికారము సర్వవ్యాప్తముగా ఉండనేవున్నదిగదా, 'Breach of peace' సంభవిస్తుందేమోనని అనుమానము ఆయనకు కలిగేయెడల, అప్పుడు 144వ సెక్షను ఉపయోగించవచ్చునుగదాఅని చెప్పాను. ఎప్పుడూకూడ కలెక్టరుకు నాటకాలను నిషేధించటానికోసము temporary అధికారము, హక్కు ప్రభుత్వం యివ్వనే యివ్వదు. అటువంటిది యిప్పుడు యీప్రభుత్వము కలెక్టరుకు యివ్వదలుస్తున్నది. అది temporary అధికారము, అదికూడ, రెండునెలలకుమాత్రమే, అని పేరుపెట్టారు. అయితే, దానిలోనిభావము రెండునెలలనియేనా అని అడుగుతున్నాను. కాదనిమాత్రము నేను చెప్పగలను. మొదట 'రెండునెలలవరకు'' అని టెంపొరరీగా నిషేధిస్తాడు, ఆతరువాత మరి రెండునెలలు అంటాడు. అటుపైన యింకొక రెండునెలలని అంటాడు. ఈవిధముగా రెండేసినెలలప్రకారము ఎంతకాలమైనా పొడిగించుకునిపోవడానికి కలెక్టరుకు మూడవ సబుసెక్షనుక్రింద అవకాశము కలిగిస్తున్నది యీప్రభుత్వము. బహుశః యీబిల్లు draft చేసినవారు ఆవిధముగా పొరబాటుగా draft చేశారో, లేకపోతే యీవిషయము మంత్రిగారు పరిశీలించకుండానే యీబిల్లును తయారుచేయించి తీసుకొనివచ్చి ప్రవేశపెట్టారో, ఇందులో ఏదోఒకటి జరిగివుండాలి. ఏదో పొరబాటు జరిగిందని చెప్పకతప్పదు. నిజానికి దేశములో శాంతిని కాపాడటానికి వేరే 144 వ సెక్షను ఉంటున్నప్పుడు, యీబిల్లులో యీసెక్షను అవసరములేదని అంటున్నాను. కలెక్టరుకు శాంతినికాపాడటానికి హక్కు ఒకవిధముగా కలిగించినపుడు మరల యీ రెండవహక్కుయొక్క అవసరము ఏమిటి ? ఒకవేళ యేకారణముచేతనైనా, ఏనాటకాన్నిఅయినా ప్రభుత్వము నిషేధించాలంటే, కలెక్టరు తనకు యిష్టంవచ్చినట్లుగా వ్యవహరించకుండా, ఒకవేళ ఆవిధంగా వ్యవహరిస్తే, ఆయన సంజాయిషీ తీసుకోటానికి వీలుగా, యీ Sub-Section (3) వేరుగా బిల్లులో పెట్టవలసివుంటుంది. ఎందుకంటే, temporary అన్నప్పుడు Sub-Section (1)సరిపోతుందికాని,

మరల దానిని పొడిగించడానికి రెండు నెలలు, అది చాలకపోతే, మరొక రెండు నెలలు, అదికూడ చాలకపోతే యింకొక రెండునెలలు యీవిధంగా పొడిగిస్తూ పోవడమనేది కలెక్టరుకు యివ్వవలసిన అవసరములేదు. నిజంగా, ఏనాటక మైనా ప్రజలలో అంత ఉద్రేకము కలిగించే యెడల, ప్రభుత్వమే వెంటనే సెక్షనును ఉపయోగించుకొని, దాన్ని మొదట్లో కాకపోయినా, కలెక్టరు నిషేధించిన రెండునెలల తరువాతగాని, అంతకులోపుగాగాని, ఆప్రదర్శకుల సంజాయిషీని తీసుకొని, గజెటు నోటిఫికేషను చేస్తే సరిపోతుందిగదా. ఈ విధముగా చేయకుండా రెండేసి నెలలకొకపర్యాయము నిషేధింపు ఉత్తరువులు యిస్తూ, పొడిగిస్తూ కలెక్టరుకు యిష్టమువచ్చినంతకాలము నెట్టుతూ పోవడము ఎందుకు? అందులో ప్రయోజనము యేమిటి? కాబట్టి యీ విధముగా కాలము పొడిగిస్తూ పోవడమనేది సక్రమమైన మార్గముకాదు. మంత్రిగారు నేనుచేసిన సూచనలు కొంచెము శ్రద్ధతో జాగ్రత్తగా ఆలోచించి, నాయొక్క సూచనలను అంగీకరిస్తారని ఆశిస్తున్నాను.

The amendment was duly seconded.

Mr. SPEAKER :—Amendment moved.

Add the following proviso :

"No order under sub-section (1) shall be passed without giving a reasonable opportunity to the organizers or other principal persons responsible for the conduct of the performance or to the principal persons taking part in such performance or to the owner or occupier or any person having the use of the place in which such performance is intended to be conducted, to show cause why the performance should not be prohibited.

The Hon. Sri N. SANJEEVA REDDI :— అధ్యక్షా, బిల్లులోఉన్న సెక్షను చూస్తే, చాలా simple గానే కనబడుతున్నది. కాని ఇందులో ఏదో ప్రమాదము ఉన్నదని సుందరయ్యగారు అంటున్నారు. వారు ఆ విధముగా భావించవద్దని నాకోరిక. కలెక్టరు తాత్కాలికంగానైనా, 144 వ సెక్షను ఉన్నప్పుడు, అది దీనికి ఎందుకు ఉపయోగించకూడదు, యిందులో మరల వేరేహక్కు గూడ ఎందుకు అని సుందరయ్యగారు అంటున్నారు. 144 వ సెక్షను all pervading, అది ప్రమాదకరమైన సెక్షను, అది ఎప్పుడుపడితే అప్పుడు ఉపయోగించేదికాదు, చాలాచెడ్డది అని చెప్పుతున్నప్పుడు, మరల దానినే ఉపయోగించమని మనము ఎందుకు కోరాలి? ఈబిల్లుకు సంబంధించినంతమటుకు, ఏదైనా ప్రమాదము కలుగుతుందేమో అని తోచినప్పుడు, దానిని వెంటనే నిలుపుదలచేయటానికి, అది గూడ రెండు నెలలవరకనే యీబిల్లులోని సెక్షను ద్వారా చర్య తీసుకోవచ్చు. తరువాత, అవసరమునుబట్టి, మరొక రెండు నెలలవరకూ extend కూడ చేసుకోవచ్చు. ఇటువంటి అధికారము ఎందుకు, యిది చాలా ప్రమాదకరమే, అన్నారు. దీనికి నేను చెప్పేది యేమిటంటే, యీరకముగా యితరవ్యక్తులను బూతుమాటలతో తిట్టుతూ నాటకాలు వేయడము జరిగితే, కలెక్టరు ప్రభుత్వానికి report చేస్తాడు అనుకోండి,

ఆరిపోర్టుమీద అవసరమనితోస్తే ప్రభుత్వము దాన్ని permanent గా ban చేయవచ్చు. కాని రిపోర్టువచ్చినప్పుడు, ప్రభుత్వము దాన్ని బాగుగా ఆలోచించి ఆర్డరుపంపటానికి కొంతకాలము పట్టుతుందిగదా. ఈలోపుగా అంటే యీ interim period లో దానిని examine చేయడము అంటే legal department examine చేయడము, తరువాత, Advocate-General కు పంపించి, దానికి legal opinion తీసుకోవడము, ప్రభుత్వము దానిని బాగుగా పరిశీలించి ఆర్డరు ప్యాసు-చేయాలి. అదిఅంతా చేయటానికి నిజముగా యేరెండు మూడు నెలలో పట్టుతుంది గాని, వెంటనే చేయటానికి వీలుకలుగదుగదా! అందుకొరకు యీపని అంతా జరిగి ఆర్డరుపోయేలోగా మరల ఆనాటకము ప్రదర్శించకుండా ఉండటానికి, రెండు నెలలకొకపర్యాయము time extend చేస్తూ పోవటానికి కలెక్టరుకు అధికారము యిస్తేగాని, యీనాటకను ప్రదర్శించకుండా చేయటానికి వీలుండదు. అదీగాక కలెక్టరుకు, యిందులో ప్రమాదము సంభవిస్తుందని తోస్తేనే, దాన్ని నిషేధించటానికి temporary గా మొదట రెండు నెలల వరకు ఉత్తరువులు యిస్తాడు. అది తప్పకుండా ప్రమాదము కలిగించేదేనని తెలిస్తేనే, దాన్ని permanent గా ban చేయడముకూడ జరగవచ్చు. ఒక ఉదాహరణ చెబుతున్నాను. వెంకటేశ్వర్లుగారు యిక్కడ వేషములు వేస్తున్నారనుకోండి. అప్పుడు ఏదో ప్రమాదము జరగబోతున్నది, వారందరు వస్తున్నారు, అని తెలిసినప్పుడు ఆనాటకము వేయకూడదు, ఆవేషాలు వేయకూడదు, వేస్తే ప్రమాదము జరుగుతుంది అని కలెక్టరుకు తోచవచ్చు. అప్పుడు ఆనాటకము రెండు నెలలదాకా వేయకుండా ఆపుదలచేసి ప్రభుత్వానికికూడ రిపోర్టువ్రాస్తాడు. ఏమనిఅంటే, యీవిధంగా ఫలానివారు ఫలానా చోటులో వేషాలువేయబోతున్నారు, వారుఅందరూ వస్తున్నారు, యిందువల్ల ప్రమాదము జరగబోతున్నది, ఆవిధంగా వేషాలు వేయడము చాల objectionable గా ఉన్నది, గనుక దాన్ని ban చేయవలసిన అవసరము ఉన్నది అని ప్రభుత్వానికి recommend చేస్తూ, రిపోర్టువ్రాస్తూ, దానిని రెండు నెలలదాకా, ఆయన ban చేస్తాడు. ప్రభుత్వము దానిమీద వెంటనే చర్యతీసుకోవాలిగదా. ఆనాటకమును బాగుగా examine చేయించటానికి departments కు పంపవలసిన చోట్లకు పంపించి, పరీక్షచేయించి, కలెక్టరువ్రాసింది reasonable గా ఉన్నదా లేదా అనేదికూడ చూచి, అది అంతా జరిగినతరువాతనే ప్రభుత్వము ఉత్తరువులు పంపగలుగుతుంది. ఈఆర్డరులు పోయేలోగా ఏరెండుమూడు నెలలో పట్టుతుంది కాబట్టి, యీలోపుగా వెంకటేశ్వర్లుగారు అలాంటి వేషాలు వేయకుండా ban చేసే అధికారము కలెక్టరుకు యీబిల్లుద్వారా యిస్తున్నాము. లోకల్‌గా అధికారముతో అక్కడఉండే అధికారి కలెక్టరు గనుక ఆయనకు యివ్వకపోతే ప్రభుత్వానికి పనిజరిగేది ఎట్లా? Temporary గానైనా ban చేయకపోతే ఆయన వేషాలు వేస్తూఉంటారు, ప్రమాదము సంభవిస్తూఉంటుంది. అందువల్ల కలెక్టరుకు అధికారము రెండు నెలలవరకు ban చేయవచ్చునని యిస్తున్నాము. అనుకున్న రెండునెలలలోనే, ప్రభుత్వము ఉత్తరువులు పంపలేకపోవచ్చు. రెండునెలలేకాదు, ఒక్కొక్కప్పుడు ఆరునెలలుగూడ పట్టవచ్చు. కాబట్టి యిటువంటి temporary గా ban చేసే అధికారము అయినా కలెక్టరుకు యివ్వకపోతే, దేశములో అశాంతి ప్రబలిపోతుందిగదా. ఈ రెండు

నెలలో affected party ప్రభుత్వానికి కలెక్టరు సరిగా, న్యాయముగా చేయలేదని appeal చేసుకొంటారుగదా! తరువాత ప్రభుత్వము చేసిందిగూడ అయన మధ్య పరిశీలిస్తే, కోర్టుకు వెళ్ళడానికి గూడ ఈబిల్లులో అవకాశము కలిగిస్తున్నాముగదా? ఇంతా జరిగేటప్పటికి కొంతకాలము పట్టుతుంది కాబట్టి, ఈ temporary అధికారము కలెక్టరుకు యివ్వటము అవసరము కాబట్టి యిస్తున్నాము. కాబట్టి సుందరయ్యగారు అనుకున్నంతపెద్దగా ఈబిల్లులోలేదు. ఇదియేదో emergency ని meet చేయడానికై, emergency provision క్రింద బిల్లులో చేర్చాము. ఇంతేగాని ఇప్పుడు దీన్ని తీసివేయడము ఎందుకు? Section 144 లాంటిది పోయి, దాన్ని వాడటము ఎందుకు? 144 వ సెక్షను చాలాప్రమాదకరమైనది ప్రతిపక్షములోనివారే చెప్పారుగదా! 144వ సెక్షనుయొక్క ఉపయోగాన్ని ఈ సెక్షనుద్వారా తీసుకుంటున్నాము. దీనికి ఎందుకు అడ్డుపెడుతున్నారో నాకు అర్థముకావడములేదు. కనుక యిప్పుడు బిల్లులో ఉన్నది ఉన్నట్లు గానే ఉండనివ్వండి కాబట్టి ఈ బిల్లును అంగీకరించవలసిందిగా కోరుచున్నాను.

MR. SPEAKER :—The question is:

Add the following proviso :

"No order under sub-section (1) shall be passed without giving a reasonable opportunity to the organizers or other principal persons responsible for the conduct of the performance or to the principal persons taking part in such performance or to the owner or occupier or any person having the use of the place in which such performance is intended to be conducted, to show cause why the performance should not be prohibited.

The motion was lost.

Sub-clause (1) of Clause 4 was put and carried.

Sub-clause (2) of Clause 4 was put and carried.

Sub-clause (3) of clause 4.

Sub-clause (3) was put and declared carried.

Sri P. Sundarayya demanded a poll to be taken. The motion was put to the House. By counting the heads, the Speaker declared that 49 voted for the motion and 12 against.

Sub-clause (3) was carried.

Sub-clause (4) was put and carried.

Clause 4 was put and carried.

CLAUSE 5.

Sri S. VEMAYYA :—Sir, I move the following amendment:—

Delete the following words in clause 5 :—

"or in such other manner as may be prescribed by rules made under Section 14, on the organizers or other principal persons responsible for the conduct of, or any person about to take part in the performance so prohibited, or on the owner or occupier or any person having the use of the place, in which such performance is intended to be conducted."

ఇక్కడున్నటువంటి ప్రమాదమేమిటంటే ఏదైనా ఒక order issue చేయవలసి వచ్చినప్పుడు notice serve చేసేవిధానంలో పార్టీలకు personal గా ఇవ్వకుండానే, అక్కడున్నటువంటి copy లో మాత్రం ఈ notice అక్కడ అంటించడమైనది, ఆ ప్రదేశంలో ఉన్న ఏదైనాకట్టుకు కరిపించామనో, లేక తలుపుకు అంటించామనో వ్రాసేస్తారు. అది అక్కడున్నవాళ్లకు తెలియకుండా పోవడంకూడా సంభవిస్తోంది. ఈ notice serve చేయడంలో పుట్టినట్లు రశీదు తీసుకునే విధానంగాని, ఇంకేదైనా విధానంగాని introduce చేస్తే బాగుంటుంది. అనేక సందర్భాలలో నోటీసు ఇచ్చారా, లేదాఅనేదికూడా తెలియదు. ఈ notice లు serve చేసే విధానం ఉపముఖ్యమంత్రిగారికి కూడా బాగా తెలుసును ఈ మిగతా portion అంతా ఉపసంహరిస్తే ఖచ్చితంగా వారికి notice అందినట్లు ఈ విషయమై మళ్ళీ ఆక్షేపణలేకుండా notice వచ్చిందని దీనికి సంబంధించిన వ్యక్తులకు తెలుస్తుంది. కాబట్టి ఈ విధానాన్ని తీసివేసినట్లయితే బాగుంటుందని నాసవరణ. దాన్ని అంగీకరించాలని కోరుతున్నాను. Registered notice ద్వారాగాని లేక personal గా గాని ఈ notice serve చేసినట్లయితే వారికి తెలుస్తుంది. ఇప్పుడువారికి తెలియకుండానే notice ఇచ్చినట్లుగా వ్రాసుకోవడం సంభవించే ప్రమాదం ఉంది కాబట్టి నేను ఈ సవరణ పెట్టాను.

The amendment was duly seconded.

Mr. SPEAKER :—Amendment moved.

Delete the following words in clause 5 :—

"or in such other manner as may be prescribed by rules made under section 14, on the organizers or other principal persons responsible for the conduct of, or any person about to take part in the performance so prohibited, or on the owner or occupier or any person having the use of the place, in which such performance is intended to be conducted."

The Hon. Sri N. SANJEEVA REDDI :— ఏ ప్రభుత్వంలోగాని, ఏ చట్టంలోగాని ఇటువంటిది లేదండి. అట్లాఅయితే వేమయ్యగారు కొన్నిఏళ్ళపాటు ఎక్కడున్నారో మాకు తెలియదనుకోండి. నాటకంవ్రాసేస్తారు. అక్కడ వదేసి వెళ్ళిపోతారు. ఎక్కడనో ఉంటారు కొన్నేళ్ళపాటు. అప్పుడు personal గా serve చేయడంఎట్లా. వారికి notice ను serve చేసేవఱకూ నాటకం ఆడుతూ ఉండడమే అన్నమాట. ఇది ఎక్కడైనా ఉన్నదా? ఏప్రభుత్వంలోనైనా ఇది జరిగేదేనా ?

Mr. SPEAKER :—The question is :—

Delete the following words in clause 5 :—

"or in such other manner as may be prescribed by rules made under section 14, on the organizers or other principal persons responsible for the conduct of, or any person about to take part in the performance so prohibited, or on the owner or occupier or any person having the use of the place, in which such performance is intended to be conducted."

The amendment was lost

Clause 5 was put and carried.

CLAUSE 6.

Sri S. VEMAYYA :—Sir, I move the following amendment:—

"For the words 'three months' in line 6, substitute the words 'one month'.

The amendment was duly seconded.

Mr. SPEAKER :—The amendments given notice of by Sri S. Vemayya and Sri P. Sundarayya are similar. They may be moved together.

Sri P. SUNDARAYYA :—Sir, I move the following amendment :—

"For the words 'thousand rupees' substitute the words 'hundred rupees'.

Sri S. VEMAYYA :—Sir, I second the amendment.

ఈ సవరణ విధించేటటువంటి శిక్ష 3 మాసాలవఱకున్నూ, జరిమానా వెయ్యిరూపాయిలని చట్టంలో యున్నది. ఇది చాలాకఠినమైన శిక్షగా కనబడు తోంది. చిన్నపిల్లలు వేసేనాటకాలుకూడా కొన్నిసందర్భాలలో దీనిక్రింద నిషేధించ వచ్చు. కాబట్టి శిక్ష ఒక మాసానికి, జరిమానా వందరూపాయిలకు తగ్గిస్తే బాగుంటుందని మంత్రిగారు దీనికి అంగీకరించాలని కోరుతున్నాను.

The Hon. Sri N. SANJEEVA REDDI:-మూడునెలలు శిక్ష, వెయ్యి రూపాయిలు జరిమానా అని ఉంటే మూడునెలలూ, వెయ్యిరూపాయిలు వెయ్యాలని ఎక్కడున్నదండి. అంతవఱకూ వేయవచ్చని ఉంది.

Mr. SPEAKER :—Amendments moved :

1. For the words 'three months' in line 6, substitute the words 'one month'.

2. For the words 'thousand rupees' substitute the words 'hundred rupees'.

The main clause and amendments are now before the House for discussion.

Sri P. SUNDARAYYA :— అధ్యక్షా! బ్రిటిషు ప్రభుత్వంలో ఉన్న Act మెరుగనిపించేలా ఇది పెడుతున్నారు. అప్పుడూ 3 నెలలు శిక్ష అని ఉంది. అంటే బ్రిటిషు ప్రభుత్వం పెట్టిన శిక్ష తప్పుకాదనా 1676 Act లో జరిమానా అని మాత్రం ఉన్నది. ఇప్పుడది వెయ్యిరూపాయిల వరకూ అనిపెడుతున్నారు. Indian Penal Code, Criminal Procedure Code చూచి ఆ list ల జాబితా అంతా తిరగేశాను. మూడు నెలలు శిక్ష వేస్తే 500 రూపాయిల జరిమానా మించి దానిలో ఎక్కడా లేదు. మూడు నెలలు శిక్ష అన్నప్పుడు కనీసం జరిమానా అయినా తగ్గించాలి. ఈ రెచ్చకొట్టేటటువంటి నాటకాలు వెయ్యనీయకుండా ఆపుచెయ్యడమే ప్రభుత్వోద్దేశం అయినట్లయితే దానికి తగిన చర్యతీసుకుని నిషేధిస్తూనే ఉన్నారు. పోలీసు బందోబస్తుగా చూస్తూనే ఉన్నారు. శిక్ష 3 నెలలు, జరిమానా వెయ్యి రూపాయిలు ఇంత దారుణంగా వెయ్యవలసిన అవసరం లేదు కనుక జరిమానా వంద రూపాయిలకు తగ్గించి, శిక్ష ఒక నెలకు తగ్గించమని కోరుతున్నాను.

The Hon. Sri N. SANJEEVA REDDI; అధ్యక్షా, వెయ్యిరూపాయిలు జరిమానా అని క్రొత్తగా ఎందుకు చేర్చారని అంటున్నారు. చేసిన నేరాన్నిబట్టి, వ్యక్తినిబట్టి శిక్ష వేస్తూంటారు సాధారణంగా. ఏదో బుర్రకథ వ్రాసి, ఏదో ప్రదర్శనం ఇచ్చారుగదాఅని వెయ్యరు శిక్ష. సుందరయ్యగారు చేస్తే మూడు నెలలు వెయ్యవచ్చు, ఇంకెవరైనా పుణ్యాత్ముడు, డబ్బున్నవాడు చేస్తే వెయ్యిరూపాయలు జరిమానా వేస్తే వస్తుంది State కి. డబ్బులాభం Circumstances ను బట్టి ఉంటుంది. వారు చేసేది political గా, communal hatred, sectional hatred పురికొల్పడం కాదుగా. Political గా ఉన్నప్పుడు రూపాయిలు ముఖ్యంకాను. అప్పుడు punishment political గా ఉంటుంది. గ్రామాల్లో డబ్బున్నవాళ్ళు whip up చేస్తే కక్షలొస్తాయనుకోండి. ఈరెడ్డిపైన ఆరెడ్డి, ఆరెడ్డిపైన ఈరెడ్డి బుర్రకథలు, నాటకాలు వ్రాయించడం మొదలు పెడతారు. అప్పుడు deterrent గా ఉండాలంటే fine అవసరం. వాళ్ళకు political values తెలియవు. Fine అంటే భయపడతారు. 3 నెలలు, వెయ్యిరూపాయిలని maximum limit పెట్టుకున్నాం. మూడురోజులు వేయవచ్చు, నూరు రూపాయిలు వేయవచ్చు. మేము శిక్ష నెలని పెడితే వారు వారం రోజులని అప్పుడు amendment పెడతారు. మూడునెలలంటే నాకుమూడు గంటలవలె కనిపిస్తోంది. అది అంత serious matter కాదు. అందువల్ల ఉన్నదాన్ని మార్చి amendment ను accept చేయవలసిన అవసరం ఏముంది? ఊరికే మీరు సవరణ పెట్టారు కాబట్టి నన్ను accept చేయమంటే అది అంత reasonable గా లేదు.

Mr. SPEAKER :—I am now putting the amendments to the vote of the House.

The question is :—

1. For the words 'three months' in line 6, substitute the words 'one month'.

2. For the words 'thousand rupees' substitute the words 'hundred rupees'.

The amendments were lost.

Mr. SPEAKER :— The questions is :-

"That clause 6 do stand part of the Bill"

The motion was carried.

CLAUSE 7.

Sri S. VEMAYYA:—Sir, I am not moving the first two amendments to clause 7. I am moving my third amendment.

'Delete Sub-clause (2) of clause 7.'

ఈ సెక్షనుమాత్రము omit చేయవలెనని నేను భావిస్తున్నాను. Punishment జుర్మానాలతో, శిక్షలతోపాటు ఉన్నదికాబట్టి ఈక్లాజు అనవసరం అనుకొంటున్నాను. సబ్‌క్లాజు (2) omit చేసినందువల్ల వచ్చే ఇబ్బంది ఏమీలేదు.

Mr. SPEAKER :— The question is :—

"Delete Sub-clause (2) of clause 7".

The motion was lost.

Clause 7 was put and carried.

CLAUSE 8.

Mr. SPEAKER :— The motion is :

"That clause 8 do stand part of the Bill.'

Sri S. VEMAYYA:- ఈ (8) clause పూర్తిగా మినహాయించవలయును అని నేను కోరుతున్నాను. దీనిలో 'powers to grant warrant to Police, to enter, arrest, seize' అని ఉన్నది. ఆ అధికారాలు దానిలో నమోదుచేశారు. ఈ విధముగా అధికారము ఇస్తే అప్పుడు Land Revenue Recovery Act మంచిది కావచ్చును. ఏదైనా ప్రత్యేకముగా స్త్రీలు వగైరాలు ఉన్నట్టి ప్రదేశంలోనికి ప్రవేశించినప్పుడు వారికి నోటీసు యివ్వవలెనని, ప్రవేశించకూడదని ఆ ఆక్టులో ఉన్నది. కాని దీనిలోను, ఏ ప్రదేశములోనైనా పోలీసువారు ప్రవేశించి అక్కడ ఉన్న దానిని దేనినైనా seize చేసే అధికారము ఉందికాబట్టి దానిని పూర్తిగా మినహాయించవలెనని కోరుచున్నాను. మిగతా చట్టములలో ఇంత దారుణమైన అధికారాలు ఇస్తే అది దుర్వినియోగపడవచ్చునని నేను భావిస్తున్నాను. దీనిని ఒప్పుకోవాలి.

Sri. P. SUNDARAYYA :— అధ్యక్షా, మాకువచ్చినచిక్కు ఏమిటంటే ప్రధానమైన విషయములు చెబితే ఇది ప్రధానమైన విషయము కాబట్టి మేము అంగీకరించలేము అంటారు. చిన్నవిషయం అంటే ఎందుకొచ్చింది అది చెయ్యవద్దంటారు. చిన్నవిషయములు అంగీకరించరు, పెద్దవిషయములు అంగీకరించరు. ఇక మేము move చెయ్యడముతప్ప ఏమీప్రయోజనంలేదు. అందుచేత ఇక్కడ power to police to enter, search, arrest and seize అని ఉంది. మనము బ్రిటిషు ప్రభుత్వంవద్దనుండి దెబ్బలాడి స్వతంత్రం తెచ్చుకున్నప్పుడు పోలీసురాజ్యం పోయి కాస్త తలఎత్తుకునే ప్రజాతంత్రరాజ్యం ఏర్పాటుచేసుకోవాలని చేశాము. కాని కాంగ్రెసుప్రభుత్వం పదిసంవత్సరాలక్రితం అధికారానికి వచ్చినతరువాత కూడ పోలీసు రాజ్యంపోయి ప్రజాతంత్రరాజ్యంరాలేదు, పోలీసుభయంపోయి ప్రజలకు ఏమైనా

వచ్చించాలంటే అది ఈరోజుకుకూడా రాలేదు. చిన్నఘటనలు, పెద్దఘటనలుచాలా ఉన్నవి. కనకు వీధులలో నడచేదానికికూడా పోలీసులయొక్క దయాదాక్షిణ్యాల మీద ఆధారపడడంతప్పితే ఇంకోటిలేదు. శాసనసభలకు వచ్చినప్పుడు మన్త్రులను చూచి నమస్కారం పెట్టవచ్చును. మేము నమస్కారంపెట్ట్యవచ్చును. మంత్రుల కార్లలో మేము ఎక్కవచ్చును. ఇక్కడకాదు చూచేది. ప్రజాజీవితములో పోలీసు లకు ఎంతపెత్తనంఉందో తెలుసుకోవాలి. నేను రాజ్యసభలో ఉన్నప్పుడుకూడా Cr. P. C. విషయము వచ్చినప్పుడు కొంతమంది మంత్రులతో మాట్లాడినపుడు పోలీసుల దౌర్జన్యములుగాని, ప్రజలలోవుండే భీతిగాని ఏమాత్రము తగ్గలేదని, వారి అల్లరి మునుపటిలాగే జరుగుతూఉన్నదని దారుణమైన ఘటనలు ఉన్నవని మంత్రులే అంగీకరించారు. ఇటువంటి సందర్భములో నాటకములను నిషేధిస్తారా నిషేధించండి. కలెక్టరుకు అధికారం ఇచ్చారు. అలాంటప్పుడు రాత్రిపూట వెళ్ళి సోదాచెయ్యవలసిన అవసరం ఏమిటి? సరిగ్గా 1876 ఆక్టులో ఏవిధముగా ఉన్నదో అదేవిధముగా ఉన్నది.

"If any Magistrate has reason to believe that any house, room or place is used or about to be used for any performance prohibited under this Act, he may by his warrant authorise any police officer to enter with such assistance as may be required by night or by day, and by force, if necessary, such house, room or place, to search the same in the manner specified in the warrant". అని ఇందులో ఉన్నది.

నిజమే ఈరోజున judiciary వేరు, executive వేరు. నేను Budgetసమయములో చెప్పవలసినవి అనేక సంఘటనలు ఉన్నవి. Judicial Magistrateలు చేస్తున్న పనులను నేను లక్ష చెప్పగలను. ఎటువంటి సందర్భములోనైనా పోలీసు అడుగగానే Magistrate warrant ఇస్తారు. ఉదాహరణకు 1946 లో అర్థం లేకుండా నన్ను అరెస్టుచేశారు. రూల్సు పరిగణించకుండా నెలరోజుల తరువాత విడుదల చేశారు. అప్పుడు మేజస్ట్రేటుగారు సుందరయ్యగారూ! మీరుఏమీ అనుకోవద్దు. రూల్సుప్రకారం చేసినదికాదు, మీకు తెలుసునుకదా! మా పైఉద్యోగస్థులు ఏమిచెబితే అది చెయ్యాలికదా! నా మీద ఏమీచెయ్యవద్దు" అన్నారు. సరే లెండి. మంచిది. నేను జైలులో ఉన్నాను. జైలులో ఉన్నప్పుడు చెప్పేది వేరు, ఇప్పుడు అనేది వేరు అన్నాను. దెబ్బలాట ఏమిటి అన్నాను. ఇప్పుడు అట్లాజరుగదు అంటేనమ్మను. నెల్లూరులో నేను స్వయముగా చూచినవి, విన్నవి ఘటనలు ఉన్నవి. ఆ విధముగా Judicial Magistrateలు కూడా పెద్ద పెద్ద వారికి వ్యతిరేకముగా తీర్పుచెప్పలేము అంటారు. తీర్పులో అనుకున్నది ఒకటి, తరువాత వ్రాసేది ఒకటి. పబ్లిక ప్రాసిక్యూటరుతో సంప్రతించి వ్రాసిన జడ్జిమెంటులకు ఉదాహరణలు ఇవ్వవచ్చును.

నాటకాలను నిషేధం చెయ్యండి. ప్రతిపక్షంరాజకీయ ప్రచారంచెయ్యకుండా ఆపుచేస్తారా చెయ్యండి. రాత్రిపూట పగటి అయినా సెర్చి చెయ్యవలసిన అవసరం ఏమి ఉన్నది? ఆయుధాలు తయారు చేస్తారా? తిరుగుబాటుచేస్తారా?

కొంపమునిగి పొయ్యేది ఏమిటి? రాత్రిఅయినాసరే పగలుఅయినాసరే search చెయ్యవచ్చును. నాటకాలను నిషేధిస్తే ప్రజలలో అసంతృప్తి కలుగుతుంది. రెచ్చగొట్టుతున్నారని అటువంటి డ్రామాను నిషేధించడానికి హక్కు తీసుకున్నప్పుడు దీనిని ఉపయోగించవలెనని చెబుతున్నారు. కాని బల్లప్రదర్శనను ఇక్కమీద ఎందుకు నిషేధిస్తారు? అప్పుడోదాపేసే హక్కు మాత్రము ఏ పరిస్థితులలో కూడా సరి అయినదికాదు. అందుచేత ఈ క్లాజును ఉపసంహరించు కొనవలెనని నేనువారిని కోరుచున్నాను.

The Hon. Sri N. SANJEEVA REDDI :— అధ్యక్షా, ఎంత సౌమ్యముగా మార్చడానికి వీలుఅవుతుందో అంతవరకు మేముమార్చినాము. నాటకము అంటే ఏవీధిలోనో, బజారులోలో వెయ్యవలసి ఉంటుంది. బుర్రకథలు ఎక్కడైనా చెప్పవచ్చును. చిన్న ఇంట్లో నూరుమంది కూర్చొని బుర్రకథ-objectionable బుర్రకథ—చెప్పుకొనవచ్చును. ఇందులో ఎక్కువగా, పెద్దగా, బ్రహ్మాండముగా ఇచ్చిన అధికారం ఏమీలేదు. Magistrate permission తీసుకొని warrant issue చేసి అక్కడకుపోయి search చేసే అధికారం లేకపోతే ఇంక ఏమిటికి ఈ అధికారమో నాకుఅర్థంకావడంలేదు. పోలీసురాజ్యం అన్నారు. పోలీసురాజ్యం అంటే ప్రజలకు రక్షణ కలుగజేయడానికి, శాంతిభద్రతలను కాపాడడానికి కాకపోతే ఎందుకు ఈ పోలీసు? అనవసరంగా మావెంట సలాములు పెట్టుకొని తిరగడానికేనా వారు ఉండేది? శాంతిభద్రతలనుకాపాడడానికి కాకపోతే వారుఉండేదిఎందుకు? వారుచేస్తున్న పనిఏమిటి? అప్పటికి ఇప్పటికి మార్పుకనబడలేదు అంటున్నారు. కనబడతూనే ఉన్నది. మీరు ఊరికే ప్రతి దానిలోకూడా ఏదో ప్రమాదమువున్నది, పట్టుకోడానికి ఏదోఉంది అనుకుంటే ప్రయోజనంలేదు. చీకటిలో ప్రతిచోట బూచి కనబడుతుంది. అది మనఊహాలోవుంది. మనఊహ అలాగుంది. బుర్రకథలు చెప్పేచోట ప్రమాదము జరగకుండా చూడడం మావిధి. Objectionable performance అన్నదాన్ని ప్రదర్శిస్తున్నప్పుడు అలాంటి ప్రమాదం జరుగుతూవుంటేకూడా ఎప్పుడంటేఅప్పుడు Police Officer search చెయ్యడానికి వీలులేదు. Magistrate వద్ద warrant తీసుకొనవలెనని ఉన్నది. Judicial Magistrate లొంగిపోతారు, పోలీసులొంగిపోయి, ప్రపంచంఅంతా లొంగిపోయారంటే, అదిమనలోపమే అనుకొంటాను. మనకు కామెర్లుగాఉన్నప్పుడు మనకంతా పచ్చగా కనబడుతుంది. మంత్రులు, ప్రభుత్వం అంతా లొంగిపోతారనుకోవడం ఎందుకు ? That is a wrong approach to the question. ఎన్నిబిగువులుపెట్టాలో అన్నీపెట్టాము. మాజిస్ట్రేటును warrant అడగవలెను. ఇష్టంవచ్చినట్లు పోలీసు ఆఫీసరు అధికారం ఉపయోగించకుండా ఉండేటట్లు బిగువులుపెట్టినా దీనిలో ఏదో ప్రమాదమువున్నదని అనుకోవడం చాలాపొరపాటు. అప్పుడు Magistrates వేరు. ఈనాటి Magistrates యొక్క judgements వేరుగావున్నవి. అప్పుడు తాహశీల్దారులు మెజిస్ట్రేటులు అయ్యేవారు. Executive, Judiciary ఒకటిగా ఉండడం లోపము అన్నాము కాబట్టి ఈనాడు Judiciary వేరుచేసినాము. వారు entirely independent Judiciary అనిమీకుతెలుసు. ఈనాడు judgements ఏవిధముగా ఉన్నవో మీకుతెలుసు, వారికి ప్రభుత్వం ఏదైనా ఉత్తర్వు ఇవ్వడానికి వీలులేదు అనికూడా తెలుసు. అలాంటప్పుడు ఇప్పటి Magistrate అప్పటి Magistrate ఒకటేఅంటే ఎలాగ?

Sri P. SUNDARAYYA :— 1876 Act లో మేజస్ట్రీటు అంటే ఒక డిస్ట్రిక్టుమేజస్ట్రీటు అనే అందులో define చేశారు. ఈ రోజున 'any magistrate', అనేటప్పటికి stationary sub-magistrate దగ్గరనుంచి ప్రతి మేజస్ట్రేటుకి హక్కు ఉన్నదని స్పష్టం అవుతున్నది. అందుచేత ఇప్పుడు యింకా విస్తృతమైన అధికారాలు యివ్వడం జరుగుతూంది తప్పితే, యింకా తగ్గించేదేమి కనుపించడంలేదు.

The Hon. Sri N. SANJEEVA REDDI:- వారు ఇంకొకరకంగానే ఆలోచిస్తున్నారు. అప్పటిమేజిస్ట్రేట్లకి ఇప్పటి మేజిస్ట్రేట్లకి వున్నటువంటి తేడాలు చెప్పరేం ఎవరూ ? అప్పటిమేజిస్ట్రేటుకు ఇప్పటి మేజిస్ట్రేటుకు తేడాఉంది. ఈ నాడు డిప్యూటి కలెక్టరునుగాని, కలెక్టరునుగానీ, జుడీషియల్ సబ్ మేజిస్ట్రేటును అయినాసరే నీవు ఈలాగుచెయ్యాలని చెప్పేవారున్నారా ? కాని ఆనాడు చెప్ప డానికి అవకాశంఉండేది. Magistrate అన్నప్పుడు అప్పటికీ ఇప్పటికీ ఎంతతేడా ఉన్నదో చూడకుండా ఆక్షేపణచేస్తే ఎలాగు? శాంతి భద్రతలను కాపాడటానికి ప్రభుత్వానికి అధికారాలుండాలి. కాని అధికారాలుకూడా కొన్ని నిబంధనలకు లోబడిఉండాలి. కాబట్టి ఈలాంటి అధికారం అవసరం అని నావుద్దేశ్యం. ఇది ఉండాలనే నేను చెబుతున్నాను.

Sri S. VEMAYYA :— ఇక్కడ మేజిస్ట్రేటులనే విషయం చెప్పుతూ మంత్రిగారు ఈ Judiciaryకి Executive కి తేడాఉంది అన్నారు. అంటే న్యాయం గానే జరుగుతుందనికూడా చెప్పినారు. కానీఇప్పుడు ఈ Judiciary, Executive ల విభజన పూర్తిగా కాలేదు. కొన్నిజిల్లాలలోమాత్రమే జరిగింది. కాని వారు పూర్తిగాయేర్పడిపోయినట్లే చెప్పారు. రెండు, మూడు జిల్లాల్లోనైనా ఈ ప్ర మాదంఉంది. అంతేకాకుండా magistrate అంటే judicial magistrate అనే వారుచెప్పారు. 'Any magistrate' అన్నప్పుడు తాలూకా magistrate కావ చ్చు. S. S. M. కావచ్చు, Judicial Magistrate కావచ్చు, ఎవరికైనా ఇది వర్తించేటట్లున్నది. 'Any magistrate' అని ఉన్నప్పుడు, Taluk Magistrate కా వచ్చు, 'Judiciay magistrate' కూడాకావచ్చు. అందుచేత any magistrate యిస్తారని చెప్పడం అంతసబబుగాలేదని వారిదృష్టికి నేను తీసుకొస్తున్నాను. అంతే కాకుండా "any house, any room, or place used or about to be used" అన్నప్పుడు వాటి అన్నిటిలోకూడా ప్రవేశించవచ్చు, seize చెయ్యవచ్చు అని చెప్పినప్పుడు ఒక warrant తీసుకొని అనుమానం కలిగినటువంటి ఇళ్లల్లోప్రవేశించి, నిద్రలేపి "ఇదిగో ఇక్కడ యేదోఅనుమానంవుంది, ఇక్కడదాచిపెట్టారా వస్తువులు' అని అనేకమందిని యిబ్బందిపెట్టే ప్రమాదంకూడాఉంది. ఇతరచట్టాలు చదివినపుడు, యిండ్లల్లో ప్రవేశించేటప్పుడు ఎటువంటివిధానాన్నిఅనుసరించి ప్రవేశించాలో గమ నించాలి. అక్కడ స్త్రీలు వగైరాలు ఉన్నట్లయితే అక్కడ ప్రవేశించకూడదు అనేటటువంటివి అనేక objections ఉన్నాయి.

Mr. SPEAKER :—Mr. Vemayya, I want to tell you for your information that all searches are governed by the provisions regarding general sections of the Criminal Procedure Code. By whatever Act you provide a search, that search will be subject

to the provisions of the general provisions relating to search. So there is no fear that those provisions will be violated even though there is search here.

Sri S. VEMAYYA:–అందుచేత ఇది ప్రమాదంగానే ఉందని, దీనిని తీసెయ్యాలని, Magistrate ఆదేశానిని వారు clarify చెయ్యాలని నేనుకోరుతున్నాను.

Sri R. B. RAMAKRISHNA RAJU :—Sir, I have a suggestion to make. I want the words 'not below the rank of a Sub-Inspector' may be included in the clause after the words 'police officer'.

The Hon. Sri N. SANJEEVA REDDI :—Generally warrants are not issued to police constables. Normally it is only the Sub Inspectors that are given warrants.

Sri R. B. RAMAKRISHNA RAJU:—If it cannot be included in the Bill, may I suggest, Sir, that the Government may provide it in the rules.

The Hon. Sri N. SANJEEVA REDDI :—We will consider it, Sir.

Mr. SPEAKER : The question is :

"That clause 8 do stand part of the Bill."

The motion was carried.

CLAUSE 9.

Mr. SPEAKER : The motion is :

"That clause 9 do stand part of the Bill."

Sri S. VEMAYYA : Sir, I move :

"Delete the words 'or about to be conducted' in line 3, and 'or are about to take part in' in line 7 of sub-clause (1) of clause 9."

ఇక్కడ ఒక ముఖ్యమైన point ఉంది. "About to be conducted" అని లోగడ కొన్ని సవరణలు వచ్చినాయి. అది త్రోసివెయ్యబడ్డది. అందును గురించి ఎక్కువ చర్చ చేయాల్సిన అవుసరంలేదు. ఇక్కడ ముఖ్యంగా 'about to take part in' అనే మాటలను తొలగించాలని రెండవ సవరణ. దీనిని మాత్రం అంగీకరించాలని నేను మీద్వారా అడుగుతున్నాను. చట్టంలో principal persons మీద notice serve చేయవచ్చు, చర్యకూడా తీసుకోవచ్చు అని ఉంది. నాటకం వేయించేవాళ్ళు, వేసేవాళ్లు ఉన్నా, ఎవరైనా కుఱ్ఱాళ్లు గానీ మరింకెవరినైనా ఈ నాటకంలో "మీరు కాస్తభాగం తీసుకోవాలి, కనీసం పాత్యానికి వేషం వెయ్యాలన్నా" ఎవరూ రావటానికి ఒప్పుకోరు. అటువంటి వాళ్లమీదగూడా నేరం వేయడం మంచిదికాదు. ఏదోరమ్మన్నారు పోన్లెం

చెప్పడానికి, నేను వెళ్లుతున్నాను. అంతేకాని, నేరంచేయడానికి వెళ్లడంలేదని భావించవచ్చు. ఇటువంటివాళ్లమీదకూడా ఈ చట్టం ఉపయోగించడం అనేది అంతసబబుగాలేదు. Principal persons మీద ఎల్లాగా చర్య తీసుకుంటున్నారు. కాని 'about to take part' అనేటటువంటి వాళ్లమీదకూడా చర్య తీసుకోవడం బాగాలేదని నాఉద్దేశ్యం. దీనిని మినహాయించాలని నాయొక్కసవరణ.

The amendment was duly seconded.

Mr. SPEAKER : The question is :

"Delete the words 'or about to be conducted' in line 3, and 'or are about to take part in' in line 7 of sub-clause (1) of clause 9".

The amendment was lost.

Sri S. VEMAYYA : Sir, I move :

"Delete the following words in sub-clause (1) of clause 9 :

'or the owner or occupier or any person having the use of the place in which it was conducted or is about to be conducted'.

Vague గాకనిపిస్తుంది. ఎందువల్లనంటే occupier గాని owner గాని, ఒక ఇంటితో సంబంధంవున్నా లేకున్నా occupier అయినా, owner అయినా, అటువంటి వాళ్లపైనకూడా చర్యతీసుకోవడం అనేది బాగాలేదు. దీనివల్ల అమాయకులమీదగూడ చర్యతీసుకునే ప్రమాదం ఉన్నది కాబట్టి, దీనిని మినహాయించాలని నాయొక్క సవరణ.

The amendment was duly seconded.

Mr. SPEAKER : The question is :

"Delete the following words in sub-clause (1) of clause 9 :

'or the owner or occupier or any person having the use of the place in which it was conducted or is about to be conducted'.

The amendment was lost.

Clause 9 was put and carried.

CLAUSE 10.

Mr. SPEAKER : The motion is :

"That clause 10 do stand part of the Bill".

Sri P. SUNDARAYYA : Sir, I am moving the following amendments :

"Delete the words 'or the District Collector' wherever they occur."

"Add the following proviso to clause 10 :

'Provided the Government or District Collector calls for such a copy from the organisers 10 clear days by giving clear notice before such performance and disposes the same within 3 days after giving reasonable opportunity to the organisers'."

అధ్యక్షా, ఈ క్లాజు 1876 Act లో లేని క్రొత్త clause. 'Power to call for information' అనేది క్లాజు (7)లో ఉన్నది. అదేరకంగా 9 వ క్లాజులో అధికారం తీసుకున్నారు. అధికారం తీసుకున్నతరువాత క్లాజు (10)లో 'power to call for a copy of drama' అనే దానికి క్లాజు (4) లో లేని ఇంకొక నిషేధం కోసం తీసుకుని వచ్చారు. 'డ్రామా ఉద్దేశం తెలియలేదు. కాబట్టి ఆఉద్దేశం తెలుసుకోడానికి డ్రామా కాపీ పంపు; పంపేవరకు వేయకూడదు' అని మరొక ground ఇస్తున్నారు. ప్రజలలో మతోద్రేకాలు, అశ్లీలాలు రెచ్చగొట్టే డ్రామాలు నిషేధించే ఉద్దేశంతో 3,4 క్లాజులు ఉంచారు. ఇక్కడ్నకు వచ్చేసరికి ఇటువంటి నాటకాలున్నాయని తెలియక పోయినా, ఏనాటకాన్ని అయినా ముందు నాకు పంపించు; పంపించనంతకాలం ప్రదర్శించడానికి వీలులేదు; నాటకంలో అసభ్యత ఉన్నదని నాకుతెలిసిందని, వదంతి వచ్చిందని, ఆకాశరామన్న ఉత్తరం వచ్చిందని ఏమీచెప్పకుండా ఏనాటకమయినా ముందు నాకుపంపించు; ఏడురోజులు ముందు పంపితేకాని ఆడడానికి వీలులేదు అని క్లాజు 10 లో ఉన్నది. ఇది చాలా తీవ్రమయిన విషయం. ప్రతిదానికి హైకోర్టుకు పోయి కుస్తీలు పట్టవలసిందిగా ఉన్నది తప్ప మరొకటికాదు. ప్రభుత్వంమీద ద్వేషముకాని విద్రోహకర చర్యలు కాని వివిధ మతస్థులమధ్య స్పర్థలుకలిగించేచర్యలుగాని, అశ్లీలాలుగాని కలిగిన నాటకాలు ప్రదర్శించినా, ప్రదర్శించబోతున్నా నిషేధించడానికి అధికారాలు తీసుకున్నారు. ఏనాటకాన్ని అయినా అందులో ఇటువంటి స్వభావం కలదని ప్రభుత్వం నమ్మితే 'ఆనాటకంపంపు, ఏడురోజులవరకు వేయడానికివీలులేదు' అనిఇదివరకు 1876 Act లో లేని క్రొత్త provision ఇందులో పెడుతున్నారు. నాటకం ఎటువంటిదో చూడడానికి 7 రోజులు కావాలి అంటున్నారు. 1876 Act లోని దాన్ని తగ్గించాలంటే సెక్షను (4)లో కలెక్టరు అధికారం ఇచ్చినప్పుడు సెక్షను(10) ప్రకారం 7 రోజులు ముందు నోటీసు ఇచ్చి నాటకం పంపించమనడానికి హక్కు ఇస్తే అర్థం ఉన్నది. రేపు నాటకం ఉన్నది అనగా breach of peace అనేపేరుతో నిషేధించడానికి కలెక్టరుకు అధికారం ఉన్నది. అటువంటి పరిస్థితుల్లో ఇంకొక అధికారం ఇవ్వవలసిన అవసరం ఏమిటి? Objectionable నాటకం కాకపోయినా, High Court కు పోవడానికి వీలున్నది కాబట్టి కలెక్టరు అన్యాయంగా అభ్యంతరం కాకపోయినా, శాంతికి భంగకరమనే తప్పుకు కారణంతో, హైకోర్టుకుపోతే జడ్జి చీవాట్లు వేస్తాడనేభయంతో సెక్షను (4)క్రింద action తీసుకోకుండా సెక్షను (10) క్రింద action తీసుకోడానికి వీలుగా ఈఅధికారం ఇవ్వడం అవుతోంది. 'Objectionable గా ఉంటుంది అని నేను అనుకుంటున్నాను; నాటకంపంపు; 7 రోజులు లోపుగా పంపాలి' అని 7 రోజులువరకు నిషేధించే క్రొత్తఅధికారం ఇస్తున్నారు. సెక్షను 10 క్రింద అధికారం తీసుకున్నపుడు హైకోర్టుకు వెళ్ళితే, తప్పు ఏమిఉన్నది; అందులో నిషేధించడానికి అధికారం ఉన్నది; కలెక్టరుకు వార్తవచ్చింది; చట్టప్రకారం హక్కు ఉన్నది

అంటారు. ఈవిధంగా కలెక్టరుయొక్క దుర్మార్గమైన నిరంకుశ చర్యలను కప్పిపుచ్చడానికి దారితీస్తుంది. సెక్షను 10, నా మొదట సవరణ ఏమిటంటే కలెక్టరు అనేమాట తీసివేయాలి. ప్రభుత్వం నిషేధించ దలుచుకుంటే ఏడురోజులు వరకు ఆడకుండా ఉండడానికి ప్రభుత్వానికి వీలు ఉంటుంది. సెక్షను 4 తీసి ఇదిపెడితే నాకు అభ్యంతరంలేదు. సెక్షనులు 4,10 రెండింటిని ఉంచడంవల్ల నాటకం objectionable కాకపోయినా ఆపుచేయడానికి కలెక్టరుకు అధికారం ఉంటుంది. ఈవిధంగా ఆటంకం కలుగజేయకుండా ఉండుటకే నేను ఈక్లాజుకు ఒక proviso ఇచ్చాను.3,4 క్లాజులఅధికారం చాలదుఅనుకుంటె objectionable matter ఉన్నా లేకపోయినా ఏ నాటకాన్నిఅయినా వారంరోజులవరకు ఆపుదలచేయాలంటే 10 రోజులకుముందే నోటీసు ఇవ్వవచ్చును. మూడురోజులలో dispose of చేస్తే 7 రోజుల time తీసుకోవచ్చు. ఊరికే ఒక సెక్షను తరువాత మరొక సెక్షను add చేసేదానిలో అర్థంలేదు. ఏ నాటకాన్ని అయినా నిషేధించదలచుకుంటే ఆ నాటకాన్ని పంపాలని అడుగవచ్చు. అంతేకాని అధికారంతరువాత అధికారంతీసుకోవడం న్యాయంకాదని ఈరెండు సవరణలు ఇస్తున్నాను. 1876 చట్టంలో లేని సెక్షను ఇది. విదేశస్థులు ఏదోచేసివుండవచ్చును మనలను బానిసలుగాచూసేవారు కాబట్టి. ప్రజాతంత్రం అనుసరించాలంటే, సెక్షనులు (3), (4) లో అధికారమే దుర్వినియోగంచేయడానికి వీలుఉన్నదికాబట్టి సెక్షను (10) పూర్తిగా తీసివేయండి, లేదా కలెక్టరు పదం తీసివేయండి. రెండింటినిఉంచదలచుకుంటే proviso ఉంచండి, అంతేగాని మెజారిటీ ఉన్నదికాబట్టి చేస్తాము అనడం న్యాయంకాదని చెబుతున్నాను.

The amendment was duly seconded.

Mr. SPEAKER :— Amendments moved:-

"Delete the words 'or the District Collector' wherever they occur"

"Add the following proviso to clause 10'

'Provided the Government or District Collector calls for such a copy from the organizers 10 clear days by giving clear notice before such performance and disposes the same within 3 days after giving reasonable opportunity to the organizers.

The Hon. Sri N. SANJEEVA REDDI:— అధ్యక్షుమహాశయా, ఏ దృక్పథంతో మనం అధికారంఇస్తున్నాము అనేదానినిబట్టి ఉంటుంది. దీనినిబట్టిఏగంటలో కావాలంటే ఆగంటలో నాటకాన్ని ఆపివేయవచ్చును. కలెక్టరు సదుద్దేశంతో నిలుపుదలచేసేముందు నాటకాన్ని చదవాలని అనుకుంటే దానికివారు object చేస్తున్నారే! అదినాకు అర్థంకావడంలేదు. దీనిని తీసివేస్తే నాకు అభ్యంతరం లేదు. కాని ఎంత hardship అవుతుందో ఆలోచించండి. అధికారం లేదుకాబట్టి చదువవలసిన పనిలేదు. ఎవరైనా ఆపుదలచేయాలని వచ్చినప్పుడు సదుద్దేశం ఉన్న కలెక్టరు నాటకాన్ని చదివి objectionable matter లేకపోతే 'నువ్వు అల్లరిచేస్తే జాగ్రత్త' అని హద్దులో పెడతాడు. మీరు నాటకాన్ని చదువడానికే

ఆక్షేపణచెప్తే ఎట్లా? ఏ angle లో మనం దీనిని తీసుకుంటున్నాము అనేదానిమీద ఈవిషయం ఆధారపడిఉంటుంది. ఇది simple matter. ఎవరో ఒకరు complaint ఇస్తారు. ఫలానా నాటకం ఆడబోతున్నారని తెలుస్తుంది. దానివల్ల ఇబ్బంది కలుగుతుంది; ప్రమాదం జరుగుతుందని చెబుతారు. చెప్పినమాటలనుబట్టి నిషేధించవేకదా కలెక్టరు గారు.

"He does not read the drama; he does not know what it is. Therefore we are giving/him/power to get a copy and read it and then allow the play."

Copy చూసినతరువాత satisfy అయితే నాటకం బాగానేఉన్నది, ఇందులో ఇబ్బందిలేదు, ఆక్షేపణ చేయడానికి అవకాశంలేదు, ఆక్షేపణచేస్తే చర్యతీసుకుంటాము అనిచెప్పడానికి అధికారం ఇచ్చాము. ఈ అనుకూలం కోసం మాత్రమే ఎక్కువ అధికారాన్ని కోరుతున్నాము. మరొక ఉద్దేశంతోకాదు. నాటకం కాపీ పంపడానికి 10 రోజులు time ఇచ్చి గవర్నమెంటు తీర్మానం చేయడానికి మూడు రోజులు చాలుఅంటున్నారే! సదుద్దేశంతో చేసేదానిని suspicious గా చూస్తే ఏమిచెప్పగలను? These uspicions wil continue to be there. దుర్వినియోగం చేయదలచుకుంటే ఇప్పుడున్న [illegible] చాలును—నాటకం నిలుపడానికి అధికారం; Last minut లో search చేయడానికి అధికారం. నాటకం కాపీ పంపాలనే బాధ్యత ఎందులకు—పంపకుండానే చేయవచ్చును. దీనివల్ల affected parties కు help చేయవచ్చును. Affected party 'కాపీ చదివిచూడండి' అని చెప్పడానికి అవకాశం ఉన్నది. అంతేకాని మరొకరకంగా అధికారం తీసుకొనడానికాదు. దయచేసి as it is గా క్లాజును accept చేయాలని కోరుతున్నాను.

Mr. SPEAKER: The question is:

"Delete the words 'or the District Collector' wherever they occur."

The Amendment was lost.

Mr. SPEAKER: The question is:

"Add the following proviso to clause 10:

'Provided the Government or District Collector calls for such a copy from the organisers 10 clear days by giving clear notice before such performance and disposes the same within 3 days after giving reasonable opportunity to the organisers."

The amendment was lost.

Clause 10 was put and carried.

Clause 11 was put and carried.

CLAUSE 12.

Mr. SPEAKER: The motion is:

"That clause 12 do stand part of the Bill".

Sri P. SUNDARAYYA :— అధ్యక్షా, కేంద్రప్రభుత్వమువారు చేసిన Act ను మనప్రభుత్వంవారు ఉన్నది ఉన్నట్లుగానే అవలంభిస్తున్నారు. నాటకాలను బుర్రకథలను నిషేధించారు. దానిని ధిక్కరించినందుకు 3 నెలలు శిక్ష వేస్తున్నారు. అదికాలక 124వ సెక్షనుక్రింద 151వ సెక్షనుక్రింద ఇంకా 2 ఏండ్లు శిక్షగాని, లేక ద్వీపాంతరవాస శిక్షగాని వేయడానికి హక్కు కావాలంటున్నారు. 1876 వ Actలో ఉన్నటువంటి 9 వ క్లాజులో "No conviction under this Act shall bar a prosecution under section 124-A or section 294 of the Indian Pena· Code" అనిఉన్నది. ఇండియన్ పీనల్ కోడ్ ప్రకారం ఒకసరా శుంకకా శియ్యా దానికే మరల ఇంకా ఎక్కువ శిక్ష వేసేదానికి వీలులేదు. మీరు అప్రం వేస్తే హక్కు కావాలంటున్నారు. అది న్యాయమైనదికాదు.

Mr. SPEAKER :— This bill is being enacted without prejudice to the general provisions in the Indian Penal Code. Suppose you defame me by a performance in the public street, I can sue.

ఈబిల్లులోని క్లాజులరీత్యా ఇటువంటి శిక్షవిధించబడినప్పటికి I. P. C. లోని 124 A, 294 సెక్షనులక్రిందకూడా శిక్షవిధించడానికి అభ్యంతరము ఉండదని ఈ క్లాజు తెలియజేస్తున్నది. దానిఫలితంగా ఒకేనేరానికి 2 శిక్షలు విధించడము సంభవము కావచ్చును. అయితే I. P. C. 124, 151 సెక్షనులక్రిందకూడా శిక్షించడానికి వీలున్నది అనే విషయమై ప్రభుత్వాభిప్రాయం తెలియజేయాలని కోరుతున్నాను, ఇటువంటి అధికారము ప్రభుత్వానికి ఉన్నదని ఈక్లాజు స్పష్టముచేస్తున్నది. అయితే personal defamation నేరానికి 3 నెలలు శిక్షవిధిస్తాము అనడంలో అర్థం ఉన్నది. అంతేకాకుండా I. P. C. లోని సెక్షన్లప్రకారముకూడా prosecute చేస్తాము, శిక్షవిధిస్తాము అనడంతో ఒకేనేరానికి రెండుసార్లు శిక్షపడుతుంది. I. P. C. లో ఈనేరానికి శిక్షవిధించే అధికారము ప్రభుత్వానికి ఉన్నప్పుడు, ఈబిల్లులో ఈక్లాజు ఎందుకు అవసరమో బోధపడడములేదు. నాటకాన్ని నిషేధించడానికి ఒకఅధికారము, నిషేధించిన నాటకాన్ని ప్రదర్శించినందుకు శిక్షించడానికి ఒక అధికారము, దానిని రాజద్రోహనేరముక్రింద శిక్షించే అధికారము ప్రభుత్వానికి కావాలని కోరుతున్నారంటే ఒకేనేరానికి 2 రకములైన శిక్షలు విధించాలి అనేభావము ద్యోతకమవుతుంది. హైకోర్టు ఈవిషయములన్నింటిని ఆలోచిస్తున్నారని, తప్పుఉంటే అడ్డగిస్తారని చెప్పడం సమంజసంగాలేదు. న్యాయ, అన్యాయాలను విచారించే హైకోర్టు ఏ నిర్ణయాన్ని అయినా చేయవచ్చును. అయితే ప్రజలుమాత్రము ముందుగా కష్టాలకు లోనుకావలసివస్తుంది. విధించినటువంటి శిక్షయొక్క న్యాయ, అన్యాయాలను హైకోర్టువారు తెలుసుకొనేంతవరకు వ్యక్తులు అగచాట్లుపడవలసివస్తుంది. ప్రజలకు అంతక్లేశమయివ్వడం అనవసరము. ఈవిధములైన అధికారాలను ప్రభుత్వం చేజిక్కించుకోవడంవల్ల ప్రజలు ఎన్నో బాధలకు గురికావలసివస్తుంది. అందువల్ల ఈక్లాజు అనవసరంకాబట్టి దానిని ఉపసంహరించుకోవాలని కోరుతున్నాను.

Sri S. RANGANATHA MUDALIAR:–Mr. Speaker, Sir, I think Mr. Sundarayya seems to be labouring under a difficulty with regard to clause 12. Clause 12 provides for prosecution under the Indian

Penal Code only where no order under section 3 or 4 of the Bill has been made. I would suggest an improvement upon the section. It should be: 'Notwithstanding any order under section 3 or 4, nothing in this Act shall bar prosecution under the Penal Code'. For example, this Act punishes disobedience of an order or performance in spite of an order. If as a result of such disobedience or performance, there shall be a rioting or murder, such performance shall be punished. So the Government would have been happier if the wording of the clause is modifed as 'Notwithstanding any order under section 3 or 4 that has been made in respect of any performance, nothing in this Act shall bar a prosecution under the Indian Penal Code or any other law.' That should have been the proper wording in the clause. But it is too late and therefore I say there is absolutely no base for any apprehension and there is no question of double punishment.

Mr. SPEAKER :—The question is :

"That clause 12 do stand part of the Bill."

The motion was carried.

Clauses 13 and 14 were put and carried.

CLAUSE 15.

Mr. SPEAKER :—The motion is :

"The clause 15 do stand part of the Bill."

Sri P. SUNDARAYYA :—మరల 12వ క్లాజుకు చెప్పినట్లేదీనికికూడా నా అభ్యంతరం చెప్పవలసి వస్తున్నది. రంగనాధ మొదలియార్ గారు ప్రభుత్వానికి చాలా చక్కటి సలహాలు ఇస్తున్నారు. వారు కాంగ్రెసులో చేరాలని కుతూహల పడుతున్నట్లున్నారు. వారిని వెంటనే కలుపుకుంటే ఇంతకంటె ఎక్కువ సలహాలను, బిల్లులను శాసనసభలో ప్రవేశపెట్టేముందే, చెప్పటానికి వీలుంటుంది. House కు వచ్చి బిల్లు చర్చకు వచ్చిన తరువాత సలహాలు ఇవ్వడం చాలా ఆలస్యం అవుతున్నది. ఇప్పుడు వచ్చిన సమస్యఅదే. వారు అసలు పార్టీలో వీటిని ప్రవేశపెట్టరు. సభ్యులు చెప్పినట్లు వినిపించుకోరు.

Sri S. RANGANATHA MUDALIAR :—Mr. Speaker, Sir, I rise on a point of personal explanation. It is wrong on the part of Mr. Sundarayya to attribute motives. It is not because that Congress is likely to take us into their fold that we are supporting. We are supporting on principle. Therefore it is rather unfair on the part of Mr. Sundarayya to attribute motives to me.

Sri P. SUNDARAYYA :— అధ్యక్షా, నేనువారిమీద దురుద్దేశ్యం ఏమీ ఆపాదించడంలేదు. నేను ప్రజాతంత్రంగా రాజకీయాభిప్రాయాలను బట్టి

చెబుతున్నాను. వారు ప్రభుత్వానికి ప్రతిపక్షంగా కూర్చొని, ప్రజాతంత్రంగా ప్రజల తరఫున మాట్లాడవలసినది పోనిచ్చి ప్రభుత్వం మరచిపోయిందేమోనని ప్రజలకు వ్యతిరేకంగా వారికి సలహాలు ఇస్తున్నారు.

The Hon. Sri N. SANJEEVA REDDI :— ప్రజలుతరఫున చెప్పడం మాని ప్రభుత్వం తరఫున, చెబుతున్నాను అంటున్నారు. ప్రభుత్వం ఎవరిది ? ఏఅమెరికా నుంచిగాని, ఏరష్యానుంచిగాని దిగుమతి అయిందికాదు. ప్రజాప్రభుత్వమే.

Sri P. SUNDARAYYA :— భారతదేశములో ఉన్నటువంటి, ఆంధ్రదేశములో ఉన్నటువంటి ధనవంతుల, భూస్వాములయొక్క ప్రభుత్వము అనే సంగతి నేను ఇక్కడ ఖచ్చితంగా చెబుతున్నాను. ఇది ఆఫ్రికానుంచిగాని, ఇంగ్లండునుంచిగాని వచ్చిన ప్రభుత్వముకాదు. ఇది ఆంధ్రదేశంలో పుట్టి పెరిగినదనే చెబుతున్నాను. అయితే ప్రజలతరఫున మాట్లాడకుండా, ఆస్తిపరుల తరఫున మాట్లాడుతున్నారు. అక్కడే మీకూ, మాకు ఉన్న అభిప్రాయ భేధాలు. అంతకన్నా వేరేఏమీలేదు. అందుచేత ఈ అధికారాలను ప్రజానీకానికి ఏరకంగా నష్టము కలుగుతుంది అనేదృక్పథంతోనే ప్రభుత్వానికి ప్రతిపక్షం సలహాలు యిస్తుందిగాని, ఇంకా నిర్బంధ విధానాన్ని అవలంభించడానికి సలహాలు ఇవ్వడం ప్రతిపక్షముయొక్క ఉద్దేశ్యముకాదు. అందుచేతనే మొదలియార్‌గారు పొరపాటుచేశారని చెబుతున్నాను. అటువంటి చట్టాలు తీసుకురావడానికి వారు ఇష్టపడితే, మాకేమీ అభ్యంతరములేదు. బలపరచడానికి వారికి హక్కు ఉన్నది. విమర్శించడానికి మాకు హక్కు ఉన్నది.

ఈ చట్టంలో వున్నటువంటి provisions యితరచట్టాలలో పెట్టినకూడా నష్టకరంకాదు. ఇతరచట్టాలుకూడా అమలులో వుంటాయి. ఈచట్టంవల్ల ఆచట్టాలు పోయినాయనిచెప్పి ఎవరైన పొరపాటుపడతారేమో? ఎవరైనా హైకోర్టులో అటువంటి చర్చచేస్తారేమో. అటువంటి ప్రమాదం ఏమీలేకుండాను, **abundant caution** కోసం అత్యధిక జాగ్రత తీసికునేదానికోసం యీ **clause** పెట్టడం జరిగింది. అందుచేత వున్న అధికారాలు చాలు. మీకు లక్ష అధికారాలున్నాయి. **Indian Penal Code, Criminal Procedure Code** వున్నాయి. లేకుంటే **Preventive Detention Act** వంటివి లక్షాతొంభై యిదివరకు చేసుకున్నారు. ఆ **Act** లో కావలసిన అధికారాలున్నాయి. ఆ అధికారాలు అలావుండగా మళ్ళీ క్రొత్తఅధికారాలు ఎందుకు తీసుకొస్తున్నారు? మాకు క్రొత్తఅధికారాలు కావాలని అంటారు. ఏహైకోర్టు జడ్జి అయినా, యేహైకోర్టు అయినా క్రొత్త **Act** తెచ్చారుకదా యింకా పాత **Act** లు ఎందుకు? అవి వర్తించవని ఎక్కడ అనిపోతారో అని **abundant caution** తో అధికారం వుండాలి అని ఈ బిల్లును తెచ్చారు. ఈ అధికారాలు ఉండాలి అని చెప్పుకోడం బట్టే యీ అధికారాలు యివ్వడం అనవసరం. దుర్వినియోగం అవుతవని నా అభిప్రాయం. అందుచేత పాత అధికారాలు అలాగే వుండాలి క్రొత్తఅధికారాలు కావాలనడం ప్రజాప్రభుత్వంయొక్క లక్షణం మాత్రం కాదని, ఆ **clause** తీసివెయ్యమని అంటున్నాను.

29th February 1956]

The Hon. Sri N. SANJEEVA REDDI:—అధ్యక్షా, సాధారణ పరిస్థితులలో జవాబు ఏమీచెప్పవలసిందిలేదు. ఇప్పుడు ఏమీ చెప్పను. "ప్రజాప్రభుత్వం" అని సుందరయ్యగారు అనేకంసార్లు అనుకరించి రెండు మాటలు చెప్పాలి.

గడచిన ప్రభుత్వంలో ప్రజలు, ప్రజలు, ప్రజలు అని కమ్యూనిష్టులు అనేవారు. ఈమధ్య అనడం మరిచిపోయినారు. కాని యిపుడు ప్రజల తరఫున అనడం సబబుకాదేమో. మేముకూడా ప్రజలతరఫుననే పాలిస్తున్నాము. ప్రజలచే ఎన్నుకోబడ్డాము. రంగనాథ మొదలియారుగారు కూడా ప్రజలచేతే ఎన్నుకోబడ్డారు. కాబట్టి ప్రజలపేరు మనం వాడవచ్చు గాని యింకో విధంగా దుర్వినియోగపర్చుకుంటే మంచిదికాదు అని మనవిచేస్తున్నాను. మనం, యిక్కడ కూర్చున్నవాళ్ళం పరంకూడా ప్రజలతరఫుననే మాట్లాడుతున్నాము. ఎవళ్ళతరఫునా కాదు. మేము కూడా ప్రజలుకోరితేనే చేస్తున్నామని చెపుతున్నాను.

M.. SPEAKER: The question is.

"That clause 15 do stand part of the Bill".

The motion was carried"

Sri P. SUNDARAYYA:— Sir, it is already 1-20 and we should have adjourned at 1-0 p.m. I suggest that we may continue this afterwards.

Mr. SPEAKER:— Let us complete this. Having spent so much time on this, we cannot take it to some time in June.

Sri P. SUNDARAYYA :— అధ్యక్షా! (15), (12) sectionలలో కూడా ఎన్ని అధికారాలున్నాయో వారే పేర్కొన్నారు. అందుచేత మంత్రిగారు కూడా పట్టుపట్టడం లేదనుకుంటాను. ఈబిల్లును జూన్ నెలలో కావాలంటే తీసుకోవచ్చును. ఇప్పుడు గం. 1-15 అయింది.

The Hon. Sri N. SANJEEVA REDDI :— So, we shall take up this on the forenoon of 2nd March.

Sri PILLALAMARRI VENKATESWARLU :— అధ్యక్షా, Budget ను గురించి కొన్నిపుస్తకాలు యిస్తున్నారు. వాటినన్నింటిని చదువవలసి యున్నది.

The Hon. Sri N. SANJEEVA REDDI :— 4 నెలలతరువాతనైతే యిదిఅంతా మరచిపోతాము. ఏమి జరిగినదో మరచిపోతాము. ఈబాధఅంతా ఎందుకు? ఈ Budget పూర్తిఅయిన తరువాతనో, ముందో- Speaker గారి యిష్టం- వారిని ఒకగంటసేపు allot చేయమందాము. ఎల్లుండి ఉదయమైనాసరే మధ్యాహ్నమైనాసరే ఒకగంటసేపు కూర్చొని ముగిద్దాము. 3 నెలలు postpone చేయడంవల్ల వచ్చేలాభంలేదు. నష్టమూలేదు. అంతాపూర్తిఅయిపోయింది. ఇంక కొద్దిలో ఆపివేయడం యెందుకు? అంతేకాని మాకు యిప్పుడు urgent గా యీ

చట్టం కావలసిరాలేదు. దీనివల్ల ఉపయోగంలేదు. కానికొద్దిలో ఏడిచిపెడితే యిదంతా **confuse** అయిపోవడంతప్ప దీనివల్ల లాభమూలేదు, నష్టమూలేదు. కాబట్టి దయచేసి 2వ తేదీన ముగించుదామని కోరుచున్నాను.

Mr. SPEAKER :— The Finance Minister will present the Budget at 10.30 A. M. on the 2nd March and we shall sit earlier for one hour and finish this bill.

The House will now adjourn and meet again at 8-30 A. M. tomorrow, 1st March 1956.

———

APPENDIX.

Paper laid on the Table of the Legislative Assembly with reference to answer to clause (b) of L. A. Question No. 554–Starred put by Sri G. Bussanna, M. L. A. at page 139 supra.

"Candidates appearing for Commission's Competitive Examinations—Information as to the papers to be answered in Vernacular Languages."

For the purpose of examinations to be conducted by the Andhra Public Service Commission, the posts in the State and Subordinate Services are categorised under four distinct groups viz., Groups I to IV. The Andhra Public Service Commission conducts examinations of different standards as shown below.

Group I Services Examination.	B. A. (Hons) Standard.
Group II Services Examination.	B. A. (Pass) Standard.
Group III Services Examination.	Intermediate Standard.
Group IV Services Examination.	S. S. L. C. Standard.

A candidate for admission to the Commission's Competitive examinations for recruitment to posts included in Groups I and II Services must choose one optional subject from those noted in the statement annexed, and it may be in one of the following vernacular languages viz.

Sanskrit,
Persian,
Arabic,
Tamil,
Telugu,
Malayalam,
Urudu or
Kannada.

A candidate for admission to the Commission's Competitive examination for recruitment to posts included in Group III Services are examined in the "Language Translation and Composition" paper in one of the following languages to be chosen by the candidates.

Telugu,
Tamil,
Malayalam,

APPENDIX—(Contd.)

Kannada,
Urudu,
Hindi, or
Oriya.

A Candidate for admission to the Commission's Competitive examination for recruitment to posts included under Group IV Services (Ministerial Services) are required to answer the following question papers in Vernacular languages as indicated therein.

1. An essay paper in two parts, the first part being essary in the regional language and the second in English.
2. A paper in General knowledge which will be set in English, the candidates being given the option of answering it either in English or in one of the regional languages.
3. A Translation paper in two parts, the first being translation from regional language into English and the second from the English into the regional language.

The following are the regional languages of the State for the above purpose :

1. Telugu—For all districts in Andhra including Madras City* and also
2. Urdu—For the districts of Cuddapah, Guntur and Karnool and Madras City*
3. Tamil —For Chittor District.

* So long as offices of Heads of Departments are located in the City of Madras.

ANNEXURE.

Optional subjects prescribed for Groups I and II Services Examinations, one of which is to be chosen by the candidates.

1. English Language and Literature and History of England as far as it affects the growth and development of English Language and Literature.
2. Sanskrit Language and Literature and History of Ancient India so far as it affects the growth and development of Sanskrit Language and Literature.
3. Persian Language and Literature and History of Persia so far as it affects the growth and development of Persian Language and Literature.

ANNEXURE—(Contd.)

4. Arabic Language and Literature and History of Arabs so far as it affects the growth and development of Arabic Language and Literature.

5. Tamil Language and Literature and History of South India so far as it affects the growth and development of Tamil Language and Literature.

6. Telugu Language and Literature and History of South India so far as it affects the growth and development of Telugu Language and Literature.

7. Malayalam Language and Literature and History of Malabar and South India so far as it affects the growth and development of Malayalam Language and Literature.

8. Urdu Language and Literature and History of Muhammadan period in India, so far as it affects the growth and development of Urdu Language and Literature.

9. Kannada Language and History of South India so far as it affects the growth and development of Kannada Language and Literature.